
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

కడప

: fb.com/vaartha Digital

Published from Kadapa, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

21-9-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 231 పేజీలు: 10+4 వెల: 8.00


**అమెరికా ఒత్తిడికి తలొగ్గిన ఐరోపా కూటమి** 5లో

**2027లో బుల్లెట్ రైలు పరుగులు**

# ప్లాస్టిక్ రహితంగా రాష్ట్రం




శనివారం మాచర్లలో జరిగిన 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

## వచ్చేజూన్‌కు 'సింగిల్ యూజ్ ప్లాస్టిక్'ను పూర్తిగా నిర్మూలిద్దాం

### చెత్తనేకాదు, చెత్త రాజకీయాలనూ క్లీన్ చేస్తాం

### వరికపూడిశెల పూర్తి చేసి పల్నాడు పల్లెలకు సాగునీరు అందిస్తాం

### ప్రభుత్వ ఆధ్వర్యంలోనే కారంపూడి వీరారాధన ఉత్సవాలు

### మాచర్ల 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర'లో సిఎం చంద్రబాబు

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, సెప్టెంబరు 20:** రాష్ట్రం నుంచి ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టేందుకు కాలుష్య రహితంగా మార్చేందుకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఫ్రీ ఏపీ ఉద్యమం చేపట్టినట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈ ఉద్యమం ద్వారా 2026 జూన్ నాటికి రాష్ట్రాన్ని సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహితంగా మారుస్తామని ఆయన వెల్లడించారు. శనివారం పల్నాడు జిల్లా మాచర్లలో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. మాచర్లలో స్థానిక చెరువు వద్ద పేరుకుపోయిన చెత్త తొలగింపు కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. చెరువు గట్టు, పరిసర ప్రాంతాల్లో బహిరంగంగా ఉన్న చెత్తను, గట్టు వద్ద పేరుకుపోయిన వ్యర్థాలను మున్సిపల్ కార్మికులతో కలిసి సీఎం తొలగించారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సీఎం సందర్శించారు. సఫాయి కార్మికులు, వైద్య సిబ్బందితో ముఖ్యమంత్రి సంభాషించారు. వారి కష్ట సుఖాలను అడిగి తెలుసుకున్నారు. డ్వాక్రా మహిళా సంఘాలకు రూ.52 కోట్ల విలువైన చెక్కును అందించారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన ప్రజా వేదిక సభలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి సీఎం ప్రసంగించారు. కూటమి వచ్చాకే మాచర్లకు స్వాతంత్రంరాజకీయ ముసుగులో రౌడీయిజం, నేరాలు, ఘోరాలు చేస్తే చూస్తూ ఊరుకోమని ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరించారు. ప్రజలు అధికారం ఇచ్చింది మంచి పాలన అందించడానికే కానీ ప్రజలపై దాడులు చేయడానికి కాదని అన్నారు. ప్రజల ఆస్తులకు రక్షణగా నిలవాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులపై ఉందన్నారు. చెత్తనే కాదు ..చెత్త రాజకీయాలను కూడా క్లీన్ చేస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. దీనిపై సీఎం మాట్లాడుతూ మాచర్ల ప్రజల ముఖాల్లో ఆనందాన్ని చూస్తున్నాను. ఈ ఆనందం శాశ్వతంగా ఉండాలని కోరుకుంటున్నాను. నాలాంటి వారే గత ప్రభుత్వంలో మాచర్లకు రాలేక పోయామంటే సామాన్యుల పరిస్థితి ఏంటి. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక ప్రజలు స్వేచ్ఛగా ఉన్నారని మిమ్మల్ని చూస్తుంటే అర్థం అవుతోంది. రాజీవ్ గాంధీ హత్య జరిగినప్పుడు మాచర్లలో రౌడీలు, ముఠా నేతలు స్థానిక ప్రజల ఆస్తులను ధ్వంసం చేశారు. ఎన్నో ఏళ్లుగా మాచర్లలో ప్రజాస్వామ్యం లేదు. ఎన్నికలు లేవు. గత ప్రభుత్వంలో నేను మాచర్ల రాకుండా నా ఇంటికి తాళ్లు కట్టారు. ఆ తాళ్లతో వాళ్లు ఉరితాళ్లు వేసుకున్నారు. మాచర్ల మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీ నేతలపై దాడి చేశారు. సీమలో ముఠా రాజకీయాలు లేకుండా చేశాను. పల్నాడులో రౌడీయిజం చేస్తే చూస్తూ ఊరుకోను. ఖబడ్దార్ జాగ్రత్తగా ఉండండి. ప్రజా ప్రతినిధులు, ప్రజల ఆస్తులకు రక్షణగా నిలబడాలి విద్రోహ శక్తులుగా మారకూడదు అని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. చెత్తనే కాదు చెత్త రాజకీయాలనూ క్లీన్ చేస్తా స్వర్ణాంధ్రస్వచ్ఛాంధ్ర కోసం పల్నాడుకు వచ్చాను. స్చచ్ఛాంధ్ర అంటే చెత్తను తొలగించి రాష్ట్రాన్ని పరిశుభ్రంగా చేయడం. గత ప్రభుత్వం లక్షల మెట్రిక్‌టన్నుల చెత్తనురోడ్లపై వదిలేసి పోయింది. చెత్తపైనా >>2

# ట్రంప్ పేల్చిన 'వీసా' బాంబు



**హెచ్1బి వీసాలకు ఇక ఫీజు లక్ష డాలర్లు**

**ఐటీ, సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్ కార్పొరేట్లకు మరింత భారం**

**భారత్ టెక్కీల కట్టడికే ట్రంప్ తాజా నిర్ణయం**

**వాషింగ్టన్‌డీసీ, సెప్టెంబరు 20:** భారత్‌తో కయ్యానికి కాలుదువ్వుతున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో శరాఘాతం ఆలాంటి నిర్ణయం అమలుచేస్తున్నారు. నయాన్నోభయాన్నో భారత్‌ను దారికితెచ్చుకోవాలన్న కుటిలయత్నాలు ఎక్కడా ఫలించకపోవడంతో ఇపుడు విదేశీ వీసాలపై పెన్ను పెట్టారు. హెచ్‌వన్‌బి వీసా కోసం కొత్త నిబంధనలను అమల్లోకి తెచ్చారు. ఇకపై హెచ్1బీ వీసా అప్లికేషన్ ఫీజు 100,000 డాలర్లు అంటే భారత కరెన్సీలో సుమారు దాదాపు 88 లక్షలు వసూలు చేయాలని ట్రంప్ ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటివరకు ఈ ఫీజు కేవలం రూ.1లక్ష నుంచి రూ.6 లక్షల మధ్య ఉండేది. వాషింగ్టన్ డీసీ వైట్ హౌస్‌లో ఓవల్ ఆఫీస్‌లో శనివారం ఆయన ఈ ఉత్తర్వులపై సంతకం చేశారు. ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం లక్షలాది మంది విదేశీ నిపుణులను, ముఖ్యంగా అమెరికా హెచ్1బి వీసాపై ఎక్కువగా ఆధారపడిన భారతీయ ఐటీ, టెక్నాలజీ రంగాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. హెచ్‌వన్‌బీ వీసా 1990లో ప్రారంభమైంది. అమెరికాలో కొరత ఉన్న రంగాల్లో ఉన్నత విద్యావంతులు, నిపుణులైన విదేశీ నిపుణులను నియమించుకోవ >>2



# లాల్ 'దాదా'

**ప్రముఖ మలయాళనటుడు మోహన్‌లాల్‌కు దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు, 23న ప్రదానం**

**బహుభాషానటునిగా గుర్తింపు పొందిన 'పద్మభూషణు'డు**

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 20:** బహుభాషా చిత్రాల మళయాళ ప్రముఖ నటుడు మోహన్‌లాల్‌కు దాదాసాహెబ్ పాల్కే పురస్కారాన్ని కేంద్రం ప్రకటించింది. అవార్డుల ఎంపిక కమిటీ మోహన్‌లాల్‌నున ఎంపికచేసినట్లు కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వశాఖప్రకటించింది. చలన చిత్రరంగంలో మోహన్‌లాల్ జీవితం భావితరాలకు స్ఫూర్తినిచ్చేదిగా ఉందని, దర్శకుడు, నిర్మాతగాను, బహుబాషా నటుడిగాను అనితరసాధ్యమైన నటనను ప్రదర్శించారని కేంద్ర ప్రభుత్వం కొనియాడింది. భారత చలనచిత్ర రంగానికి అత్యుత్తమ ప్రమాణాలను తీర్చిదిద్దిన ప్రముఖులని సమాచారశాఖ వెల్లడించింది. 71వ జాతీయ చలనచిత్రోత్సవాల్లో ఈ అవార్డును బహూకరించనున్నట్లు కేంద్రంప్రకటించింది. ఈ అవార్డుల ప్రధానోత్సవం ఈనెల 23వ తేదీ జరుగుతుంది. గత ఏడాది ప్రముఖ నటుడు మిథున్ చక్రవర్తికి దాదాసాహెబ్ పాల్కే పురస్కారం లభించింది. 1978లో తిరణోత్తమ్‌తో చిత్రరంగ ప్రవేశం చేశారు మోహన్‌లాల్. నాలుగు దశాబ్దాలకు పైగా సినిమా ఇండస్ట్రీలో కొనసాగుతున్న మోహన్‌లాల్ మలయాళం, తెలుగు, తమిళం, కన్నడ, హిందీ భాషల్లో 350కిపైగా చిత్రాల్లో నటించారు. గతంలో ప్రముఖ నటులు డా.అక్కినేని నాగేశ్వరరావు, ఎల్వీప్రసాద్, డా.రామానాయుడు, బిఎన్‌రెడ్డి వంటి ప్రముఖులు ఈ అవార్డును పొందినవారిలో ఉన్నారు.

**మోహన్‌లాల్ బహుముఖ ప్రజ్ఞావంతుడు: ప్రధానిమోడీ** మోదీ దాదాసాహెబ్ ఫాల్కే అవార్డుకు ఎంపికైన మోహన్ లాల్‌కు ప్రధాని నరేంద్ర మోదీ అభినందనలు తెలిపారు. మలయాళ సినిమాకు మోహన్‌లాల్ ఒక జ్యోతి వంటి వారని ప్రశంసించారు. మోహన్‌లాల్ సాధించిన విజయాలు రాబోయే తరాలకు స్ఫూర్తిదాయకంగా ఉండాలని కోరుకుంటున్నాను. మోహన్‌లాల్ ప్రముఖ ప్రజ్ఞాశాలి. దశాబ్దాలుగా చేసిన గొప్ప కృషితో ఆయన మలయాళ సినిమా, నాటక రంగానికి ఒక వెలుగులా నిలుస్తున్నారు.

## లిక్కర్ స్కామ్

## ముగిసిన సిట్ సోదాలు

**విజయవాడ,సెప్టెంబరు 20,ప్రభాత వార్తప్రతినిధి:** ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో సిట్ సోదాలు ముగిసిన ఆ పరిధిలోని పోలీసు అధికారులు తెలిపారు.ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో సిట్ అధికారులు సోదాలు ముమ్మరం చేసింది, ఈ క్రమంలో హైదరాబాద్, చెన్నైలో చేపట్టిన సోదాలు ముగిసినట్లు అధికారులు ప్రకటించారు. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి పెద్దనాన్న కుమారుడు వైఎస్ అనిల్ రెడ్డి కార్యాలయాల్లో సమారు 7 గంటల పాటు సోదాలు నిర్వహించినట్లు తెలిపారు. హైదరాబాద్, కొండాపూర్‌లోని వైఎస్ అనిల్ రెడ్డి కంపెనీలో సోదాలు చేసి.. హార్డ్ డిస్క్‌లు, కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. అలాగే.. అనిల్ రెడ్డికి సంబంధించి చెన్నైలో 9 ప్రాంతాల్లో నిర్వహించిన సోదాలు కూడా ముగిసినట్లు అధికారులు వివరించారు. నిందితుడు వైఎస్ అనిల్‌రెడ్డి కంపెనీల్లో సిట్ అధికారులు సోదాలు నిర్వహించారు. అనిల్ రెడ్డి కంపెనీల ద్వారా ముడుపుల లావాదేవీలు జరిగినట్లు సిట్ అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఈమేరకు సోదాలు నిర్వహించారు. >>2

# విద్యుత్తు సుంకాలపై సర్కారుకు ఊరట

## తిరిగి చెల్లించాలన్న హైకోర్టు ఉత్తర్వులపై సుప్రీంకోర్టు స్టే

**విజయవాడ,సెప్టెంబరు 20,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. విద్యుత్ వాణిజ్య వినియోగదారుల నుంచి వసూలు చేసే సుంకాలను 6 పైసల నుంచి రూపాయికి పెంచుతూ 2022 ఏప్రిల్ 8న రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవోఎంఎస్ నంబరు 7ను కొట్టేస్తూ,దాని ప్రకారం వసూలు చేసిన రూ.6,200 కోట్ల మొత్తాన్ని వినియోగదారులకు తిరిగి చెల్లించాలని ఏపీ హైకోర్టు గత జూన్ 26న జారీ చేసిన ఆదేశాలపై స్టే విధించింది. ఈ మేరకు జస్టిస్ పిఎస్ నర్సింహ,జస్టిస్ ఎఎస్ చందూర్కర్ ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి విచారణను 2026 ఫిబ్రవరికి వాయిదా వేసింది. ఏపీ విద్యుత్తు సుంకాల చట్టం-1939 లోని సెక్షన్ 3 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్తు విక్రయ లైసెన్సుదారుల నుంచి యూనిట్‌కు 4 పైసల చొప్పున సుంకం వసూలు చేస్తూ వచ్చింది. 1994లో ప్రభుత్వం ఈ సుంకాన్ని 4 పైసల నుంచి 6 పైసలకు పెంచిందాఇ. అయితే ఈ ఆర్థిక భారాన్ని ధరించడం తమకు కష్టమవుతుంది కాబట్టి ఈ మొత్తాన్ని వినియోగదారుల నుంచి వసూలు చేసేందుకు అనుమతి ఇవ్వాలని డిస్కంలు చేసిన విజ్ఞప్తిని అంగీకరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం 1994లో జిఓ నంబరు 277 విడుదల చేసింది. ఈ 6 పైసలను ఎప్పటికీ అలాగే ఉంచే అవకాశం లేకుండా 'విభిన్న వినియోగదారులకు రాష్ట్ర ప్రభుత్వం ఖరారు చేసిన లెక్కల ప్రకారం



సుంకం విధించడానికి అవకాశం కల్పిస్తున్నాం'అని పేర్కొంటూ ఏపి విద్యుత్తు సుంకం చట్టానికి 2021 ఆగస్టు 26న సవరణ చేసింది. దాన్ని అనుసరించి గృహ,వ్యవసాయ వినియోగదారులను మినహాయించి మిగిలిన వాణిజ్య,పరిశ్రమల వినియోగదారులపై విద్యుత్ సుంకాన్ని యూనిట్‌కు 6 పైసల నుంచి రూ.1కి పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం 2022 ఏప్రిల్ 8న జీఓఎంఎస్ నంబరు 7 జారీ చేసింది. దాని ప్రకారం డిస్కంలు వినియోగదారుల నుంచి మొత్తం రూ.6,292.18 కోట్లు వసూలు చేసి ప్రభుత్వానికి చెల్లించాయి. ఆ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ 1,700 మంది హైకోర్టును ఆశ్రయించగా,ఏకసభ్య ధర్మాసనం రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాల్లోని కొన్నింటిని సమర్థిస్తూ,మరికొన్నింటిని కొట్టేస్తూ 2023 సెప్టెంబరు 15న తీర్పు చెప్పింది.అయితే ఇందులో కొన్ని అంశాలు వినియోగదారులకు వ్యతిరేకంగా,మరికొన్ని అంశాలు రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉండటంతో ఇరువర్గాలు ఏకసభ్య ధర్మాసనం తీర్పును హైకోర్టు డివిజన్ బెంచ్ ముందు సవాల్ చేశాయి. వినియోగదారుల నుంచి సుంకం వసూలు చేయడానికి డిస్కంలకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదన్న ఉద్దేశ్యంతోనే ఏకసభ్య ధర్మాసనం గత నిర్ణయాన్ని కొట్టేసిందని భావించిన రాష్ట్ర ప్రభుత్వం డిస్కంలకు సుంకాల వసూలకు అనుమతిస్తూ 2024 అక్టోబరు 23న జీఓఎంఎస్ నం.22 జారీ చేసింది. అలాగే డిస్కంలు ప్రతి యూనిట్‌పై 6 పైసల నుంచి రూ.1 వరకు సుంకాలు చెల్లించాలని పేర్కొంటూ 2024 డిసెంబరు 19న విద్యుత్ చట్టసవరణ చేసింది. ఆ సవరణ 2021 ఆగస్టు 26 నుంచే అమల్లోకి వస్తుందని అందులో పేర్కొంది. దాంతో వాణిజ్య వినియోగదారులు ఈ అంశాన్ని హైకోర్టు డివిజన్ ధర్మాసనం ఎదుట సవాల్ చేశారు. దానిపై విచారించిన హైకోర్టు విద్యుత్ సుంకాన్ని 6 పైసల నుంచి రూ.1కి పెంచుతూ విద్యుత్ చట్టం లోని సెక్షన్ 3కు చేసిన సవరణను సమర్థించింది. విద్యుత్ సుంకం విధింపు కోసం విభిన్న వినియోగదారులను గుర్తించే అధికారాన్ని ప్రభుత్వానికి అప్పగించడాన్ని కొట్టేసింది. అలాగే విద్యుత్ సుంకం బకాయిలను పాత తేదీ నుంచి వసూలు చేసుకోవడానికి అనుమతిస్తూ చేసిన సవరణలనూ డిస్మిస్ చేసింది. జీఓ ఎంఎస్ నంబరు 22 కొట్టేయ డంతో పాటు,మొత్తం వివాద కాలంలో 1994 >>2

## రేపటి నుంచి తగ్గనున్న పాల ధరలు

**విజయవాడ,సెప్టెంబరు20,ప్రభాతవార్తప్రతినిధి:**రాష్ట్రంలో పాల ధరలు తగ్గనున్నాయి. సంగం, విజయ డెయిరీలు పాల ధరను తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నాయి. అంతే కాదు. పన్నీరు, వెన్న, నెయ్యి వంటి ఇతర పాల ఉత్పత్తుల ధరలను కూడా తగ్గిస్తున్నట్లు ఆయా డెయిరీలు ప్రకటించాయి. ప్రభుత్వం ఇటీవల జీఎస్టీ సంస్కరణల్లో భాగంగా కీలక మార్పులు తీసుకొచ్చింది. కేవలం రెండు స్లాబులకే జీఎస్టీలను పరిమితం చేసింది. దీంతో పేద, మధ్య తరగతి వర్గాలకు సంబంధించిన వస్తువులు ఎక్కువగా 5శాతం స్లాబు పరిధిలోకి వచ్చాయి. ఫలితంగా వాటి ధరలు భారీగా తగ్గనున్నాయి. ఇప్పటికే సబ్బులు, షాంపులు, ఇతర వస్తువుల ధరలను తగ్గిస్తూ ఆయా కంపెనీలు ప్రకటించాయి. అయితే, తగ్గిన ధరలు ఈనెల 22వ తేదీ నుంచి అమల్లోకి రానున్నాయి. కేంద్రం జీఎస్టీ తగ్గింపు కారణంగా ఏపీలో >>2

## అయేషా మీరా హత్య కేసు పునర్విచారణ

**విజయవాడ,సెప్టెంబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లాలో 18 ఏళ్ళ క్రితం ఇబ్రహీం పట్నంలోని ఉమెన్స్ హాస్టల్లో బి.ఫార్మసీ స్టూడెంట్ ఆయేషా మీరాపై హత్యాచారం జరిగింది. ఈ కేసును సిబిఐ పునర్విచారించి కేసులో నిందితుడిగా చేర్చిన సత్యంబాబుపై పెట్టిన ఐపీసీ 376,302 సెక్షన్లపై 19 సిబీఐ కోర్టుకు హాజరై అభ్యంతరాలుంటే చెప్పాలని పేర్కొంటూ ఆమె తల్లిదండ్రులకు నోటీసులు పంపింది. ఈ మేరకు ఆయేషా మీరా తల్లిదండ్రులు విజయవాడలో ఉన్న సిబిఐ కోర్టుకు హాజరయ్యారు. సిబిఐ తమ కూతురి హత్య కేసులో అందించిన నివేదిక కాపీని తమకు ఇవ్వాలని కోరుతూ ఆయాషా తండ్రి పిటీషన్ దాఖలు చేశారు. ఈ పిటీషన్‌ను పరిశీలించిన కోర్టు తదుపరి విచారణను అక్టోబరు 10వ తేదీకి వాయిదా వేసింది.

## పంచాయతీల్లో పట్టణ స్థాయి ప్రగతి




### గ్రామాల్లో మరింతగా మౌలిక సౌకర్యాలు

### విధానాల్లో సమూలమార్పులకు ప్రణాళిక


### పంచాయతీల పునర్వర్గీకరణపై సమీక్ష జరిపిన డి.సిఎం పవన్

**విజయవాడ,సెప్టెంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామ పంచాయతీల్లో పట్టణ స్థాయి సౌకర్యాల కల్పన లక్ష్యంగా వ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుడుతున్నారురాష్ట్ర ఉపముఖ్యమంత్రి( పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ) పవన్ కళ్యాణ్ అన్నారు.దివంగత రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం గారి కలలను సాకారం చేస్తూ ప్రతి పల్లెలో మౌలిక వసతులు మెరుగుపరచే దిశగా పంచాయతీ కార్యాలయాల్లో పౌర సేవలు సత్వరమే సక్రమంగా అందేలా పాలన వ్యవస్థను పునర్వ్యవస్థీకరణ చేయబోతున్నారు. అందుకోసం గతంలో ఉన్న లోపభూయిష్ట విధానాలను గుర్తించి పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేస్తారు. ఈ మేరకు శుక్రవారం శాసన సభలోని ఉపముఖ్యమంత్రి వారి కార్యాలయంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, సాధారణ పరిపాలన శాఖ, ఆర్థిక, న్యాయ శాఖల ఉన్నతాధికారులుతో పంచాయతీల పునర్వర్గీకరణ, నూతన సంస్కరణల అమలుపై సమీక్షా సమావేశం నిర్వ హించారు. ప్రస్తుతం గ్రామ పంచాయతీల్లో అమలు చేస్తున్న విధానాలు, >>2

## పరకామణి చోరీ కేసు

# సిఐడి దర్యాప్తు

### నిందితుడు రవికుమార్ పునర్విచారణ దిశగా చర్యలు



**తిరుమల,సెప్టెంబరు 20ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామికి భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా కానుకల రూపంలో హుండీకి సమర్పించుకునే విదేశీ కరెన్సీని ఓ ఉద్యోగి చేతివాటం చూపి గతంలో చోరీచేశాడనే విజిలెన్స్ అధికారి ఫిర్యాదుపై నమోదైన కేసును తిరిగి పునర్విచారణ చేయాలని హైకోర్టు న్యాయస్థానం ఆదేశించింది. పరకామణిలో ఉద్యోగిగా పనిచేసిన సివి రవికుమార్ అనే అతను 2023 ఏప్రిల్‌లో పరకామణి భవనంలో కరెన్సీ లెక్కింపు నుండి విదేశీ కరెన్సీని చోరీ చేశాడు. ఈ ఘటనను అప్పట్లోనే పరకామణి ఏవిఎస్ఓగా ఉన్న వై.సతీశ్‌కుమార్ గమనించి అతనిని పట్టుకున్నాడు. తదనంతరం తిరుమల 1టౌన్ పోలీస్‌స్టేషన్‌లో 24/2023 ఎఫ్ఐఆర్ కూడా నమోదైంది. తదనంతరం ఈ కేసు తిరుపతి >>2

**9 మంది ఐఎఎస్‌లు బదలీ** 2లో

**ఎంపి మిథున్‌రెడ్డిని రెండో రోజు విచారించిన సిట్**



శనివారం పల్నాడు జిల్లా మాచర్లలో పారిశుద్ధ్యపనుల్లో చీపురుపట్టి రోడ్డు ఊడుస్తున్న సిఎం చంద్రబాబునాయుడు

# ప్లాస్టిక్ రహితంగా రాష్ట్రం

>> పన్ను వేశారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత చెత్త పన్నుతో పాటు వారు వదిలివెళ్లిన చెత్తనూ తొలగించాం. రోడ్లపై చెత్తతో పాటు చెత్త రాజకీయాలను క్లీన్ చేస్తాం. ప్రజాగ్రహం ఎలా ఉంటుందో ఎన్నికల్లో చూశాం. 33 వేలకు పైగా మెజారిటీతో మాచర్ల చరిత్రలో లేని విధంగా జూలకంటి బ్రహ్మారెడ్డిని ప్రజలు గెలిపించారు. మాచర్ల పేరు వినగానే నాకు తోట చంద్రయ్య, జాలయ్య, నంబూరి శేషగిరిరావు లాంటి ప్రజాస్వామ్య వీరులు గుర్తొ స్తారు. కత్తి మెడపై పెట్టినా కూడా జై చంద్రబాబు అంటూ చం ద్రయ్య ప్రాణాలు వదిలాడు. జాలయ్యను అతి కిరాతంగా హత మార్చారు. ప్రజాస్వామ్యం కోసం నంబూరి శేషగిరిరావు పోరాడారు. వారందరికీ నిండు మనసుతో నివాళులు అర్పిస్తున్నాను". అని సీఎం చంద్రబాబు అన్నారు. వరికపుడిశెలను పూర్తి చేసే బాధ్యత కూటమి ప్రభుత్వానిదిపల్నాడు జీవనాడి, 1.25 లక్షల ఎకరాలకు సాగునీరు, 1 లక్ష మందికి తాగునీరు అందించే వరికపుడిశెలను పూర్తి చేస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. సీఎం మాట్లాడుతూ "ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఎన్టీఆర్ శ్రీకారం చుడితే వాటిని పూర్తి చేసే అవకాశం భగవంతుడు నాకిచ్చాడు. వరికపుడిశెల మొదటి దశలో 1.54 టీఎంసీలు, రెండో దశలో 6.32 టీఎంసీల నీటిని వినియోగించుకోవచ్చు. పోలవరం పనులు నేను 74 శాతం పూర్తిచేస్తే గత ఐదేళ్లలో ఒక వ్యక్తి వచ్చి దానిని ధ్వంసం చేశాడు. ప్రజా వేదికతో కూల్చివేత మొదలు పెట్టి పోలవరం డయా ఫ్రాంవాల్ కొట్టుకు పోయేలా చేశారు. మేం మళ్లీ అధికారంలోకి వచ్చి ఉంటే 2020 నాటికే పోలవరం పూర్తి అయ్యేది. ఎన్డీఏ అధికారంలోకి వచ్చాక పనులు వేగవవంతం అయ్యాయని తెలిపారు. మాచర్ల మున్సిపాలిటీ అభివృద్ధికి రూ. 50 కోట్లను అదనంగా మంజూరు చేస్తున్నట్టు సీఎం ప్రకటించారు.ప్రస్తుతం పల్నాడు జిల్లా తలసరి ఆదాయంలో తక్కువగా ఉందని అన్నారు. జిల్లాపై ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. జలజీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికి నీరు అందిస్తామని అన్నారు. కారంపొడి పలనాటి వీరారాధన ఉత్సవాలను ప్రభుత్వం తరపున నిర్వహిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. అలాగే మిర్చి రైతుల విజ్ఞప్తి మేరకు మిర్చి బోర్డు ఏర్పాటుకు ప్రయత్నం చేస్తామని అన్నారు. స్వచ్ఛాంధ్ర పచ్చదనం పెంపులో అంతా భాగస్వాములు కావాలిస్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ ఫ్రీ నినాదాన్ని ఉద్యమంలా ముందుకు తీసుకెళ్తున్నామని అన్నారు. మున్సిపల్ శాఖ, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కలిసి పరిశుభ్రమైన నగరాలు, గ్రామీణ ప్రాంతాల కోసం పనిచేస్తున్నారని అన్నారు. అక్టోబర్ 2 కంటే ముందుగానే గత పాలకులు వదిలేసి వెళ్లిన 85 లక్షల టన్నుల చెత్తను 100 శాతం క్లియర్ చేశాం. ఈ లక్ష్య సాధనలో సమర్థవంతంగా పనిచేసిన శానిటేషన్ కార్మికులకు, మునిసిపల్ శాఖ ఉద్యోగులు, అధికారులు, ఆ శాఖ మంత్రి నారాయణకు అభినందనలు. సర్క్యులర్ ఎకానమీలో భాగంగా చెత్త నుంచి సంపద సృష్టిస్తూనే.. ప్రజలు ఇచ్చే చెత్తకు నిత్యావసరాలు ఇస్తూ డబ్బులు ఆదా చేస్తున్నాం. చెత్త నుంచి కరెంటు, కాంపోస్టు తయారు చేస్తున్నాం. కొంత చెత్తను రీ సైక్లింగ్ కు పంపిస్తున్నాం. అలాగే డోర్ టు డోర్ కలెక్షన్ కోసం ఎలక్ట్రిక్ వాహనాలు ప్రవేశపెడుతున్నాం. ఇప్పటికే విశాఖ, గుంటూరులో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు పనిచేస్తున్నాయి. త్వరలో రాజమండ్రి, నెల్లూరు, కడప, కర్నూలులో కొత్త ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నాం. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలి. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛత హీ సేవా ప్రచారం నిర్వహిస్తున్నాం. పారిశుధ్య కార్మికుల ఆరోగ్యం కోసం సఫై మిత్ర సురక్షిత శిబిరాలు, అలాగే సంక్షేమ పథకాలు అందిస్తున్నాం. పట్టణ పారిశుధ్య కార్మికులకు బీమా పథకాన్ని ప్రారంభించాం. 16 విభాగాల్లో 52 రాష్ట్ర స్థాయి, 1,421 జిల్లా స్థాయి స్వచ్ఛాంధ్ర అవార్డులు ప్రదానం చేస్తున్నాం. అక్టోబర్ 2న సఫాయి మిత్రలు, శానిటేషన్ వర్కర్లు, అగ్రస్థానంలో నిలిచిన మున్సిపాలిటీలు స్వచ్ఛ వాలంటీర్లను జిల్లాల కలెక్టర్లు సత్కరించాలి. పచ్చదనం పెంపులో ప్రతీ పౌరుడు భాగస్వామి కావాలి. అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పేదలకు లబ్ది కలిగేలా నిర్ణయాలు సూపర్ సిక్స్ పథకాలను ప్రజలు సూపర్ హిట్ చేశారని సీఎం అన్నారు. తల్లికి వందనం ద్వారా రూ.10 వేల కోట్లు తల్లుల ఖాతాలో వేశామన్నారు. స్త్రీశక్తి ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నామని తెలిపారు.

## విద్యుత్తు సుంకాలపై సర్కారుకు ఊరట

>> డిసెంబరు 9న జారీ చేసిన జిఓ నంబరు 277 మాత్రమే అమల్లో ఉంటుందని,దాని ప్రకారం డిస్కంలు కేవలం 6 పైసలు మాత్రమే వినియోగదారుల నుంచి వసూలు చేయడానికి వీలుంటుందని ఈ ఏడాది జూన్ 26న ఇచ్చిన తీర్పులో స్పష్టం చేసింది. ఆ తీర్పులను సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన ఎస్ఎల్‌పీపై శుక్రవారం జస్టిస్ పీఎస్ నర్సింహా నేతృత్వం లోని ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున హాజరైన సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపిస్తూ రూ.1 సుంకం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం వసూలు చేసిన రూ.6,200 కోట్లు వెనక్కు ఇవ్వాలని హైకోర్టు చెప్పిందని,దానిపై స్టే విధించాలని కోరారు. అందుకు జస్టిస్ నర్సింహా స్పందిస్తూ 'అది పన్ను కాదు.సుంకం ఆ మొత్తాన్ని మీరు ఎక్కడ పెట్టారు. ఆ డబ్బు ఎక్కడికిపోయింది. ఏ ప్రయోజనం కోసం ఉపయోగించారు' అని ప్రశ్నించారు. అందుకు ముకుల్ రోహత్గీ బదులిస్తూ అది సుంకమైనా పన్నులాంటిదేనని, ప్రభుత్వ అవసరాల కోసం ఖజానాకు వెళ్ళిందని పేర్కొన్నారు. ఇది రాష్ట్ర జాబితా లోని ఎంట్రీ 53 క్రింద ఉంది కాబట్టి చట్ట సవరణ చేసుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందన్నారు. హైకోర్టు జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వుల ప్రకారం తాము వినియోగదారులకు రూ.6,200 కోట్లు తిరిగి చెల్లించాలని చెప్పిందన్నారు. అందుకు జస్టిస్ నర్సింహా స్పందిస్తూ ఒకవేళ చట్టం రాజ్యాంగ విరుద్ధమైతే ఆ మొత్తాన్ని మీరు తిరిగి చెల్లించాల్సిందేనని,రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాదిని ఉద్దేశించి అన్నారు. అందుకు ముకుల్ రోహిత్గీ బదులిస్తూ దీనిపై సుప్రీం కోర్టు తుది నిర్ణయం వెలువరించేంత వరకూ స్టే ఇవ్వాలని కోరారు. ప్రతివాదుల తరపున సీనియర్ న్యాయవాదులు బసవప్రభుపాటిల్,ఆదినారాయణరావు వాదనలు వినిపిస్తూ హైకోర్టు సింగిల్,డివిజన్ బెంచ్‌ల తీర్పులు తమకు అనుకూలంగా ఉన్నట్లు చెప్పారు. పెంచిన సుంకాలు చెల్లించాల్సిన అవసరం లేదని హైకోర్టు చెప్పిందన్నారు. అనంతరం జస్టిస్ నర్సింహా పై ఉత్తర్వులు జారీ చేసారు.

## రేపటి నుంచి తగ్గనున్న పాల ధరలు

>>పాలు, పాల ఉత్పత్తుల ధరలు తగ్గబోతున్నాయి. సంగం డెయిరీ, విజయ డెయిరీలు ధరలు తగ్గించాయి. జీఎస్టీ తగ్గడంతో డెయిరీలో ధరలను తగ్గించాయి. ఈ మేరకు విజయ డెయిరీ లీటరు పాలపై రూ.5 వరకు తగ్గించింది. అదేవిధంగా పన్నీరు, వెన్న, నెయ్యి ధరలను కూడా తగ్గించింది. సంగం డెయిరీ కూడా పాల ఉత్పత్తుల ధరలను తగ్గించింది. జీఎస్టీ తగ్గడంతో సంగం డెయిరీ, విజయ డెయిరీలు ధరలను తగ్గించాయి. విజయ (టెట్రా) పాలు లీటరుపై రూ.5, పన్నీరు కిలో రూ.20, వెన్న కిలో రూ.30, నెయ్యి కిలో రూ.30, ఫ్లైవర్డ్ మిల్క్ లీటరుపై రూ.5 వరకు తగ్గించినట్లు కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు తెలిపారు. తగ్గించిన ధరలు ఈనెల 22 నుంచి అమల్లోకి రానున్నాయి.సంగం డెయిరీ పాల ఉత్పత్తుల ధరలు తగ్గాయి. డెయిరీ ఎండీ గోపాల్ కృష్ణన్ మాట్లాడుతూ.. యూహెచ్‌టీ పాలు లీటరుపై రూ.2, పన్నీరు కిలో రూ.15, నెయ్యి కిలో రూ.30, వెన్న కిలో రూ.30, మిల్క్ షేక్ లు లీటరు రూ.5, బేకరీ ప్రొడక్టుల కిలోపై రూ.20 తగ్గించినట్లు చెప్పారు




## ఓజీ క్రేజీ
### మొదటి టిక్కెట్టు లక్షకు కొనుగోలు

**చిత్తూరు, సెప్టెంబరు 20 ప్రభాతవార్త:** డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ నటించిన సినిమా ఓజీకి విపరీతమైన క్రేజీ లభిస్తోంది. చిత్తూరు జనసేన నాయకుడు, పవన్‌కళ్యాణ్ అభిమాని లోచన్ శ్రీరామ్ ఓజీ సినిమా మొదటి టిక్కెట్టును 1 లక్ష రూపాయలు పెట్టి కొనుగోలు చేశాడు. డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ నటించిన ఓజీ సినిమా సెప్టెంబర్ 25న రాష్ట్ర వ్యాప్తంగా విడుదల అవుతుంది. చిత్తూరులో ఓజీ సినిమా రాఘవ థియేటర్‌లో విడుదల కానుండటంతో శనివారం డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ అభిమాని, జనసేన నేత లోచన్ శ్రీరామ్ రాఘవ థియేటర్ మేనేజర్ శేఖర్ నుండి ఓజీ సినిమా మొదటి టిక్కెట్లును కొనుగోలు చేశాడు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఓజీ సినిమా ప్రీమియర్ షో టికెట్టు ధరను వెయ్యి రూపాయలుగా నిర్ణయిస్తూ ప్రత్యేకంగా జిఓ జారీ చేసిన విషయం తెలిసిందే. తన అభిమాన నటుడు, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ నటించిన ఓజీ సినిమా మొదటి టిక్కెట్టును రూ.1 లక్ష పెట్టి కొనుగోలు చేశానని, ఈ డబ్బును జనసేన నేతలకు అందించి చిత్తూరు నాయనిచెరువు పంచాయతీలో అభివృద్ధి పనులు చేపట్టడానికి వినియోగించాలని కోరడం జరిగిందని, అందుకు వారు సమ్మతిచారని లోచన్ శ్రీరామ్ పేర్కొన్నాడు.

## 9 మంది ఐఏఎస్‌లు బదలీ

**విజయవాడ,సెప్టెంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో 9 మంది ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఏపీ జెన్‌కో ఎండీగా నాగలక్ష్మి.. ఆర్అండ్ బీ డెరెక్టర్‌గా ప్రశాంతి.ఎక్సైజ్ డెరెక్టర్‌గా శ్రీధర్,.సీఆర్డీఏ అడిషనల్ కమిషనర్‌గా భార్గవ్.స్టాంప్స్ రిజిస్ట్రేషన్స్ ఐజీగా అంబేద్కర్ కృష్ణా జిల్లా జేసీగా నవీన్,ఖాదీ గ్రామీణ పరిశ్రమల సీఈవోగా కట్టా సింహాచలం..నెల్లూరు జిల్లా జేసీగా వెంకటేశ్వర్లు.ఎస్ఈసీ కార్యదర్శిగా మల్లిఖార్జున్‌లను ప్రభుత్వం బదిలీ చేసింది.ఈ ఉత్తర్వులు తక్షణం అమలులోకి వస్తాయని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తెలిపారు.

### వారం - వర్జ్యం

21-09-2025, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, కృష్ణపక్షం
●అమావాస్య రా.1.25
పూర్వఫల్గుణి ఉ.9.33
వర్జ్యం : సా.5.19-7.02
దు.సా.4.25-5.14
రాహుకాలం - సా.4.30-6.00

### వార్తాఫలం

**మేషం** : అధిక శ్రమ చేయకుండానే లక్ష్యసాధనను సాధనను సాధిస్తారు. ప్రయాణాలు.

**వృషభం:** బంధువులను సోదరులను కలిసి ఆనందంగా గడుపుతారు. వస్తులాభం.

**మిథునం:** కుటుంబ సభ్యుల నుండి ప్రోత్సాహం లభిస్తుంది. ఓర్పుతో ఎంతటి కార్యాన్నైనా సాధిస్తారు.

**కర్కాటకం** :కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు.

**సింహం:** కీలక నిర్ణయాలలో స్వతంత్ర ఆలోచనా శ్రేయస్కరం. వస్త్రాలు కొనుగోలు చేస్తారు.

**కన్య** : పారిశ్రామిక రాజకీయ రంగాలలోని వారికి విదేశీ పర్యటనలు వుంటాయి.

**తుల** : ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. గృహ నిర్మాణ ఆలోచనలు చేస్తారు.

**వృశ్చికం:** వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధిని సాధిస్తారు. నూతన పెట్టుబడులలో నిదానం అవసరం.

**ధనుస్సు:** అనుకోని అవకాశాలు లభిస్తాయి. నూతన విద్యలయందు ఆసక్తిని చూపుతారు.

**మకరం:** చిన్ననాటి మిత్రులను కలిసి సంతోషంగా గడుపుతారు. వాహనసౌఖ్యం.

**కుంభం:** కుటుంబంలో నూతన బాధ్యతలు చేపడతారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది

**మీనం** : సంతానం పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. ఇంటా బయట అనుకూలం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# పరకామణి చోరీ కేసు సిఐడి దర్యాప్తు

>> రెండవ అదనపు మున్సిఫ్ కోర్టులో విచారణ చేపట్టారు. 2023మేనెల 20వతేదీ ఛార్జిషీట్ ఫైల్ చేశారు.అయితే ఈ కేసును అప్పటి టిటిడి ధర్మకర్తలమండలి పెద్దలు, కొందరు పోలీస్ అధికారులు మధ్యవర్తిత్వం జరిపి అదే సంవత్సరం సెప్టెంబర్ 9వతేదీ లోక్అదాలత్‌లో 582 కేసుగా విచారణ సాగింది. గతంలో వైసిపి ప్రభుత్వంలోని పెద్దలు, గత టిటిడి బోర్డులో పెద్దలు, ఓ ఉన్నతాధికారి, ఓ పోలీస్ అధికారి కీలకంగా వ్యవహరించి వాటాలు పంచుకుని లోక్అదాలత్‌లో రాజీచేశారనేది ప్రధాన ఆరోపణ. ఇదే అంశంగా తిరుమల పరకామణిలో అక్రమాలు, అవకతవకలు చోటుచేసుకున్నాయని తాజాగా బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి ఆరోపించారు. ఇదే కేసుపై శ్రీనివాసులు అనే వ్యక్తి హైకోర్టులో ఫిర్యాదు చేయడంతో కేసు విచారణ చేపట్టిన ధర్మాసనం పూర్తిస్థాయిలో దేవుని పరకామణిలో సొమ్మును కాజేసిన రవికుమార్‌ను తప్పించిన పోలీస్ అధికారి, టిటిడి ఉన్నతాధికారి ఎవరనే కోణంలో కేసును పునర్విచారణ చేయాలని సిఐడి ఐజిని ఆదేశించింది. ఇందుకు సంబంధించి మూడురోజుల్లో ఈకేసు వివరాలు సిఐడి ఐజి ద్వారా న్యాయస్థానానికి తెలియాలని ఆదేశాల్లో పేర్కొంది. ఈ నేపథ్యంలో పరకామణిలో వందకోట్ల రూపాయలు విలువైన విదేశీ కరెన్సీ చోరీకేసులో నిందితుడుగా ఉన్న రవికుమార్‌ను సిఐడి విచారణ చేస్తే దానివెనుక ఉన్న పాత్రధారులు ఎవరనేది, ఎంతమొత్తంలో చేతులుమారాయనేది తీగలాగితే డొంక కదలనుందనేది టిటిడి వర్గాల్లో సంచలన చర్చనీయాంశంగా మారింది. ఇదే విషయంపై శనివారం ప్రస్తుత టిటిడి బోర్డు సభ్యులు భానుప్రకాశ్‌రెడ్డి, దివాకర్‌రెడ్డి ఇద్దరూ కూడా పూర్తి సిసికెమెరా ఆధారాలతో మీడియాముందుకు వచ్చారు. ఎంతో విలువైన దేవుని కానుకలు విదేశీ కరెన్సీ డాలర్లు దొంగతనం జరిగినా మధ్యస్థం చేసిన అధికారులు ఎవరనేది,రవికుమార్ ఎక్కడెక్కడ ఆస్తులు కూడబెట్టారు, అక్రమంగా సంపాదించారు అనే వివరాలు కూడా ఇప్పుడు సిఐడి విచారణతో వెలుగులోకి రానుంది. మొత్తంమీద శ్రీవారి బ్రహ్మోత్సవాల సమయంలో పరకామణి చోరీకేసు పునర్విచారణ సిఐడి చేపట్టనుండటం ప్రపంచంలోని శ్రీవారి భక్తుల్లో కూడా ఒకింత ఆసక్తికర అంశంగా మారింది.

## ఎంపి మిథున్‌రెడ్డిని రెండో రోజు విచారించిన సిట్



**విజయవాడ,సెప్టెంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కుంభకోణం కేసులో నిందితుడైన వైసిపి ఎంపీ మిథున్‌రెడ్డిని రెండో రోజు సిట్ అధికారులు కస్టడీలోకి తీసుకున్నారు. లిక్కరు కుంభకోణంలో ఎంపీ మిథున్‌రెడ్డి కీలక నిందితునిగా ఉన్నారు.ప్రస్తుతం ఆయన రాజమహేంద్రవరం కేంద్రకారాగారం రిమాండ్ ఖైదీగా ఉన్నరు. ఈ క్రమంలో ఎంపీ మిథున్‌రెడ్డిని విచారించేందుకు కస్టడీకి ఇవ్వాలని ఏసీబీ కోర్టును సిట్ కోరింది.కోర్టుఎంపీ మిథున్‌రెడ్డిని విచారించేందుకు సిట్‌కు రెండు రోజుల పోలీసు కస్టడీకి అనుమతించింది.ఈ క్రమంలో రాజమహేంద్రవరం సెంట్రల్ జైలు నుంచి ఆయనను విజయవాడకు తరలించారు. శనివారం సాయంత్రం విచారణ పూర్తయింది. అనంతరం ఆయనను కోర్టులో హాజరుపరిచి జైలుకు తరలించనున్నారు. ఇక మిథున్‌రెడ్డి తొలిరోజు విచారణ 4 గంటల్లోనే ముగిసింది. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన విచారణ మధ్యాహ్నం 3 గంటలకు ముగిసింది. మిథున్‌రెడ్డిని రెండు రోజుల కస్టడీకి తీసుకున్న సిట్ అధికారులు తొలిరోజైన శుక్రవారం 50 కి పైగా ప్రశ్నలు సంధించినట్లు సమాచారం.ఈ రోజు కుడా మిథున్‌రెడ్డి పలు అంశాలకు సంబంధించి ప్రశ్నించినట్లు సమా చారం.కీలకంగా ఆయన చెందిన ఖాతాల్లో రూ.కోట్లు జమ ఏలా అయ్యాయని ప్రశ్నించారంటున్నారు.

## ట్రంప్ పేల్చిన 'వీసా' బాంబు

>> డానికి దీనిని ప్రవేశపెట్టారు. అయితే కంపెనీలు దీనిని దుర్వినియోగం చేస్తున్నాయని ట్రంప్ సహా ఆయన ప్రభుత్వంలోని పలువురు ధ్వజమెత్తుతున్నారు. ఈ నిర్ణయంతో హెచ్1బి వీసా ప్రోగ్రామ్ దుర్వినియోగాన్ని ఆపడంతో పాటు ఇకపై అమెరికా కంపెనీలు అత్యున్నత నైపుణ్యం కలిగిన విదేశీ ఉద్యోగులను మాత్రమే నియమించుకుంటాయని ట్రంప్ ప్రభుత్వం భావిస్తోంది. ఈచర్య అమెరికా ఉద్యోగాలను కాపాడడమే కాకుండా కొత్త అవకాశాలను సృష్టిస్తుందని నమ్ముతోంది. ట్రంప్ సంతకం చేసిన ఉత్తర్వుల్లోని నిర్ణయాలపై వైట్‌హౌస్ స్టాఫ్ సెక్రటరీ విల్ షార్ఫ్ వివరాలు వెల్లడించారు.హెచ్1బి వ్యవస్థలో జరుగుతున్న దుర్వినియోగాన్ని అరికట్టడానికే ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. నిజానికి హెచ్1బీ వీసా వ్యవస్థ అత్యధికంగా దుర్వినియోగం అవుతున్న వలస విధానాల్లో ఒకటి. ఈ ప్రోగ్రామ్ అసలు ఉద్దేశం అమెరికన్లు పని చేయలేని రంగాల్లో అత్యంత నైపుణ్యం కలిగిన విదేశీయులను మాత్రమే తీసుకురావడం లక్ష్యంగా జారీ అయ్యేవి.

విజయనగరంలో విషాదం

## పురుగుల మందు తాగి దంపతుల ఆత్మహత్య

అనారోగ్య సమస్యలే కారణం

**విజయనగరం, సెప్టెంబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి**
విజయనగరంలో విషాదం చోటు చేసుకుంది. నగరంలోని వి.టి.అగ్రహారానికి చెందిన ఇద్దరు వృద్ధ దంపతులు అనారోగ్య సమస్యలతో పురు గుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. వి.టి.అగ్రహారానికి చెందిన కానూరి సత్యానా రాయణ (62), కానూరి పార్వతి (55) గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు.

## పట్టణ స్థాయి ప్రగతి

>> అందులో లోపాలు, చేయాల్సిన మార్పులు చేర్పుల ప్రజెంటేషన్ అధికారులు ఇచ్చారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ నూతనంగా అమలు చేయనున్న ప్రణాళికలపై దిశానిర్దేశం చేశారు.దాదాపు 50ఏళ్ల నాటి సిబ్బంది నమూనాకు మార్పు చేర్పులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం గ్రామ పంచాయతీల్లో మెరుగైన సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తుంది. కార్యక్రమంలో జి.ఏ.డి. ప్రత్యేక ప్రధాన కార్యదర్శి .ఎస్. రావత్ గారు, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్, ఆర్థిక శాఖ కార్యదర్శి వినయ్ చంద్, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖకమిషనర్ కృష్ణతేజ, న్యాయ శాఖకార్యదర్శిప్రతిభాదేవి, ఒ.ఎస్.డి. వెంకటకృష్ణతదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన సిట్ సోదాలు

>> పలు డాక్యుమెంట్లను పరిశీలించారు. గతంలో అనిల్‌రెడ్డి ఆఫ్రికాలో మద్యం వ్యాపారం చేసినట్లు తెలుస్తోంది. అలాగే వైఎస్ జగన్ ప్రభుత్వ హయాంలో ఇసుక స్కాంకు పాల్పడినట్లు అనిల్‌పై ఆరోపణలున్నాయి. చిత్తూరు జిల్లా లోని శాంతిపురానికి చెందిన అనిల్‌రెడ్డిపై మరికొన్ని ఆరోపణలున్నట్లు కూడ సమాచారం.ఇక లిక్కర్ కేసు దర్యాప్తులో ఖజానాకు రూ.4వేల కోట్లు గండిపడినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ గుర్తించినట్లు సమాచారొ. కిక్ బ్యాగుల రూపంలో వేల కోట్ల రూపాయలు మనీలాండరింగ్ జరిగినట్లు ఈడీ వ్యాఖ్యానించినట్లు కథనం. తొలుత సిఐడీ నమోదు చేసిందని, దాని ద్వారా దర్యాప్తు చేసినట్లు పేర్కొంది. శనివారం జరిగిన సోదాల్లో రూ.38 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ప్రకటించింది. ఏకకాలంలో ఏపీ,తెలంగాణతో పాటు చెన్నై,తంజావూరు సహా పలు చోట్ల తనిఖీలు చేపట్టినట్లు చెప్పింది. అంతేకాకుండా పలు కీలక పత్రాలను సైతం స్వాధీనం చేసుకున్నట్లు ఈడీ వెల్లడించింది.

# బిసి యువతకు ఉద్యోగాల కల్పనే లక్ష్యం: మంత్రి సవిత

### పోటీ పరీక్షల్లో బీసీ యువతకు ఉచిత శిక్షణకు స్కోచ్‌అవార్డు
### ఢిల్లీలో అవార్డు అందుకున్న మంత్రి
### అమరావతిలో 5 ఎకరాల్లో బీసీ స్టడీ సర్కిల్ నిర్మాణం

**విజయవాడ,సెప్టెంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి:** వెనుకబడిన తరగతులకు గౌరవ ప్రదమైన జీవనంతో పాటు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించడమే సీఎం చంద్రబాబు లక్ష్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. బీసీ యువతకు ప్రభుత్వ నిర్వహణలో భాగస్వామ్యం కల్పిస్తూ అధిక ఉద్యోగాల కల్పనకు పెద్దపీట వేస్తున్నామన్నారు. బడుగు, బలహీన వర్గాలకు సంక్షేమ ఫలాలు అందించడమే తమ కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు.న్యూఢిల్లీలోని ఓక్ హాల్ లో శనివారం జరిగిన స్కోచ్ అవార్డుల ప్రధానోత్సవంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. పోటీ పరీక్షల్లో బీసీ నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ అందజేసినందుకు గానూ సోషల్ జస్టిస్ సెక్యూరిటీ విభాగంలో బంగారు స్కోచ్ అవార్డు వరించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బీసీల అభివృద్ధే లక్ష్యంగా టీడీపీ ఆవిర్భవించిందన్నారు. అన్న ఎన్టీఆర్ వెనుకబడిన తరగతులను అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా ప్రోత్సహించారన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు బీసీలను రాజ్యాధికారంలో భాగస్వాములను చేశారు. అభివృద్ధి అట్టడుగు వర్గాలకు తీసుకెళ్లినప్పుడే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని ప్రధాని నరేంద్రమోడి భావిస్తున్నారన్నారు. ప్రధాని నరేంద్రమోడి, సీఎం చంద్రబాబు నాయుడు బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. దీనిలో భాగంగా ఆంధ్రప్రదేశ్ లో బీసీ నిరుద్యోగ యువతకు బీసీ సంక్షేమ శాఖ వివిధ పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ అందజేశామన్నారు. బీసీ స్టడీ సర్కిళ్ల ఆధ్వర్యంలో మెగా డీస్సీకి ఆన్ లైన్, ఆఫ్ లైన్ ద్వారా బీసీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందజేశామన్నారు. అన్ని జిల్లా కేంద్రాల్లోనూ బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా నిర్వహించిన శిక్షణా కేంద్రాల్లో 1,674 మందికి, ఆన్ లైన్ ద్వారా మరో 4,774మందికి ఇలా మొత్తం 6,470 మందికి ఉచిత శిక్షణ అందజేశామన్నారు. ఇటీవల నిర్వహించిన మెగా డీఎస్సీలో శిక్షణ పొందిన వారిలో 246 మంది బీసీ అభ్యర్థులు టీచర్లగా ఎంపికయ్యారన్నారు. విజయవాడలోని బీసీ స్టడీ సర్కిల్ ద్వారా 83 మందికి సివిల్ సర్వీసెస్ ఉచిత కోచింగ్ అందజేయగా, వారిలో గ్రూప్ 2మెయిన్స్‌కు 12 మంది, ఆర్.ఆర్.బి లెవల్ 1కు పది మంది ఎంపికయ్యారన్నారు. ఎఫ్.ఆర్.వో ప్రిలిమ్స్ కు ఇద్దరు, మెయిన్ కు ఒకరు అర్హత సాధించారన్నారు. పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాలకు మరో మరో ఆరుగురు, ఆర్.ఆర్.బి లోకో పైలట్ గా మరో అభ్యర్థి ఎంపికయ్యారన్నారు. మరికొన్ని ప్రభుత్వ ఉద్యోగాలకు మరికొందరు అర్హత సాధించారన్నారు. బీసీ నిరుద్యోగ యువతకు పోటీ పరీక్షల్లో ఉచిత శిక్షణ అందజేసినందుకు గాను ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డు బీసీ సంక్షేమ శాఖకు ప్రకటించడంపై మంత్రి సవిత ఆనందం వ్యక్తంచేశారు. అవార్డు స్ఫూర్తితో మరింత ఉత్సాహంగా పనిచేస్తామన్నారు. రాబోయే కాలంలో బీసీ యువతకు అన్నిరకాల పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ అందివ్వనున్నామన్నారు.అమరావతిలో అయిదెకరాల్లో బీసీస్టడీ సర్కిల్ నిర్మించనున్నామన్నారు. విశాఖ, రాజమండ్రి, తిరుపతి, అనంతపురంలో మెగా బీసీ స్టడీ సర్కిళ్లను నిర్మించే ఆలోచన ఉందన్నారు. అంతకుముందు స్కోచ్ గ్రూప్ ఛైర్మన్ సమీర్ కొచ్చార్, ప్రొఫెసర్ మహేందర్ దేవ్ చేతుల మీదుగా రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రిఎస్.సవిత అవార్డు స్వీకరించారు.

## రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్‌గా పారఖార్ జైన్



**విజయవాడ,సెప్టెంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖకమిషనర్‌గా పారఖార్ జైన్ నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇంతకుముందు జైన్ సచివాలయంలోని ఆర్.టీ.జీ.ఎస్. సిఈఓగా బాధ్యతలు నిర్వహించారు. ఇటీవల వరకు సమాచా రశాఖ సంచాలకుని చేసిన హిమాన్షు శుక్లానెల్లూరు జిల్లా కలెక్టరుగా నియమితులయ్యారు.ఈ క్రమంలో సమాచార పౌర సంబంధాలశాఖ కమిషనర్‌గా పారఖార్ జైన్ నియమితులయ్యారు.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on X @SCRailwayindia
మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను చూడవచ్చును.

టెండర్ ప్రకటన నం. G/E.29/Tr./Tender Notice/22/2025-26 తేది: 18.09.2025 PUB/1160

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/ట్రాక్షన్/గుంతకల్ వారు క్రింది పనులకు ఇ-టెండర్లు కోరుతున్నారు.

టెండర్ నం.: GTL-TRD-29-eTN-44-2025-26, పని యొక్క పేరు: SW-1:- గుంతకల్ డివిజన్-HX-KNLP సెక్షన్‌లో మల్టిపుల్ స్ప్లిసెస్‌తో పాటెనేడ్ కాటినరీ వైర్ యొక్క రిప్లేస్‌మెంట్. SW-II:- గుంతకల్ డివిజన్-GTL డివిజన్ యొక్క స్టేషన్‌లు/SP/SSP/TSS వద్ద ప్రజా భద్రతా పనులు. సుమారు విలువ: రూ.1,13,89,289, బయానా: రూ.2,07,000/-.

టెండర్ ముగింపు తేదీ & సమయం: 10.10.2025 15.00 గం.లు వద్ద.

గమనిక: 1. టెండర్‌దారులు ఉచితంగా www.ireps.gov.in నుండి టెండర్ డాక్యుమెంట్‌లు డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.

టెండర్ బిడ్డింగ్ మరియు ఇతర వివరాలకు http://www.ireps.gov.in లాగిన్ అవ్వండి. టెండర్ సవరణ ఏవైనా ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడును.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, ట్రాక్షన్, గుంతకల్

టెండర్ నం. GTL-EM-42-2025-26 తేది: 19.09.2025 PUB/1161

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/నిర్వహణ/గుంతకల్ వారు భారత రాష్ట్రపతి తరపున క్రింది పనులకు ఇ-టెండర్లు కోరుతున్నారు.

టెండర్ నం.: GTL-EM-42-2025-26, పని యొక్క పేరు: గుంతకల్ డివిజన్, 1 రాజంపేట: ABS ఫేజ్-II క్రింద స్టేషన్ స్థాయి పెంపుదల ప్రతిపాదన. 1) Impr to PF సర్ఫేస్‌లు 2) Impr to సర్క్యులేటింగ్ ఏరియా వగైరా 3) విద్యుత్-M పనులు, 4) డిజిటల్ ప్రదర్శనా బోర్డ్‌లు, S&T పనులు, 5) విద్యుత్- TRD పనులు, 6) దివ్యాంగ్ కౌంటర్ & టాయిలెట్స్- విద్యుత్ ఏర్పాట్లు. II) తాడిపత్రి: అమృత్ స్టేషన్‌ల క్రింద ప్రతిపాదనలు. 1) PF నం.1 పై కొత్త అప్పర్ క్లాస్ వెయిటింగ్ హాల్. 2) PF నం.1 పై పాత బిల్డింగ్ కూల్చివేత డ్యూలీ ప్రహరీగోడ యొక్క షిఫ్టింగ్. 3) PF నం. 1పై కొత్త టాయిలెట్ బ్లాక్. 4) డిజిటల్ డిస్‌ప్లే బోర్డ్‌లు-విద్యుత్ ఏర్పాట్లు. ప్రకటిత విలువ: రూ.4,00,93,036.08/-, ముగింపు తేదీ మరియు సమయం: 10.10.2025 15.00 గం. వద్ద.

టెండర్ బిడ్డింగ్ మరియు ఇతర వివరాలకు http://www.ireps.gov.in లాగిన్ అవ్వండి. టెండర్ సవరణ ఏవైనా ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడును. టెండర్‌దారులు ఉచితంగా http://www.ireps.gov.in నుండి టెండర్ డాక్యుమెంట్‌లు డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, నిర్వహణ, గుంతకల్

టెండర్ నం. GTL-EM-25-2025-26 తేది: 19.09.2025 PUB/1162

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/నిర్వహణ/గుంతకల్ వారు క్రింది పనులకు ఇ-టెండర్లు కోరుతున్నారు.

టెండర్ నం.: GTL-EM-25-2025-26, పని యొక్క పేరు: గుంతకల్ డివిజన్ 1) ధర్మవరం స్టేషన్ వద్ద RPF పోస్ట్ యొక్క నిర్మాణ ప్రతిపాదనకు విద్యుత్ ఏర్పాట్లు. 2) ధర్మవరం పాత శిథిలమైన హెల్త్ యూనిట్ భవనానికి బదులుగా కొత్త హెల్త్ యూనిట్ నిర్మాణ ప్రతిపాదన-విద్యుత్ ఏర్పాట్లు. ప్రకటిత విలువ: రూ.37,53,669.10/-, ముగింపు తేదీ మరియు సమయం: 10.10.2025 15.00 గం.లు వద్ద.

టెండర్ బిడ్డింగ్ మరియు ఇతర వివరాలకు http://www.ireps.gov.in లాగిన్ అవ్వండి. టెండర్ సవరణ ఏవైనా ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడును. టెండర్‌దారులు ఉచితంగా http://www.ireps.gov.in నుండి టెండర్ డాక్యుమెంట్‌లు డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.

గమనిక: ఇ-టెండర్‌లో పాల్గొనడానికి/బిడ్‌కు టెండర్‌దారుడు చెల్లుబాటైన DSC (డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్) కలిగి ఉండవలెను.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, నిర్వహణ, గుంతకల్

టెండర్ ప్రకటన నం. 06-Mech-TOP-R1-TPTY-25-26 తేది: 17.09.2025 PUB/1163

భారత రాష్ట్రపతి తరపున Dy.CME/CRS/TPTY వారు ఇక్కడ పేర్కొనబడిన టెండర్ నం. ఎదురుగా క్రింద పేర్కొనబడిన ముగింపు తేదీన 11.00 గం. వరకు ఇ-టెండర్లు కోరుతున్నారు. బిడ్డర్లు వారి ఒరిజినల్/సవరింపు బిడ్స్ ముగింపు తేదీ, సమయం వరకు మాత్రమే దాఖలు చేయగలరు. ఈ టెండర్‌కు చేతిరాత ఆఫర్లు అనుమతింపబడవు మరియు అటువంటి చేతిరాత ఆఫర్లు వచ్చినా పట్టించుకోబడవు.

టెండర్ నం.: 06-Mech-TOP-R1-TPTY-25-26, తేది: 17.09.2025, పని యొక్క వివరణ: "TPYS & LGDS" వద్ద EMU/MEMU కోచ్‌లలో ట్రాన్స్‌ఫార్మర్ ఆయిల్ పైప్‌లైన్ యొక్క సవరింపు". సుమారు విలువ: రూ.79,48,480/-, బిడ్ సెక్యూరిటీ: రూ.1,59,000, పూర్తి చేయు కాలం: 24 నెలలు, ముగింపు తేదీ: 09.10.2025 ఉ.11.00 గం. వెబ్‌సైట్ వివరాలు: www.ireps.gov.in టెండర్ యొక్క పూర్తి వివరాలు చూపించే నోటీస్ బోర్డ్ ఉన్న చోటు: చీఫ్ వర్క్‌షాప్ మేనజర్ కార్యాలయం, క్యారేజ్ రిపెయిర్ షాప్, తిరుపతి.

తదుపరి టెండర్ నిబంధనలు/వివరాలు (టెండర్ డాక్యుమెంట్‌లో అందుబాటులో ఉన్నవి) మరియు టెండర్ డాక్యుమెంట్లు డౌన్‌లోడింగ్, సవరణలకు దయచేసి వెబ్‌సైట్ https://www.ireps.gov.in వీక్షించండి.

డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్, క్యారేజ్ రిపెయిర్ షాప్, తిరుపతి

A1466

తదుపరి టెండరు నిబంధనలు/వివరములు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్‌కు, దయచేసి వెబ్‌సైట్లు www.ireps.gov.in లేదా http:www.scr.indianrailways.gov.in చూడవచ్చును.

# దుకాణాలు, ఫ్యాక్టరీల్లో పని గంటలు పెంపు

## రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం

**విజయవాడ,సెప్టెంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ లోని దుకాణాలు, సంస్థలు, ఫ్యాక్టరీల్లో పని గంటలు పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలోనే పనిగంటల పెంపు సవరణ బిల్లులకు శాసనసభ ఆమోదం తెలిపింది. శాసనసభలో ఏపీ దుకాణాలు, సంస్థల సవరణ బిల్లు2025, ఫ్యాక్టరీస్ సవరణ బిల్లు2025 లను కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రవేశపెట్టారు. ఈ బిల్లులకు సభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. దుకాణాలు, సంస్థల్లో ప్రస్తుతం రోజుకు 8 పని గంటలు ఉంది. దీన్ని మరో రెండు గంటలకు అదనంగా 10 గంటలకు పెంచారు. వారానికి 48 పని గంటల్లో మాత్రం ఏ విధమైన మార్పును చేయలేదు. ఫ్యాక్టరీల్లో ప్రస్తుతం 9 పని గంటలు ఉండగా దీన్ని 10 గంటలకు పెంచారు. దాంతో మొత్తం వారానికి 48 పని గంటలే ఉంటాయి. ఫ్యాక్టరీల్లో విశ్రాంతి సమయంతో కలిపి 12 గంటలకు మించకూడదు. ప్రతి ఆరు గంటలకు అర్ధగంట విశ్రాంతి ఇవ్వాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఓవర్ టైం మూడు నెలలకు కలిపి దాదాపు 75 గంటలు ఉండగా దీన్ని 144 గంటలకు పెంపు చేశారు. దుకాణాలు, సంస్థలు, ఫ్యాక్టరీల్లోనూ మహిళలను రాత్రిపూట విధులకు అనుమతిస్తారు. నిబంధనలను పాటించాలి: ప్రస్తుతం ఫ్యాక్టరీల్లో రాత్రి 7గంటలు, దుకాణాల్లో 8.30గంటల వరకు అనుమతించేందుకు అవకాశం ఉండగా దీన్ని రాత్రి 7గంటలు, 8.30 గంటల నుంచి ఉదయం 6గంటల వరకు అనుమతించేలా సవరణ చేశారు. రాత్రి షిఫ్టు చేసేందుకు తప్పనిసరిగా ఆయా మహిళల నుంచి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ఇంటి నుంచి పని ప్రదేశం వరకు రవాణా సదుపాయం, భద్రత కల్పించాలి. దుకాణాలు, సంస్థల్లో 20 మందిలోపు సిబ్బంది ఉంటే చట్టం నుంచి మినహాయింపును ఇచ్చారు. అయితే నిబంధనలను మాత్రం పాటించాల్సి ఉంటుంది. వారానికి 72 గంటలు వారానికి 90 గంటలు అంటూ పని వేళలపై కొంతకాలంగా పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. దీనిని ఖండించే వాళ్లే కాకుండా సహా సమర్థించే వాళ్లూ ఉన్నారు. ఈ నేపథ్యంలో అసలు ఉద్యోగులు ఏమనుకుంటున్నారో తెలుసుకునే ప్రయత్నం చేసింది ఓ సర్వే సంస్థ. ఇందులో 78 శాతం మంది భారతీయులు కుటుంబమే తమకు ప్రాధాన్యమని పేర్కొనడం గమనార్హం. దాని తర్వాతే ఏదైనా అనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ మేరకు ప్రముఖ జాబ్‌సైట్ ఇండీడ్ ఫ్యూచర్ కెరీర్ రిజల్యూషన్ రిపోర్ట్‌ను విడుదల చేసింది.

సర్వేలో పాల్గొన్న భారతీయుల్లో ఐదుగురిలో నలుగురు (78 శాతం) కుటుంబ బంధాలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఇండీడ్ తెలిపింది. 2025 కెరీర్‌లో రాణించడం కంటే భార్యాపిల్లలు, తల్లిదండ్రులతో గడపడానికే అధిక ప్రాధాన్యమిస్తామని పేర్కొన్నారు. తక్కువ పని ఒత్తిడి ఉండే విధంగా చూసుకోవడంతో పాటు మానసిక ఆరోగ్యంపైన సైతం దృష్టి పెట్టాలనుకుంటున్నట్లు ఉద్యోగులు వెల్లడించారు. అభివృద్ధి చెందుతున్న రంగాల్లో ఉపాధి అవకాశాలు విస్తరిస్తాయన్న ఆశాభావాన్ని ఇదే సర్వేలో పలువురు వ్యక్తం చేశారు.



విజయవాడ ఉత్సవ్ ఆహ్వాన పత్రికను ఉపరాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్‌కు అందిస్తున్న ఎంపిలు

# విజయవాడ ఉత్సవ్‌కు ఉపరాష్ట్రపతిని ఆహ్వానించిన ఎంపి కేశినేని చిన్ని

**గన్నవరం(కృష్ణా), సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మ కొలువైన విజయవాడలో ఈనెల 22 నుండి అక్టోబర్ 2 వరకు ప్రతిష్టాత్మకంగా నిర వ్వహించనున్న విజయవాడ ఉత్సవ్ కార్యక్రమానికి రావాల్సిందిగా భారత ఉపరాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్‌ను విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని చిన్ని ప్రత్యేకంగా ఆహ్వానించారు. కేంద్ర పౌరవిమానయానాశాఖామంత్రి రామ్మోహన్ నాయుడు, అమలాపురం యంపి హరీష్ బాలయోగి, రాజ్యసభ సభ్యులు సానా సతీష్‌బాబుతో కలసి శనివారం న్యూఢిల్లీలో ఉపరాష్ట్రపతిని కలిసి విజయవాడ ఉత్సవ్ ఆహ్వానపత్రికను అందచేసి ఉత్సవ్‌కు హాజరు కావాలని ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఉత్సవ విశేషాలను కేశినేని చిన్ని ఉపరాష్ట్రపతికి వివరిస్తూ విజయవాడ నగర సాంస్కృతిక వైభవాన్ని ప్రోత్సహించటమే లక్ష్యంగా ఈఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 22 నుండి జరిగే ఈఉత్సవాల్లో బాగంగా గొల్లపూడిలో విజయవాడ ఎక్స్‌పో, పున్నమీఘాట్, తుమ్మలపల్లి కళాక్షేత్రం, ఘంటసాల సంగీత కళాశాల వేదికలపై సాంస్కృతిక ప్రదర్శనలు, పౌరాణిక నాటకాల ప్రదర్శనలు, ప్రఖ్యాత కళాకారులతో ప్రదర్శనలు ఏర్పాటు చేయటంతోపాటు కృష్ణానదీ తీరాన నిర్వహించనున్న లేజర్ షోలు ప్రజల్ని విశేషంగా ఆకట్టుకుంటాయన్నారు. విజయవాడలో తొలిసారి ప్రపంచస్థాయిలో ఏర్పాటు చేస్తున్న ఈకార్నివాల్ భారతదేశంలోనే అతిపెద్దకార్నివాల్‌గా నిలిచిపోతుందని ఉపరాష్ట్రపతికి వివరించి తప్పని సరిగా ఈఉత్సవ్‌కు రావాలని విజ్ఞప్తి చేసారు. ఉత్సవ్ విశేషాలు తెలుసుకున్న ఉపరాష్ట్రపతి ఈ ఉత్సవాలకు తప్పని సరిగా హాజరవుతానని హామీ ఇచ్చారు.

# యుద్ధ ప్రాతిపదికన రాజధాని నిర్మాణ పనులు

**విజయవాడ.సెప్టెంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతి నిర్మాణ పనులు సీఆర్డీఏ (క్రడా) ఆధ్వర్యంలో యుద్ధప్రాతిపదికన సాగుతున్నాయి.క్రడా వద్ద ఉన్న ల్యాండ్ బ్యాంక్ ను సమర్థంగా వినియోగించుకునేందుకు అన్ని విధాలా దృష్టి సారించింది. నిధుల సమీకరణతో పాటు నగరంలో ఆర్థిక కార్యకలాపాలు పుంజుకునేందుకు ఇది తోడ్పడుతుందని భావిస్తోంది. రాజధాని కోసం తొలి విడత సమీకరణలో 34,000 ఎకరాలను సీఆర్డీఏ తీసుకుంది. భవిష్యత్తు అవసరాల కోసం సీఆర్డీఏ తన వద్ద 5,020 ఎకరాల మిగులు భూములను ఉంచుకుంది. ఈ భూములను అమ్మగా వచ్చిన నిధులతో నిర్మాణ పనులను చేపట్టాలని ప్రణాళిక వేస్తున్నారు. భూముల వేలం కంటే అనువైన ప్రాంతాల్లో ప్రైవేటు భాగస్వామ్యంతో అభివృద్ధి చేసినట్లయితే అమరావతి అభివృద్ధికి ఊతం ఇచ్చినట్లు అవుతుందని ప్రభుత్వం తలస్తోంది. ఇందులో భాగంగా రాయపూడిలో 30.34 ఎకరాలు, పిచ్చుకలపాలెంలో 7.93 ఎకరాలు, మందడంలో 19.72 ఎకరాలు చొప్పున మొత్తం 58 ఎకరాలను తొలి విడతలో గుర్తించారు. అమరావతి నగరాన్ని అభివృద్ధి బాట పట్టించేందుకు ఈ భూములను మిశ్రమ అవసరాలకు వినియోగించుకోనుంది. ఇందులో నివాస, వాణిజ్య సముదాయాలు, కార్యాలయాల నిర్మాణం కోసం ప్రైవేటు వ్యక్తులు, సంస్థలకు అవకాశాన్ని కల్పించింది. దీని కోసం ఆసక్తి వ్యక్తీకరణకు ఆహ్వానించింది. వచ్చే నెల 3వ తేదీ వరకు బిడ్లు దాఖలు చేసుకునేందుకు అవకాశం కల్పించింది. భూమి సీఆర్డీఏ సమకూరుస్తుండగా ప్రాజెక్టుకు సంబంధించి ప్రణాళిక, డిజైన్, ఫైనాన్స్, నిర్మాణం, మార్కెటింగ్ అంతా ప్రైవేటు డెవలపర్లదే ఉండనుంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ప్రణాళికను రూపొందించి సమర్పించాల్సి ఉంటుంది. ఒప్పందం ప్రకారం ప్రాజెక్టుకు ఎంపికైన గుత్తేదారు నిర్మించి నిర్వహించాల్సి ఉంది. అనంతరం నిర్ణీత వాటాను సీఆర్డీఏ తీసుకోనుంది. ఇప్పటి వరకు పలు సంస్థలకు భూములు కేటాయించిన సీఆర్డీఏ ఇప్పుడు భూములను పెట్టుబడిగా పెట్టేందుకు ముందుకు వచ్చింది. రాజధాని నగరంలో మూడు చోట్ల స్థలాలను పరిశీలించి, వాటిని పీపీపీ విధానంలో అభివృద్ధి చేసేందుకు సీఆర్డీఏ తాజాగా ఆర్ఎఫ్‌పీ (రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్) పిలిచింది. మిశ్రమ అవసరాలకు ఈ భూములను వినియోగించనున్నారు. భవనంలో సీఆర్డీఏకు ఎక్కువ వాటాను ఇచ్చేందుకు ముందుకు వచ్చే వారికి భూమిని ఇవ్వనున్నారు. దీనివల్ల నగరంలో వివిధ రంగాలు శరవేగంగా అభివృద్ధి చెందే అవకాశంతో పాటు మౌలిక వసతులు సమకూరనున్నాయి. గుంటూరు ఇన్నర్ రింగ్‌రోడ్డు విస్తరణ పనుల టెండరును సీఆర్డీఏ రద్దు చేసింది. నగరంలో ట్రాఫిక్ ఒత్తిడిని తగ్గించేందుకు ఇన్నర్ రింగ్ రోడ్డు విస్తరణలో భాగంగా జేకేసీ కాలేజీ నుంచి పెద్ద పలకలూరు రోడ్డు వరకు మూడో దశ విస్తరణకు రూ.34.87 కోట్లతో సీఆర్డీఏ టెండర్లు పిలిచింది.



రాజధానిలో భవనాలు

# రాష్ట్రాన్ని వదలని వర్షాలు

## మరో మూడు రోజులు వానలు కురిసే అవకాశం

**విజయవాడ,సెప్టెంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీని వర్షాలు వదిలిపెట్టడం లేదు.తాజా వాతావరణ పరిస్థితులను బట్టి మరో మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.శనివారం ఎన్టీఆర్, కృష్ణా,ఉమ్మడి గోదావరి,ఉమ్మడి గుంటూరు, ప్రకాశం,నెల్లూరు జిల్లాల్లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసాయి,విజయవాడ నగర పరిసరాల్లో కుంభవృష్టి కురిసింది.దీంతో 65వ జాతీయ రహదారిపై భారీగా నీరు వచ్చి చేరింది.ఇక దక్షిణ కోస్తాంధ్ర, రాయలసీమ, ఉత్తర అంతర కర్ణాటక మీదుగా దక్షిణ మహారాష్ట్ర తీరం వరకు ద్రోణి విస్తరించి ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. దీని ప్రభావంతో రేపు కొన్నిచోట్ల ..భారీ వర్షాలు.. కురిసేందుకు అవకాశం ఉందన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఉరుములతో కూడిన వర్షాలు పడేటప్పుడు చెట్ల కింద నిలబడరాదని సూచించారు. ఆదివారం ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు.. కురిసే అవకాశం ఉందని తెలిపారు.అల్లూరి సీతారామరాజు, విశాఖ, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, నంద్యాల, అనంతపురం జిల్లాల్లో తేలికపాటి వర్షాలు.


**ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ**
లెనిన్ సెంటర్, గవర్నరుపేట, విజయవాడ-520002

**నోటీసు**

ఫైల్ నెం. ఎంబిఎస్/డిబిఆర్/పిఎల్ఎన్జి/552/2017/VJA-పార్ట్ (1)

ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి చట్టం, 2014లోని సెక్షన్ 39(1) ప్రకారం ప్రజలకు తెలియజేయబడుచున్నది ఏమనగా అమరావతి రాజధాని నగరానికి సుమారు 217 చ.కి.మీ. (అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్ ప్రాంతాన్ని మినహాయించి) విస్తీర్ణంలో డ్రాఫ్ట్ అర్బన్ డిజైన్ మరియు ఆర్కిటెక్చరల్ గైడ్‌లైన్స్ సిద్ధం చేయబడ్డాయి. ఇవి APCRDA చట్టం, 2014లోని సెక్షన్ 38(2-L)(3) ప్రకారం రూపొందించబడినవిగా నోటీపై చేయబడుతున్నాయి.

ఈ డ్రాఫ్ట్ గైడ్‌లైన్స్ మరియు వాటి వివరాలు http://www.crda.ap.gov.in వెబ్‌సైట్‌లో మరియు APCRDA కార్యాలయం, లెనిన్ సెంటర్, గవర్నర్‌పేట, విజయవాడ-520002నందు కార్యాలయ పనిదినములలో పరిశీలనకు అందుబాటులో ఉన్నాయి.

ఈ ప్రకటనపై ఎవరికైనా అభ్యంతరాలు, సూచనలు ఉంటే వారు వాటిని తప్పనిసరిగా లిఖితపూర్వకంగా కమిషనర్, APCRDA లెనిన్ సెంటర్, గవర్నర్‌పేట, విజయవాడ-520002కి పంపవలసి ఉంటుంది లేదా http://www.crda.ap.gov.in లో అప్‌లోడ్ చేయవచ్చును. ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండి 30 రోజులలోపు పంపవచ్చును.

ఇతర మార్గాల్లో పంపిన అభ్యంతరాలు, సూచనలు పరిగణనలోకి తీసుకొనబడవు. ఇ-మెయిల్ ద్వారా పంపినవి సైతం పరిగణించబడవు. అభ్యంతరం, సూచన పంపే వ్యక్తి తప్పనిసరిగా తన పేరు, చిరునామా, మొబైల్ నంబర్లు లేదా ల్యాండ్‌లైన్, ఫ్యాక్స్, ఇ-మెయిల్ వివరాలు ఇవ్వాలి. వివరాలు లేకపోతే ఆ అభ్యంతరాలు/ సూచనలు పరిగణించబడవు.

సం/- కమిషనర్, ఏ.పి.సి.ఆర్.డి.ఏ.


# మాకు గొప్ప ఉద్యోగులు కావాలి - అందుకే ఫీజులు పెంచాం: ట్రంప్

**వాషింగ్టన్, సెప్టెంబరు 20:** అమెరికాలో ఉద్యోగం చేద్దామని కలలు కంటున్న భారతీయుల నెత్తిన డొనాల్డ్ ట్రంప్ యంత్రాంగం మరో పిడుగు వేసింది. హెచ్-1బి వీసాల దరఖాస్తు రుసుమును లక్ష డాలర్లకు పెంచిన సంగతి తెలిసిందే. దీనిపై అధ్యక్షుడు ట్రంప్ స్పందించారు. అత్యంత నైపుణ్యం కలిగిన వ్యక్తులే తమ దేశానికి రావాలని కోరుకుంటున్నట్లు వ్యాఖ్యానించారు.

దేశ భద్రతను దృష్టిలో పెట్టుకొనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఈ చర్యను టెక్ పరిశ్రమ వ్యతిరేకించబోదని చెప్పారు. హెచ్-1బి వీసా దరఖాస్తులపై వార్షిక రుసుమును లక్ష డాలర్లుగా నిర్ణయిస్తూ కార్యనిర్వాహక ఉత్తర్వుపై ట్రంప్ సంతకం చేశారు. కొత్త హెచ్-1బి వీసా విధానం భారత్‌తోపాటు, చైనాపైనా తీవ్ర ప్రభావం చూపనుంది. ఈ నిర్ణయం సెప్టెంబరు 21 నుంచి అమల్లోకి వస్తుంది. 1990లో అత్యంత నైపుణ్యం కలిగిన విదేశీ నిపుణుల కోసం హెచ్-1బి వీసాను తీసుకొచ్చారు. యుఎస్‌లోని టెక్నాలజీ కంపెనీలు విదేశీ నిపుణుల కోసం ఇవి జారీ చేస్తాయి. హెచ్-1బి వీసాదారుల్లో ఇండియా 71 శాతం వాటా కలిగిఉండగా, చైనా 11.7 శాతం వాటా కలిగి ఉంది. వీటిని మూడు నుంచి ఆరేళ్ల మధ్య కాలానికి మంజూరు చేస్తారు. తాజాగా విధించిన ఫీజుతో తీవ్ర స్థాయిలో ఆర్థికభారం పడనుంది. తక్షణమే దీని ప్రభావం 60 వేల మంది భారతీయులపై పడనుంది. దాంతో వార్షిక భారం ఆరు బిలియన్ల డాలర్లు (రూ. 53 వేల కోట్లు)గా ఉండనుంది. అది పూర్తిస్థాయిలో చూసుకుంటే ఆ మొత్తం రూ. 1.8 లక్షల కోట్లకు చేరనుంది.

ఇక వ్యక్తిగతంగా చూసుకుంటే.. ఆ భారం మోయలేనంతగా ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అమెరికాలో ఒక మధ్యస్థాయి ఇంజినీర్ సంవత్సరానికి 1,20,000 డాలర్లు సంపాదిస్తే.. అందులో లక్ష డాలర్లు వీసా ఫీజు అంటే.. 80 శాతం అక్కడే పోతుంది. దీనివల్ల అత్యధిక స్థాయిలో వేతనం పొందేవారు మినహా మిగిలిన వారు యుఎస్ వలస వెళ్లడం పెనుభారమే అవుతుంది. చాలా సందర్భాల్లో కంపెనీలే ఈ వీసా చార్జీలను భరిస్తాయి.

ఈ పరిస్థితుల్లో కంపెనీలు విదేశీ ఉద్యోగులను విధుల్లోకి తీసుకొనేందుకు మొగ్గు చూపకపోవచ్చు. ఇక, అమెరికాలో మాస్టర్స్, పిహెచ్‌డి పూర్తి చేసిన తర్వాత హెచ్-1బి వీసాలకు మారే కమ్యూనిటీలో కూడా భారతీయులదే ఆధిపత్యం. ఇప్పుడు ఈ పిడుగు లాంటి వార్త వారి కెరీర్ అవకాశాలకు భారీగా గండి కొట్టనుంది.




# మురిగిపోతున్న కేంద్ర నిధులు..ఆగిపోతున్న గ్రామాల అభివృద్ధి

రాష్ట్రంలో బిసి రిజర్వేషన్లపై స్పష్టత వచ్చిన వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే సంకేతాలు ఉండటంతో అధికార యంత్రాంగం ముందస్తుగా అన్ని ఏర్పాట్లు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఓటర్ల జాబితాను గ్రామాలు, వార్డుల వారీగా సిద్ధం చేశారు. పోలింగ్ సిబ్బంది డాటాను సిద్ధం చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ఇటీవల కలెక్టర్లను ఆదేశించింది. జిల్లా, రెవిన్యూ డివిజన్, మండలం, పంచాయతీ, వార్డుల సంఖ్య ఆధారంగా వివరాలు ఉండాలని తెలపడంతో అందుకు సంబంధించిన వివరాలను కూడా అధికారులు వెల్లడించారు. రాష్ట్రంలో మొత్తం 566 ఎంపిపిలు, జడ్పీటీసీలు, 5773 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయని, వాటికి ఎన్నికలు జరుగుతాయని




ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో కంటే ఈసారి ఎంపీటీసీ స్థానాలు తగ్గాయి. రాష్ట్రంలో 71 గ్రామ అలాగే రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీలు, వార్డుల సంఖ్యను ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. మొత్తం గ్రామ పంచాయతీల సంఖ్య 12,778, వార్డుల సంఖ్య 1,12,694గా లెక్క తేల్చింది. గత ఎన్నికల నాటికి గ్రామ పంచాయతీలు 12,848 ఉన్నాయి. కొన్ని గ్రామ పంచాయతీలు, మండలాలు పుర పాలక, నగర పాలక సంస్థల్లో విలీనం కావడం వల్ల పంచాయతీల సంఖ్య తగ్గిందని అధికారులు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక ఇప్పటివరకు ఒక్కసారి మాత్రమే పంచాయతీ ఎన్నికలు 2019లో జరిగిన సంగతి తెలిసిందే.

**అమరవాది సంపత్ కుమార్**

స్థానిక ఎన్నికల్లో ఇప్పట్లో జరిగేలా కనిపించడం లేదు. స్థానిక ఎన్నికలకు సంబంధించి బిసిలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని కోరుతూ ఇందుకు సంబంధించి బిల్లును గవర్నర్ వద్దకు పంపినా ఇంత వరకు గవర్నర్ ఆమోదం తెలుపకపోవడంతో స్థానిక సంస్థల ఎన్నికలు మరింత జాప్యం జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో మందుగా జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలు నిర్వహించాలనే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. పంచాయతీలు జీహెచ్ఎంసీ, నగరపాలక సంస్థలు, మున్సిపాలిటీల్లో కలవడంతో ఎంపీటీసీ స్థానాలు తగ్గాయి. గత లెక్కల ప్రకారం ప్రస్తుతం 5,817 ఎంపీటీసీ స్థానాలు ఉండగా, 570ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాలున్నాయి. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల డైరెక్టర్ సృజన ఎంపీటీసీ డీలిమిటేషన్ షెడ్యూల్‌కు ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల సన్నద్ధతలో భాగంగా అవసరమయ్యే నోడల్ అధికారులను ఎంపికచేశారు. ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారనేది ఇంకా స్పష్టతరాకున్నా ఉన్నతాధికారుల ఆదేశం మేరకు అధికారులు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. రెండు విడతల ఎన్నికల నిర్వహణ కోసం సరిపడా ఉద్యోగులు, ఇతర అన్నిరకాల పనులను ఇదివరకే పూర్తిచేశారు. తాజాగా ఏ అధికారికి ఎలాంటి నిర్వహణ అప్పగించాలనేది నిర్ణయానికి వచ్చారు. ఎన్నికల సమయంలో వీరికి వివిధ రకాల బాధ్యతలు అప్పగించనున్నారు. ఒక్కొక్కరు ఒక్కోరకమైన పనులను పర్యవేక్షించాల్సి ఉంటుంది. ఈ మేరకు జాబితాకు కలెక్టర్ ఆమోదముద్ర వేశారు. జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)మోడల్ కోడ్అమలు. ఎన్నికల ఖర్చును పర్యవేక్షిస్తారు. జడ్పీ సీఈఓ జిల్లా అదనపు ఎన్నికల అధికారిగా వ్యవహరించనున్నారు. సామగ్రి పంపిణీ వ్యవహారం చూస్తారు. డీపీవో సరిపడా ఎన్నికల సిబ్బంది (మ్యాన్పవర్) కేటాయించేలా వ్యవహరిస్తారు. డీఎల్పీఓ బ్యాలెట్ బాక్సుల నిర్వహణ పరిశీలిస్తారు. జిల్లా రవాణా అధికారి ఎన్నికల సామగ్రి తరలించే వాహనాలను సమకూర్చుతారు. ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఎన్నికల సిబ్బందికి శిక్షణ ఇప్పిస్తారు. సహకార అధికారి ఎన్నికల ఖర్చుల వివరాలను పరిశీలిస్తారు.

యువజన, క్రీడల అధికారి పరిశీలకుల బాధ్యతలు చూస్తారు. జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బ్యాలెట్ పత్రాలు, పోస్టల్‌ఓట్ల వ్యవహారం పర్యవేక్షిస్తారు. పౌరసంబంధాల అధికారి మీడియా వ్యవహారాలు చూస్తారు. సంక్షేమాధికారి హెల్ప్ లైన్లో వచ్చే ఫిర్యాదులు, ఓటర్ల సమాచారం అందిస్తారు. ఇడిస్ట్రిక్ మేనేజర్, పంచాయతీ కార్యాలయ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ వెబ్ కాస్టింగ్, ఇతర వ్యవహారాల నిర్వహణ చూస్తారు. గవర్నర్




ఆమోదం పొందని 42శాతం బిసి రిజర్వేషన్లస్థానిక ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నప్పటి నుంచి ప్రభుత్వానికి అనేక సమస్యలు ఎదురవుతున్నాయి. స్థానిక ఎన్నికల్లో బిసిరిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూఅసెంబ్లీ సమావేశంలో తీర్మానం చేసి ఇందుకు సంబంధించిన బిల్లును గవర్నర్‌కు కూడా పంపింది. అయితే గవర్నర్ ఆ బిల్లుకు ఇంత వరకు ఆమోదం తెలుపలేదు. పెండింగ్ బిల్లులు చెల్లించకుండా ఎన్నికలు నిర్వహిస్తే అడ్డుకుంటామనే హెచ్చరికలు ఒక వైపు మరో అక్టోబర్ 30లోగా ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశాలు మరోవైపు ఉన్న నేపథ్యంలో ఎటూపాలుపోని సందిగ్ధంలో ప్రభుత్వం ఉంది. ఈనేపథ్యంలో స్థానిక ఎన్నికల నిర్వహణకు మరింత గడువు ఇవ్వాలని హైకోర్టును కోరేయోచనలో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం. ఒకవేళ గడువు ఇచ్చినాస్థానిక ఎన్నికలను ఎంత వరకు సజావుగా నిర్వహించగలమే ఆందోళనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. పోతే అడ్డుకుంటామన్న మాజీ సర్పంచ్‌ల హెచ్చరికలు మరో వైపు స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42శాతం కల్పించాలనే డిమాండ్ వస్తుండగా అక్టోబర్ 30లో స్థానిక ఎన్నికల నిర్వహించాలని వీటికి సంబంధించి ఏర్పాట్లకు నెలరోజులు సమయం ఇస్తున్నామన్న గడువు కూడా తీరడంతో ఏమిచేయాలో తెలియని పరిస్థితులు నెలకొన్నాయి. వీటిని పరిష్కరించపుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు రిజర్వేషన్ల పెంపు కోసం రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఆర్డినెన్స్‌పై ఇప్పటికే అడ్వకేట్ జనరల్‌తోపాటు పలువురు సీనియర్ న్యాయవాదులతో గవర్నర్ చర్చించినా కూడా ఇందుకు సంబంధించి తన సమ్మతిని తెలియచేయలేదు. రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు సెప్టెంబర్ 30లోగా గ్రామీణ స్థానికసంస్థల ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. మొదటి నెలరోజుల్లో రిజర్వేషన్లను ఖరారు చేయాలని, ఆ తర్వాతి 2 నెలల్లో ఎన్నికలు నిర్వహించాలని ఉన్నత న్యాయస్థానం స్పష్టంచేసింది. రిజర్వేషన్లు నెల రోజుల్లో ఖరారు చేయాలని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వానికి తెలిపింది. అంటే శుక్రవారం(జులై 25)లోగా రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్లు ఖరారు చేయాల్సి ఉన్నది. కానీ ఇప్పటివరకు స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లపై స్పష్టత రాలేదు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం ఈనెల 10న జరిగిన రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. దీనికి చట్టబద్ధత కల్పనకు పంచాయతీరాజ్ చట్టానికి సవరణలతో ఆర్డినెన్స్ తీసుకువచ్చి గవర్నర్‌కు పంపించగా, తాజాగా గవర్నర్‌ను ఆర్డినెన్స్ ముసాయిదాపై న్యాయసలహా కోసం కేంద్రానికి పంపించారు. అయితే ఆర్డినెన్స్ ఇప్పటివరకు గవర్నర్ ఆమోదం కానీ, కేంద్ర ప్రభుత్వ ఆమోదం కానీ లభించలేదు. ఇదిలా ఉండగా ఉన్న తలనొప్పులు చాలవన్నట్లుగా మహారాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి ఆదిలాబాద్‌లోని 14 కరమెరి మండలంలోని ముకద్దంగూడ, కోట, అంతాపూర్, పరందోలి, గౌరీ, బోలా పటార్, లెండిగూడ, ఏసాపూర్, ఇంద్రానగర్, పద్మావతి, పాల్సగూడ, నారాయణగూడ, మహారాజ్ గూడ, శంకర్‌లోధి అనే 14గ్రామాలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉండేవి. తెలంగాణ ఆవిర్భావం అనంతరం ఉమ్మడి ఆదిలాబాద్‌కిందకు వచ్చాయి. వాటిని మా రాష్ట్రంలో చేసుకుంటామని ప్రకటిచ డంతో ఆయా గ్రామాల్లో స్థానిక ఎన్నికలు జరుగుతాయా లేదా అనే సందిగ్ధం నెలకొంది. స్థానిక ఎన్నికల నిర్వహణపై హై కోర్టును మరింత గడువు కోరడం తప్ప మరో గత్యంతరం లేదనే వాదనలు వినిపిస్తున్నాయి. పంచాయతీరాజ్ చట్టం 2018 లోని సెక్షన్ 285 క్లాజ్ ఎ సవరించాలని ఇటీవల రాష్ట్ర కేబినెట్ నిర్ణ యం తీసుకున్న సంగతి తెలిసిందే. అయితే 285 క్లాజ్ ఎ సెక్షన్‌లో స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు 50 శాతానికి మించకుండా అమలవుతాయని ఉంది. అందులో 50శాతానికి మించకుండా అనే వాక్యాన్ని తొలగిస్తూ చట్టాన్ని సవరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసింది. ఈ ఆర్డినెన్స్ ముసాయిదాపై న్యాయసలహా కోసం తాజా గవర్నర్ కేంద్రానికి పంపిం చారు. అయితే గతంలో సుప్రీంకోర్టు సైతం 50శాతానికి మించి రిజర్వేషన్లు ఉండ కూడదంటూ ఇచ్చిన తీర్పును ఈ ఆర్డినెన్స్ ఉల్లంఘించినట్లు అవుతుందా? లేదా? అంటూ గవర్నర్ అనుమానం వ్యక్తం చేశారు. అందులో భాగంగా న్యాయ సలహా కోసం కేంద్ర హోంమంత్రిత్వ శాఖకు ఈ ఆర్డినెన్స్ పంపగా ఇంతవరకు అటు నుంచి కూడా ఎటు వంటి సమాచారం రాష్ట్రప్రత్వానికి అందలేదు. వాస్తవానికి గ్రామాల అభివృద్ధికి కేంద్రం ప్రభుత్వం వాటా కింద నెలకు రూ.339 కోట్లను, రాష్ట్ర ప్రభుత్వం తనవాటా కింద రూ.270 కోట్లను విడుదల చేయాల్సి ఉంది. అయితే సుమారు రెండుసంత్సరాలుగా రాష్ట్రప్రభుత్వం స్థానిక ఎన్నికలు నిర్వహించక పోవడంతో ఈ రెండు సంవత్సరాలకు గాను కేంద్రం నుంచి రావాల్సిన మొత్తం రూ.8136కోట్లు ఆగిపోయాయి. ఒకవేళ ఎన్నికలు నిర్వహించిన ఆ మొత్తాన్ని తిరిగి విడుదల చేసే అవకాశం లేదని అవి మురిగిపోయినట్లే అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా నెలకు రూ.270 కోట్లు (రూ.6480 కోట్లు)విడుదల చేయకపోవడంతో గ్రామాల్లో అభివృద్ధి ఎక్కడిక్కడే నిలిచిపోయింది. సర్పంచ్ కార్యాలయాల్లో చెత్తను ఎత్తిపోసే ట్రాక్టర్ల డీజిల్‌ఖర్చే కాకుండా ప్రస్తుత వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్‌పౌడర్‌ను కొనుగోలు చేసేందుకు కూడా నిధులులేని పరిస్థితి ఏర్పడింది. ●

---

# శాంతించినట్లేనా!

మణిపూర్

**ఎ.వి.వి ప్రసాద్**

కొన్ని గాయాలను కాలమే మాన్పుతుందంటారు. ఒక్కొక్కసారి అదే గాయం మరింత పెద్దది కావొచ్చు కూడా. మణిపూర్ గాయం మానినట్లే కనిపిస్తూ అప్పుడప్పుడు మళ్లీనొప్పి పెరుగుతోంది. అటువంటి పరిస్థితిలో ప్రధాని మోడీ గతవారం ( 13, సెప్టెంబరు) జరిపిన పర్యటన నిజంగా కొత్త శాంతి రేఖలు పరిచినట్లుగానే కనిపిస్తోంది. తెగల మధ్య ఘర్షణలతో దాదాపు రెడున్నరేళ్లుగా మణిపూర్ రగులుతోంది. కొండ ప్రాంతాల్లోని కుకీలు, లోయప్రాంతం లోని మెయితీల మధ్య రాజుకొన్న ఘర్షణలు రోజురోజుకు రాష్ట్రాన్ని తీవ్ర ఉద్రిక్త పరిస్థితిలోకి నెట్టివేయడంతో అక్కడ సాధారణ ప్రజలు నిలువనీడను సైతంకోల్పోయి వలసబాట పట్టవలసి వచ్చింది. ఈశాన్య రాష్ట్రాలైన అసోం, మిజోరం, మణిపూర్ మూడింటిలోను తరచుగా ఆందోళనకర పరిస్థితులేర్పడుతున్నా, మణిపూర్‌లో అది జాతుల సమస్య కావడంతో రాజకీయ అస్థిరత పెరిగిపోయి చివరికి గవర్నర్ పాలన దాకా వెళ్లింది. హింసాకాండలో మణించినవారు 300 పైనే. దాదాపు 70వేల మంది నిరాశ్రయులైనట్లు సమాచారం. మెయితీలకు రిజర్వేషన్లు కల్పించాలనే ప్రతిపాదనలకు, పలు కొండ ప్రాంతాలను రిజర్వుడు ఫారెస్ట్‌లుగా ప్రకటించడానికి వ్యతిరేకంగా 2023మే నెలలో కుకీలు ఆందోళనలు మొదలు పెట్టారు. అది తర్వాత ఉధృతమై హింసాకాండ తీవ్రస్థాయికి చేరింది. కొన్ని వేలమంది పునరావాస శిబిరాల్లో మగ్గవలసి వచ్చింది. గత శనివారం ప్రధాని ఆ శిబిరాల్లో కొన్నిసందర్శించి నిర్వాసితులకు ఏడువేల ఇళ్లు మంజూరు చేస్తామని చెప్పడంతో పాటు రాష్ట్రానికి రూ.3వేలకోట్ల ప్యాకేజీ ఇస్తున్నట్లు కూడా ప్రకటించారు. అంతేగాక మరో ఏడువేల కోట్ల రూపాయల అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు కూడా చేశారు. ఇది కూడా ఆ ప్రాంత వాసులకు పెద్ద ఉపశమనమే. మణిపూర్ సమస్యను కేంద్రం పట్టించుకోవడం లేదని విపక్షాలు తీవ్రవిమర్శలు చేస్తున్న సమయంలో ప్రధాని ఈపర్యటన జరిపి కొన్ని ఉపశమన చర్యలు తీసుకోవడం ఒక శుభ పరిణామమనే చెప్పాలి. ఇంఫాల్, చుర్‌చాంద్ పూర్ తదితర ప్రాంతాల్లో ప్రధాని పర్యటిస్తుండగా కుంభవృష్టి కురియడంతో చాలా అంతరాయం ఏర్పడినా, విశ్రమించకుండా ఆయన పునరావాస శిబిరాలకు వెళ్లడం ప్రజలకు ఎంతో ఊరట కలిగించింది. ప్రధాని రావాలనీ, తమకు దారి చూపాలనీ ఎన్నో నెలలనుంచి అక్కడి ప్రజలు నిరీక్షిస్తున్నారు. మెయితీల ఇంఫాల్‌లోను, కుకీల చుర్ చాంద్‌పూర్ లోను పర్యటించి ఉభయులను శాంతింపచేయడానికి ప్రధాని యధాశక్తి ప్రయత్నించారు. నిరాశ్రయులు, చిన్నారులు, కుటుంబాలను కోల్పోయిన బాధితులందరిని వరుసగా పరామర్శిస్తూ హోరు వానలో ఆయన జరిపిన పర్యటన విమర్శలు చేస్తున్న విపక్షాలకు కూడా ఆశ్చర్యం కలిగించింది.



ప్రధాని మోడీ

అయితే ప్రధాని పర్యటన తర్వాత అక్కడ పూర్తిగా శాంతియుత పరిస్థితులు ఏర్పడ్డాయా? అనే ప్రశ్నకు భిన్నమైన సమాధానాలే వినిపిస్తున్నాయి. కుకీల ఆగ్రహానికి, మెయితీలు జరిపిన దాడులకు అసలు కారణం అభివృద్ధి కార్యక్రమాలు కాదు. ఇంఫాల్ వ్యాలీలోని మెయితీలు, పర్వతప్రాంతాలలోని కుకీ, నాగ జాతీయుల మధ్య వనరులపై ఆధిపత్య పోరాటం గత రెండున్నరేళ్లుగానే కాదు, చాలా సంవత్సరాల నుండే సాగుతోంది. మెయితీలు రాష్ట్రంలో 53 శాతం ఉన్నావారికి ఎస్టీహోదా లేదు. అందువల్ల ఆ హోదా కోసంవారు సుదీర్ఘంగానే పోరాడుతున్నారు. ఇప్పటికే ఆహోదా ఉన్న కుకీలు, నాగాలు దానిని వ్యతిరేకిస్తున్నారు. మెయితీలకు ఎస్టీహోదా కల్పిస్తే భూమి హక్కులు, రిజర్వేషన్లు, ఉపాధి అవకాశాల్లో పోటీ పెరుగుతుందని వారి భయం. 202223 మధ్య మణిపూర్ ప్రభుత్వం' అక్రమ వలసలు, ఓపియం సాగు' అంశంపై కుకీ గ్రామాలను తొలగించే చర్యలు ఆరంభించడంతో పెద్ద ఎత్తున ఆందోళనలు చెలరేగాయి. తర్వాత 2023 మార్చిలో మణిపూర్ హైకోర్టు మెయితీ వర్గానికి ఎస్టీహోదా ఇవ్వాలని సిఫారసుచేయడం నిప్పును మరింత రగిలించింది. దానికి వ్యతిరేకంగా ఆ సంవత్సరం మే 3వ తేదీన 'ట్రైబల్ సాలిడారిటీ మార్చ్' పేరుతో కుకీలుభారీగా చేసిన ఆందోళనలు హింసాత్మకం కావడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. ఇళ్లు, చర్చిలు, ఆలయాలు కూడా ధ్వంసమయ్యాయి. అప్పటి బీరేన్ సింగ్ ప్రభుత్వం ఒకవర్గానికే మద్దతు ఇస్తున్నదనే ఆరోపణలు రావడం కూడా హింసాకాండ పెరగడానికి దారితీసింది. తెగల ఘర్షణలు అదుపు తప్పడం, రాష్ట్రప్రభుత్వంపై పక్షపాతం ఆరోపణలు, పరిపాలనా వ్యవస్థ స్తంభించడం, కేంద్ర భద్రతా బలగాలను ఎక్కడచూసినా మొహరించడం, రాజకీయంగా ప్రభుత్వం ప్రజలవిశ్వాసాన్ని కోల్పోవడంతో 2025ఫిబ్రవరి 13నుంచి రాష్ట్రపతి పాలనకూడా విధించవలసి వచ్చింది. అప్పటినుంచి హింసాకాండ చాలావరకు తగ్గినా ఇంకా అసలు సమస్యలు అలాగే ఉన్నాయి. కుకీలు, మెయితీలు ఆగ్రహంతో ఊగిపోతూనే ఉన్నారు. తమ ప్రాంతాన్ని కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటించి 'ప్రత్యేక పాలనా యంత్రాంగం' ఏర్పాటు చేయాలని కుకీ జో కౌన్సిల్‌ప్రధానంగా డిమాండ్ చేస్తోంది. మెయితీల ఎస్టీడిమాండ్ ఉండనే ఉంది. కొన్నివనరుల వాటాల డిమాండ్లు కూడా ఆ వర్గాలు చేస్తున్నాయి. తొలుత ఈ అంశాలకు వివాద రహితమైన పరిష్కారాలు లభించవలసి ఉంది. ఒక దశలో కుకీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వెళ్లడానికి కూడా భయపడ్డారంటే రాష్ట్రంలోఎలాంటి ఆందోళనకర వాతావరణం ఉన్నదో అర్థమవుతుంది. కుకీలు, మెయితీలు మళ్లీ కలిసిమెలిసి జీవించే పరిస్థితులు తొలుత ఏర్పడాలి. గతంలో అలాగే ఉండేవారు. కానీ రాజకీయ జోక్యం పెరిగి వర్గ విభేదాలు అధికమయ్యాయి. ఆ గాయం పూర్తిగా మానాలంటే మళ్లీ రాజకీయంగానే తగిన మందు వేయాలి. ప్రధాని ఈఅంశానికి ప్రాధాన్యత ఇచ్చి పరిష్కారం కనుగొంటే మణిపూర్‌లో తిరిగి పూర్తి శాంతి నెలకొని ఆయన అన్నట్లుగా భారత మాత కిరీటంలో నిజంగానే ఒక రత్నమవుతుంది. ●

---

# ఒంటరి అవుతున్న ఇజ్రాయెల్

ఇజ్రాయెల్

**గన్ని మోహన్**

పాలస్తీనాపై ఇజ్రాయెల్ కొనసాగిస్తున్న యుద్ధకాండ సుమారు రెండేళ్లు కావస్తున్నప్పటికీ ప్రపంచ దేశాల్లో మాత్రం ఒంటరి అవుతున్నట్లు కనిపిస్తోంది. పాలస్తీనాను స్వతంత్ర దేశంగా గుర్తించేందుకు అగ్రరాజ్యాలు సైతం ముందుకువస్తున్న తరుణంలో అమెరికా మిత్రదేశంగా ఉన్న ఇజ్రాయెల్ ఇప్పుడు ఒంటరి కాబోతోందన్నది స్పష్టంఅవుతోంది. ఎందుకంటే ఐక్యరాజ్యసమితి పరిధిలో ఉన్న195 దేశాల్లో దాదాపు 140కి పైగా దేశాలు పాలస్తీనాను స్వతంత్ర దేశంగా గుర్తించేందుకు సిద్ధంగా ఉన్నాయి. దౌత్యపరంగానే ఇప్పుడు ఇజ్రాయెల్‌పై ఒత్తిడి పెంచాలని, గతంలో దక్షిణాఫ్రికాపై విధించిన ఆంక్షలు, ఒత్తిళ్ల తరహాలోనే ఇజ్రాయెల్‌పై ఒత్తిడిని పెంచాలని ప్రపంచదేశాలు చూస్తున్నాయి. స్వదేశంలోనే రాజకీయ వేత్తలు ప్రధాని బెంజమిన్ నెతన్యాహు వైఖరిని ఎండగడుతున్నారు. అంతర్జాతీయంగా బహిష్కరణకు గురయ్యే విధంగా దేశాన్ని నడిపిస్తున్నారన్న ఆందోళనలు పెరిగాయి. ఇప్పుడు నెతన్యాహుపై అంతర్జాతీయ కోర్టు వారంటు కూడా పెండింగ్‌లో ఉంది. అయితే ఆయన నిర్భయంగా సంచరించే దేశాల సంఖ్య కూడా తగ్గుతూ వస్తోంది. ఇందుకు కారణం పాలస్తీనలో పెరిగిన ఆకలి చావులు, గడచిన రెండేళ్లలో 60వేలమందికిపైగా మరణాలు, లక్షలాది మంది నిరాశ్రయులు, మానవతా శిబిరాలపైనా ఇజ్రాయెల్ వంటి దాడులతో నెతన్యాహు పాలనపై విశ్వవ్యాప్తంగా నిరసన పెరుగుతోంది. ఐక్యరాజ్యసమితిలో బ్రిటన్, ఫ్రాన్స్, ఆస్ట్రేలియా, బెల్జియం, కెనడా, స్పెయిన్ ఇతర యూరోపియన్ దేశాలతోపాటు మరికొన్ని దేశాలు పాలస్తీనాను ఒక స్వతంత్ర దేశంగా గుర్తించాలని భావిస్తున్నాయి. ప్రత్యేకించి ఖతారన్‌లో హమాస్ నేతలపై ఇజ్రాయెల్ దాడులపట్ల గల్ఫ్‌దేశాలు కూడా ఆగ్రహంతో ఉన్నాయి. ఇజ్రాయెల్‌తో ఉన్న సంబంధాలను పునఃసమీక్షించాలని నిర్ణయించాయి. ఆకలి మంటలతో అల్లాడిపోతున్న గాజాస్ట్రిప్, వెస్ట్‌బ్యాంక్ వంటి ప్రాంతాలపై ఇప్పటికీ ఇజ్రాయెల్ దాడులు కొనసాగిస్తుండటాన్ని ప్రపంచ దేశాలు ససేమిరా అంగీకరించడంలేదు. ఇజ్రాయెల్‌ను దౌత్యపరంగా లొంగదీయాలన్న వ్యూహంతో బెల్జియం, ఫ్రాన్స్, స్పెయిన్ దేశాలు ఇప్పటికే ఆంక్షలు ప్రకటించాయి. ఆయుధ నిషేధాన్ని చట్టంగా మార్చేసాయి. గాజా యుద్ధ నేరాలతో లింకులున్నవారికి తమ దేశంలోప్రవేశం లేదని ప్రకటించాయి. అలాగే ఇజ్రాయెల్‌కు ఆయుధాలు తరలించుకువెళ్లే నౌకలు, విమానాలకు తమ ప్రాదేశిక ప్రాంతంపై నుంచి వెళ్లేందుకు బ్యాన్ విధించాయి. అలాగే నార్వే కూడా రెండు లక్షల కోట్లడాలర్ల సావరిన్ వెల్త్‌ఫండ్‌ను ఉపసంహరిస్తోంది. 23 కంపెనీల నుంచి ఆనిధులు వెనక్కితీసుకుంది. మరో పక్క ఐరోపాయూనియన్ అధ్యక్షురాలు ఉర్సులా వాండర్‌లేయన్‌కూడా గాజాలో జరిగిన సంఘటనలు కలచివేస్తున్నాయని, మనస్సాక్షి ఆమోదయోగ్యం కావని వెల్లడించారు. ఈయూ విదేశీ విధాన కర్త కయాక్లాస్‌కు లేఖలు కూడా రాసారు.



బెంజమిన్ నెతన్యాహు

ఇజ్రాయెల్‌తో ఉన్న సంబంధాలన్నింటినీ పూర్తిగా నిలిపివేసి కఠినచర్యలకు ఉపక్రమించాలని కోరారు. ఒకప్పుడు దక్షిణాఫ్రికాపై విధించిన ఆంక్షలు తరహాలోనే ఇజ్రాయెల్‌పై అమలుచేస్తే తప్ప దారికి రాదన్న వాదన ఐరోపా కూటమిలో బలంగా వినిపిస్తోంది. వర్ణ వివక్షను రూపుమాపేందుకు ఆనాడు దక్షిణాఫ్రికాలో ఆర్థిక, వాణిజ్య దౌత్యసంబంధాలతోపాటు సాంస్కృతిక క్రీడా పోటీలు కూడా బహిష్కరించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు యూరోవిజన్ పాటలపోటీపై ఈ ఆంక్షలు విధించాలని చూస్తోంది. ఇజ్రాయెల్ను అనుమతిస్తే పోటీనుంచి వైదొలుగుతామని ఐర్లాండ్, స్పెయిన్, నెదర్లాండ్స్, స్లోవేనియాలు కూడా సూచించాయి. దీనితో ఇజ్రాయెల్‌కు సాంస్కృతిపరమైన బంధాలు కూడా దూరం కానున్నాయి. మరోవైపు హాలివుడ్‌లో కూడా ఇజ్రాయెల్ పట్ల వ్యతిరేకత పెరుగుతోంది. మారణహోమం, వర్ణవివక్ష దిశగా నడుస్తోందని ఇజ్రాయెల్ చిత్రాలు బహిష్కరించాలన్న ఉద్యమం బయలుదేరింది. క్రీడల్లో కూడా ఇజ్రాయెల్ పాల్గొంటే తాము వెనక్కి తప్పుకుంటామన్న బలమైన డిమాండ్లు వస్తున్నాయి. పుల్టాడి ఎస్పానా సైక్లింగ్ రేసును నిరసనకారులు అడ్డుకున్నారు. దీనితో రద్దు చేసుకుని ఇజ్రాయెల్‌టీమ్ వెనక్కిపోయింది. ప్రస్తుతం ఇజ్రాయెల్ పరిస్థితిని చూస్తుంటే అమెరికా వత్తాసుతో యుద్ధం కొనసాగిస్తున్నా అస్తిత్వముప్పును ఎదుర్కొంటున్నదనే చెప్పాలి. గతంలో ఇజ్రాయెల్‌కు రాయబారులుగా పనిచేసినవారు కూడా ఇప్పుడు తమదేశం దౌత్యపరంగా బలహీనపడుతోందని అంగీకరించారు. కొందరైతే ఇజ్రాయెల్ ఆక్రమణలను సమర్థించలేమంటూ దౌత్యవిధుల నుంచి కూడా తప్పుకున్నారు. ప్రపంచంలో మెజార్టీ దేశాలు ఇజ్రాయెల్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నప్పటికీ అమెరికా మాత్రం పూర్తి అండదండలిస్తోంది. అయితే తమదేశంపై కఠిన చర్యలు అమలుకు సంఖ్యాపరంగా దేశాలు ముందుకుస్తున్నా ఆచరణలో తక్కువేనని శాంతి సంధానకర్త డేనియల్‌లెవీ అన్నారు. అయితే ఇజ్రాయెల్ ఒంటరికానున్నదన్న భావననుమాత్రం మార్చలేమని నెతన్యాహు దారితప్పుతున్నారని లెవీ వంటి శాంతికాముకులు చేసిన వ్యాఖ్యల్లో వాస్తవం లేకపోలేదు. అందుకు గాజాలో ఇప్పటికీ కొనసాగిస్తున్న మారణహోమమే. కేవలం 50 లక్షల జనాభాకు మించిలేని చిన్నదేశంపై ఇలాంటి మూకుమ్మడి దాడి చేసి అమాయక పౌరులను బలితీసుకుంటున్నదన్న భావనమెజార్టీ దేశాల్లో పాతుకుపోయింది. ఇప్పుడు ఇజ్రాయెల్ ప్రధాని ఈ భావన నుంచి ఎలా బయటపడగలరన్నదే అంతుబట్టని వ్యూహంగా ఉంది. సమితి భద్రతా మండలిలో అమెరికా వీటోచేయగలిగినా సంఖ్యాపరంగా సర్వప్రతినిధుల సభలో నెతన్యాహుకు నిరసన తప్పదు. ప్రత్యేకించి అమాయక పౌరులు బలవుతుండటాన్నే ఈ దేశాలు జీర్ణించుకోలేకుండా ఉన్నాయి. మెజార్టీ దేశాలు తీసుకున్న పాలస్తీనాకు స్వతంత్ర గుర్తింపును బెంజమిన్ నెతన్యాహు ఎలా అడ్డుకోగరన్నదే ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న. ●


---

# వంటగది నుంచి మూలధన మార్కెట్ల వరకు జిఎస్టీ 2.0



నవనీత్ సెహ్‌గల్

మోడీ ప్రభుత్వంలోని విస్తృతమైన పరోక్ష పన్నుల సంస్కరణ ప్రజల పట్ల బాధ్యతతో పాటు సమగ్ర అభివృద్ధిపై ఆదాయపు పన్నులో గణనీయమైన ఉపశమనాన్ని అందించిన తరువాత, మోడీ ప్రభుత్వం ఇప్పుడు జిఎస్టీ 2.0రూపంలో మరో ధైర్యవంతమైన ముందడుగు వేసింది. ఇది పరోక్ష పన్ను వ్యవస్థ ప్రారంభమైన తర్వాత జరిగిన అత్యంత సమగ్రమైన సంస్కరణగా నిలిచింది. ఏ ప్రజాస్వామ్య ప్రభుత్వంలోనైనా పన్నుల తగ్గింపు ప్రభుత్వ ఆదాయంపై ప్రత్యక్ష ప్రభావం చూపిస్తుంది. కాబట్టి రాజకీయ పరంగా, ఆర్థికపరంగా ప్రమాదంతో కూడుకున్న చర్యే అవుతుంది. అయితే, మొదట ప్రత్యక్ష పన్నుల్లో, తర్వాత పరోక్ష పన్నుల్లో రెండు ప్రధాన సంస్కరణలను స్వల్ప కాలంలో అమలు చేయడం ద్వారా, ప్రజల ప్రయోజనాలే తమ పరిపాలన విధానానికి ప్రధానమని ప్రభుత్వం స్పష్టంగా చాటింది. ఊహించినట్లుగానే, జిఎస్టీ 2.0 అనేది కేవలం రేట్ల మార్పిడి మాత్రమేనని, వినియోగదారుల ఖర్చులపై అసలైన ప్రభావం లేదని ఆరోపించేందుకు ప్రతిపక్ష నాయకులు ఈసంస్కరణను తక్కువచేసి చూపే ప్రయత్నంచేశారు. కానీ, మార్కెట్ ధోరణులు మాత్రంవేరుగా ఉన్నాయి. ఔషధ కంపెనీలు ఇప్పటికే ధరలు తగ్గిస్తున్నట్లు ప్రకటించాయి. బీమా సంస్థలు ప్రీమియం పాలసీలను తగ్గించి అందిస్తున్నాయి. అలాగే ఎఫ్ఎంసిజి బ్రాండ్లు కూడా ఎమ్ఆర్‌పిలను తగ్గించడం ప్రారంభించాయి. ప్రతిపక్షాల ఆరోపణలకు విరుద్ధంగా తాజా సంస్కరణ ప్రజల రోజువారీ జీవితాన్ని సులభతరం చేస్తుందనేందుకు రూపొందించిందని స్పష్టంగా వెల్లడవుతోంది. అలాగే, ఆదాయ లోటు ఉంటే, దానిని డిమాండ్ పెంపు, అభివృద్ధి రంగాల విస్తరణ ద్వారా భర్తీచేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఇంటి బడ్జెట్లపై జిఎస్టీ 2.0 ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. ఇప్పటివరకు 12-18 శాతం పన్ను విభాగంలో ఉన్న వస్తువులు ఇప్పుడు 5నుంచి0 శాతం పన్ను పరిధిలోకి వచ్చాయి. వంట గది నుంచి మెడికల్ షాపుల వరకు ఈ ఊరట స్పష్టంగా కనిపిస్తోంది. కేన్సర్, గుండె జబ్బులకు సంబంధించిన ప్రాణ రక్షకమందులు పూర్తిగా పన్ను మినహాయింపులోకి వచ్చాయి. ఆరోగ్య బీమా ప్రీమియంలపై ఇకపై పన్ను విధించడం ఉండదు. టెలివిజన్లు, ఎయిర్ కండిషనర్లు వంటి గృహోపకరణ వస్తువులు కూడా 28 శాతం పన్ను పరిధి నుంచి 18శాతానికి తగ్గించబడ్డాయి. ఈ చర్యలు ప్రజల జేబులో డబ్బు ఆదాచేయడం ద్వారా ఆర్థిక వృద్ధిని పెంచాలనే విశాల దృష్టిని చూపిస్తున్నాయి. ఆర్థిక నిపుణుల అభిప్రాయం ప్రకారం, పన్నులు తగ్గితే డిమాండ్ తప్పనిసరిగా పెరుగుతుంది. ఈ సంస్కరణ ఇప్పటికే మార్కెట్ వాతావరణాన్నిపునరుద్ధరిస్తోంది. వ్యాపారులు, తయారీదారులు కార్యకలాపాలు పెరుగుతు న్నాయని చెబుతున్నారు. రాబోయే పండుగ సీజన్ ముందు నుంచే వినియోగదారుల నమ్మకం తిరిగి పెరుగుతున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. అంటే జిఎస్టీ 2.0క్షేత్రస్థాయి నుంచి ఆర్థికవృద్ధిని ప్రోత్సహించడం అనే తన లక్ష్యాన్ని చేరుకుంటుందనే సూచన ఇది. జిఎస్టీ 2.0 కేవలం పన్ను రేట్ల గురించేకాదు, భారత యువతకు శక్తినిచ్చే నిర్మాణా త్మక సంస్కరణ. సులభమైన వర్తింపు, బీమా వంటి కీలక సేవలపై మినహాయింపులు, విద్యా సామగ్రిపై సున్నా పన్ను, యువ విద్యార్థులు, ప్రొఫెషన ల్స్‌కు కొనుగోలు శక్తినిపెంచి, అడ్డంకులను తగ్గిస్తాయి. డిజిటల్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్‌ను నడిపే తరం కోసం, ఈ సంస్కరణ ఆర్థిక ఉపశమనం, అవకాశాలను అందిస్తుంది. స్టార్టప్‌లు, ఎంఎస్ఎమ్ఈ (ఎమ్ఎస్ఎమ్ఇఎస్) జిఎస్టీ 2.0 సంస్కరణల వల్ల గణనీయంగా లాభపడను న్నాయి. తగ్గిన పన్ను భారం, సరళ మైన నిబంధనలు, సులభమైన రుణ ప్రవాహంతో చిన్నసంస్థలు నిబంధనలపై కాకుండా ఆవిష్కరణలపై దృష్టి పెట్టగలవు. ఈసంస్కరణ వ్యాపార అభివృద్ధికి అనుకూల




మైన వాతావరణాన్ని సృష్టిస్తుంది. యువ ఆవిష్కర్తలు తమ ఆలోచనలను వ్యాపారంగా మలచడాన్ని ప్రోత్సహిస్తుంది. మెరుగైన ఆర్థిక, ఆరోగ్య భద్రతను అందిస్తుంది. తాజా జీఎస్టీ సంస్కరణలు గృహావసరాలు, చిన్న వ్యాపారాలకు మాత్రమే కాదు, పెద్ద పరిశ్రమలు, పెట్టుబడిదారులకూ ఉపయోగపడుతుంది. సంక్లిష్టమైన వర్గీకరణ విధానాలు, ఇన్వాయిస్ మ్యాచింగ్‌ను సరళీకరించడంతో వ్యాపార వాతావరణం మరింత తేలికగా మారింది. దాంతో ప్రపంచ పెట్టుబడిదారులు ఈసంస్కరణ ను భారత ఆర్థిక స్థిరత్వా నికి బలమైన సంకేతంగా చూస్తు న్నారు. అనుకూలమైన పన్ను విధానంతో, భారత్ ఇప్పుడు కొత్త పెట్టుబడి, ఉద్యోగ సృష్టికి ఒక గ్లోబల్ నమూనాగా మారేందుకు సిద్ధమవుతోంది. ఏ ప్రభుత్వానికి అయినా ద్రవ్యోల్బణం ఒక ప్రధాన సవాలు. అవసరమైన వస్తువుల ను తక్కువ ధరలకు అందించడం ద్వారా జిఎస్టీ 2.0 నేరు గా ఇంటి బడ్జెట్‌పై ఒత్తిడి తగ్గిస్తోంది, పరోక్షంగా ద్రవ్యోల్బణాన్ని కూడా తగ్గిస్తుంది. ఈ సంస్కరణ ద్రవ్యోల్బణాన్ని 0.5 నుండి 1 శాతం వరకు తగ్గించగలదని అంతర్జాతీయ విశ్లేషకుల అంచనా. దీని ద్వారా స్థిరమైన అభివృద్ధికి బలమై పునాదులు పడతాయి. ఆర్థికనిపుణుల అంచనాప్రకారం జిఎస్టీ 2.0వల్ల రానున్న ఆర్థిక ఏడాదిలో భారత జీడీపీవృద్ధిలో 0.5నుంచి 1.2శాతం పాయింట్లు పెరుగుతుం దని అంచనా వేస్తున్నారు. వినియోగం ఆధారిత ప్రోత్సాహం ముఖ్యంగా ఆటోమొబైళ్లు, ఎఫ్ఎంసీజీ, ఎలక్ట్రానిక్స్ రంగాలకు లాభదాయకం అవుతుంది. జీఎస్టీసంస్కరణ ప్రకటన చేసిన వెంటనే సెన్సెక్స్ 300 పాయింట్లు పైకి పెరిగింది, నిఫ్టీ0.5శాతం లాభపడింది. ఆటోమొబైల్, వినియోగ వస్తువుల సంస్థల షేర్లు 4నుంచి 6శాతంవరకు పెరిగాయి. ఇది పెట్టుబడిదారుల బలమైన విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుంది. పన్ను తగ్గింపు కార ణంగా ప్రభుత్వ ఖజానాపై 48,000 కోట్లు భారం పడు తుందని ప్రభుత్వం అంగీకరించింది. అయితే, విధానకర్తలు, నిపుణులు.. ఈ లోటు రెండేళ్లలో పెరిగే వేగవంతమైన వినియోగం, ఆర్థిక కార్యకలాపాల కారణంగా సమం అవుతుందని భావిస్తున్నారు. ఆర్థికమంత్రి నిర్మల సీతారామన్ 56వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో చెప్పినట్లు ప్రజల ప్రయోజనార్థం తక్షణ నష్టాలను మేము భరించాల్సిన అవసరం ఉంటే, ఈ పెట్టుబడి భవిష్యత్తు ఆర్థికవ్యవస్థను మరింత బలపరుస్తుంది. జీఎస్టీ 2.0నాలుగు పన్నువర్గాలను రెండు ప్రధాన వర్గాలుగా సమీకరిస్తుంది. అవసరమైన వస్తువులకు 5శాతం (లేదా పన్నురహితం), సాధారణ వస్తు వులకు 18శాతం పన్నుఉంటాయి. అయితే విలాసవం తమైనవి, హానికరమైన ఉత్పత్తులకు 40 శాతం డిమెరిట్ పన్ను విధించనున్నారు. ఈ నిర్మాణాత్మక స్పష్టత పారదర్శ కతను బలోపేతం చేస్తుంది. వర్తింపును సులభతరం చేస్తుంది. ఆత్మనిర్భర్ దార్శనికతకు అనుగుణంగా ఉంటుంది. సాంకేతిక విషయాలకతీతంగా, జిఎస్టీ 2.0 ఒక స్పష్టమైన రాజకీయ సందేశాన్ని ఇస్తోంది. ఈ ప్రభుత్వం ప్రజలకు బాధ్య తాయుతంగా ఉంటుంది. చాలాదేశాలు పన్నులుపెంచుతున్న సమయంలో, భారత్‌మాత్రం వాటిని తగ్గించుకుంటూ ప్రజల సుసంపన్నతే జాతీయ అభివృద్ధిని నిజంగా నడిపేశక్తి అనే సంకేతం పంపుతోంది. జిఎస్టీ 2.0కేవలం పన్నురేట్ల పున ర్వ్యవస్థీకరణ మాత్రమే కాదు ఇది భారత ఆర్థిక చరిత్రలో ఒక మైలురాయి. గృహావసరాల ఖర్చులుతగ్గించడం, వ్యాపార చర్యలను సరళీక రించడం, పెట్టుబడిదారుల విశ్వాసాన్ని పెంచడం ద్వారా దీర్ఘకాలిక, సమగ్ర అభివృద్ధికి పునాది వేసింది. విమర్శకులు దీనిని పైపై మార్పుగా భావించవచ్చు, కానీ, వాస్తవాలు మరింతలోతైన సత్యాన్ని సూచిస్తున్నాయి. ఈ సంస్కరణ రోజువారీ జీవితాన్ని సులభతరంచేసి, ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుంది. అలాగే పన్నువిధానం సామా జిక ప్రగతికి ఒక సాధనమని నిరూపిస్తుంది. జిఎస్టీ 2.0 కేవలం ఆర్థిక సంస్కరణగానే కాదు, పౌరుల పట్ల ప్రభుత్వ బాధ్యత, బలమైన, సమగ్ర భారత నిర్మాణానికి ఇచ్చిన అంకిత భావానికి ప్రతీకగా కూడా గుర్తుండిపోతుంది. ●

**(రచయిత: ప్రసార భారతి ఛైర్మన్)**

# అమెరికా ఒత్తిడికి తలొగ్గిన ఐరోపా కూటమి

## రష్యాపై ఆంక్షలు విధించేందుకు సిద్ధమే

### యూరోపియన్ కమిషన్ చీఫ్ ఉర్సులా వాండర్‌లేయన్



**బ్రస్సెల్స్, సెప్టెంబరు 20:** అమెరికా నుంచి వచ్చిన తీవ్ర ఒత్తిడి నేపథ్యంలో రష్యాపై యూరోపియన్ యూనియన్ మరోసారి కఠిన చర్యలకు సిద్ధమైంది. రష్యా ఆర్థిక వ్యవస్థను లక్ష్యంగా చేసుకుని 19వ ఆంక్షల ప్యాకేజీని యూరోపియన్ కమిషన్ ప్రతిపాదించింది. రష్యా చమురు ఆలస్యం తర్వాత ఈ ప్రతిపాదనలను సభ్య దేశాల ఆమోదం కోసం పంపినట్లు కమిషన్ ప్రధాన ప్రతినిధి పౌలా పిన్హో శుక్రవారం బ్రస్సెల్స్‌లో ధ్రువీకరించారు. ఈ కొత్త ఆంక్షలు ప్రధానంగా రష్యా బ్యాంకులు, క్రిప్టో ఆస్తులు, ఇంధన దిగుమతులను లక్ష్యంగా చేసుకున్నట్లు యూరోపియన్ కమిషన్ చీఫ్ ఉర్సులా వాన్ డెర్ లేయెన్ తెలిపారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ఫోన్‌లో మాట్లాడిన అనంతరం ఆమె సోషల్ మీడియా వేదికగా ఈ విషయాన్ని ప్రకటించారు. వాస్తవానికి గత శుక్రవారమే ఈ ప్యాకేజీని ప్రవేశపెట్టాల్సి ఉన్నప్పటికీ, అమెరికాతో సంప్రదింపుల కారణంగా వారం పాటు వాయిదా పడింది. రష్యా నుంచి ఇంధన దిగుమతులను పూర్తిగా నిలిపివేసే ప్రక్రియను వేగవంతం చేయాలని కూడా ఈయూ భావిస్తోంది. ప్రస్తుతం 2028 జనవరి 1 నాటికి రష్యా శిలాజ ఇంధనాల దిగుమతులను పూర్తిగా ఆపేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే, దీన్ని మరింత ముందుకు జరపాలని యోచిస్తున్నారు. రష్యా ఆర్థిక మూలాలను దెబ్బతీయాలంటే యూరప్ దేశాలు రష్యా నుంచి ఇంధన కొనుగోళ్లను తక్షణమే నిలిపివేయాలని ట్రంప్ ఇటీవల పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ప్రస్తుతం యూరప్ గ్యాస్ అవసరాల్లో దాదాపు 19 శాతం టర్క్‌స్ట్రీమ్ పైప్‌లైన్, ఎల్ఎన్‌జీ దిగుమతుల ద్వారా రష్యా నుంచే వస్తోంది. కొత్త ఆంక్షలను దశలవారీగా అమలు చేసి, తమ దేశాల్లో ఇంధన ధరలు పెరగకుండా, కొరత ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకుంటామని ఈయూ అధికారులు చెబుతున్నారు. హంగేరీ, స్లొవేకియా వంటి దేశాలు ఇప్పటికీ రష్యా ఇంధనంపై అధికంగా ఆధారపడి ఉండటం ఈయూకి సవాలుగా మారింది. మరోవైపు, ఈయూ ప్రతిపాదించిన ఆంక్షలపై రష్యా తీవ్రంగా స్పందించింది. బ్రస్సెల్స్, వాషింగ్టన్ నుంచి వచ్చే బెదిరింపులు తమపై ఎలాంటి ప్రభావం చూపవని రష్యా విదేశాంగ శాఖ ప్రతినిధి మరియా జఖరోవా అన్నారు. రష్యా ఇంధనాన్ని వదులుకోవాలన్న ఈయూ నిర్ణయాన్ని ఆత్మహత్యాసదృశ్యమైన విధ్వంసంగా ఆమె అభివర్ణించారు. కాగా, ఈ 19వ ప్యాకేజీని త్వరగా ఆమోదించి, మరింత కఠినతరం చేయాలని ఉక్రెయిన్ విదేశాంగ తమంత్రి ఆండ్రీ సిబిహా కోరారు.



# హెచ్‌వన్ బి వీసాల్లో

## అమెజాన్‌కే అధికం

**వాషింగ్టన్, సెప్టెంబరు 20:** అమెరికాలో ఉద్యోగాలు ఆశిస్తున్న భారత ఐటీ నిపుణులకు, కంపెనీలకు ట్రంప్ ప్రభుత్వం భారీ షాక్ ఇచ్చింది. హెచ్1బీ వీసాలపై ఏకంగా లక్ష డాలర్ల (సుమారు రూ. 83 లక్షలు) వార్షిక ఫీజు విధిస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శుక్రవారం ఈ ఉత్తర్వులపై సంతకం చేశారు. ఈ కొత్త నిబంధన ఆదివారంనుంచే అమల్లోకి రానుందని, ఏడాది పాటు కొనసాగుతుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. హెచ్1బీ వీసా ప్రోగ్రామ్‌ను కొన్ని కంపెనీలు వ్యవస్థాగతంగా దుర్వినియోగం చేస్తున్నాయని, దీనివల్ల అమెరికన్ ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారని ట్రంప్ ప్రభుత్వం ఆరోపించింది. ఈ దుర్వినియోగాన్ని అరికట్టేందుకే ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు 'రెస్ట్రిక్షన్ ఆన్ ఎంట్రీ ఆఫ్ సెర్టెన్ నాన్‌ఇమ్మిగ్రెంట్ వర్కర్స్' పేరిట జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది. ఐటీ కంపెనీలు పెద్ద సంఖ్యలో విదేశీ ఉద్యోగులను నియమించుకుంటూ, అదే సమయంలో అమెరికన్లను ఉద్యోగాల నుంచి తొలగిస్తున్నాయని ప్రభుత్వం తీవ్ర ఆరోపణలు చేసింది. ఈ నిర్ణయం వెలువడిన కొద్ది రోజుల ముందే, 2025 సంవత్సరానికి గాను హెచ్1బీ వీసాలు పొందిన కంపెనీల జాబితాను యూఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ (యూఎస్‌సీఐఎస్) విడుదల చేసింది. ఈ జాబితా ప్రకారం, అమెజాన్ 10,044 వీసాలతో అగ్రస్థానంలో నిలవగా, భారత ఐటీ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) 5,505 వీసాలతో రెండో అతిపెద్ద లబ్ధిదారుగా నిలిచింది. హెచ్1బీ ఉద్యోగుల వల్ల కంపెనీలకు 36 శాతం వరకు ఖర్చు ఆదా అవుతుందని ఒక అధ్యయనాన్ని ఉటంకిస్తూ ప్రభుత్వం తెలిపింది. కొన్ని కంపెనీలు వేలల్లో వీసాలు పొందుతూ, అదే సమయంలో వందలాది మందిని పైగా స్థానిక ఉద్యోగులను తొలగించడాన్ని తన ఉత్తర్వుల్లో తీవ్రంగా విమర్శించింది. సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథ్స్ (స్టెమ్) రంగాల్లో ప్రత్యేక నైపుణ్యం కలిగిన విదేశీ నిపుణులను నియమించుకోవడానికి అమెరికన్ కంపెనీలకు హెచ్1బీ వీసా వీలు కల్పిస్తున్న విషయం తెలిసిందే. తాజా నిర్ణయంతో ఈ ప్రక్రియ అత్యంత ఖరీదైనదిగా మారనుంది.

# రోడ్‌షోలో బాలుడికి ప్రధాని మోడీ ప్రతినమస్కారం

## ఉత్సాహంగా కేరింతలు కొట్టిన బాలుడు



**భావ్‌నగర్, సెప్టెంబరు 20:** ప్రధాని నరేంద్ర మోడీ తనకు నమస్కారం చేసిన ఒక చిన్నారికి ప్రతినమస్కారం చేసి తన సంస్కారాన్ని చాటుకున్నారు. గుజరాత్ రాష్ట్రంలోని భావ్‌నగర్‌లో శనివారం ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రధాని నరేంద్రమోడీ శనివారం గుజరాత్‌లోని భావ్‌నగర్‌లో రోడ్ షో నిర్వహించారు. ఈ రోడ్‌షోకు జనం భారీ సంఖ్యలో హాజరయ్యారు. రోడ్డు పొడవునా జనం చేతులు ఊపుతూ ప్రధానికి స్వాగతం పలికారు. ప్రధాని వారికి అభివాదం చేస్తూ ముందుకు కదిలారు. ఈ సందర్భంగా ఒక ఆసక్తికరమైన ఘటన చోటుచేసుకుంది. ప్రధాని వాహనం తనను సమీపించగానే రోడ్డుపక్కన జనాల్లో ఉన్న ఓ బాలుడు ఆయనకు హుషారుగా నవ్వుతూ నమస్కారం చేశాడు. అది గమనించిన ప్రధాని మోడీ నవ్వుతూ ఆ బుడ్డోడికి తిరిగి నమస్కారం చేశారు. ప్రధాని వాహనం ముందుకు కదులుతుంటే ప్రధాని తలవెనుకకు తిప్పి మరీ ఆ చిన్నోడికి తిరిగి నమస్కరించడం కనిపించింది. ప్రధాని తిరిగి నమస్కరించడంతో ఆ బాలుడుకూడా ఉద్వేగభరితుడయ్యాడు. తనకు ప్రధాని మోడీ ప్రతినమస్కారం చేసిన విషయాన్ని ఆ బుడ్డోడు పట్టరాని సంతోషంతో తన తల్లికి చెప్పే ప్రయత్నం చేయడం వీడియోలో కనిపిస్తోంది. కానీ అతడి తల్లి మాత్రం అతడి సంతోషాన్ని గమనించలేక పోయింది. ఎందుకంటే ఆమె కూడా అప్పటికే సంతోషంగా ఎమోషనల్ ఊపుతూ ప్రధానికి స్వాగతం పలుకుతోంది. కుడివైపు మొబైల్ పట్టుకుని పట్టుకున్న ప్రధాని వీడియో తీస్తోంది. కింది వీడియోలో ఆ దృశ్యాలను మీరు కూడా చూడవచ్చు.

# మనకు ఒక బలహీనమైన ప్రధాని ఉన్నారు..

## హెచ్‌వన్‌బి వీసా ఫీజుల పెంపుపై రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 20:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ ప్రధాని నరేంద్ర మోదీ పై మరోసారి విమర్శలు గుప్పించారు. దేశం ఒక బలహీనమైన ప్రధానిని కలిగి ఉన్నదని విమర్శించారు. ఈ మేరకు తన సోషల్ మీడియా అకౌంట్ లో ఒక పోస్టు పెట్టారు.'ఐ రిపీట్, ఇండియా హాజ్ ఎ వీక్ పీఎం' అని ఆ పోస్టులో పేర్కొన్నారు. 2017లో కూడా హెచ్1బీ వీసా అంశాన్ని అప్పటి అమెరికా అధ్యక్షుడు దొనాల్డ్ ట్రంప్ ముందు ప్రధాని ప్రస్తావించకపోవడాన్ని రాహుల్ తప్పుపట్టారు. 'ఇండియా హాజ్ ఎ వీక్ పీఎం' అని అప్పట్లో పోస్టు పెట్టారు. తాజాగా హెచ్1బీ వీసాలకు ఒక లక్ష డాలర్‌ల (సుమారుగా రూ.88.80 లక్షలు) ఫీజు విధిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. దీనిపై కూడా ప్రధాని మోదీ మోనంగా ఉంటున్నారని రాహుల్‌గాంధీ విమర్శించారు. అంతేగాక 'ఐ రిపీట్, ఇండియా హాజ్ ఎ వీక్ పీఎం' అని పోస్టు పెట్టి, 2017లో 'ఇండియా హాజ్ ఎ వీక పీఎం' అని తాను పెట్టిన పోస్టును గుర్తుచేశారు. రాహుల్‌గాంధీతోపాటు ప్రతిపక్ష కాంగ్రెస్ నేతలు మనీశ్ తివారీ, పవన్ ఖేరా తదితరులు కూడా ట్రంప్ హెచ్1బీ వీసాల జారీకి లక్ష అమెరికన్ డాలర్ల ఫీజు విధించడంపై విమర్శలు గుప్పిస్తున్నారు. ట్రంప్ నిర్ణయంతో కోట్ల మంది భారత యువతకు నష్టం వాటిల్లనుందని చెప్పారు. అమెరికా ఒక క్రమపద్ధతిలో ఇండియాకు ఉచ్చు బిగిస్తోందని విమర్శించారు. పాకిస్థాన్‌తో కాల్పుల విమరణకు ఒప్పించామని చెప్పడం, భారత ఎగుమతులపై సుంకాలను 50 శాతానికి పెంచడం, ఇప్పుడు వీసాలపై రుసుములు విధించడం లాంటివన్నీ అమెరికా ప్లాన్డ్‌గా చేస్తోందని, దీనిపై భారత్ చడీచప్పుడు లేకుండా ఉంటోందని మండిపడ్డారు.

## రెండోప్రపంచ యుద్ధం కాలంనాటి బాంబు..

# రెండురోజుల కృషితో నిర్వీర్యం



**హాంగ్‌కాంగ్ సిటీ, సెప్టెంబరు 20:** హాంగ్‌కాంగ్‌లో రెండో ప్రపంచ యుద్ధం నాటి బాంబును గుర్తించారు. ఆ బాంబు సుమారు 450 కేజీల బరువు ఉన్నది. క్వారీ బేలో నిర్మాణ కార్మికులకు ఆ బాంబు దొరికింది. అయితే దాన్ని నిర్వీర్యం చేసేందుకు వేల మందిని అక్కడి నుంచి తరలించారు. రెండో ప్రపంచ యుద్ధానికి చెందిన ఆ బాంబును అమెరికా తయారు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. ఆ బాంబు సుమారు 1.5 మీటర్ల ఎత్తు ఉంటుంది. దాదాపు వెయ్యి పౌండ్ల బరువు అంటే సుమారు 450 కేజీల బరువు ఉందన్నమాట. అది రెండో ప్రపంచ యుద్ధం కాలం నాటి బాంబు అని నిర్ధారణ జరిగినట్లు పోలీసు ఆఫీసర్ ఆండీ చాన్ టిన్ చూ తెలిపారు. బాంబును నిర్వీర్యం చేయడంలో హై రిస్క్ ఉన్నందున వేల మందిని మరో ప్రాంతానికి తరలించినట్లు ఆయన చెప్పారు. సుమారు 1900 ఇండ్ల నుంచి ఆరు వేల మందిని తరలించారు. శుక్రవారం రాత్రి బాంబు డియాక్టివేషన్ మొదలైంది. శనివారం ఉదయం 11.30 నిమిషాలవరకు కొనసాగింది. ఈ ఆపరేషన్‌లో ఎవరూ గాయపడలేదు. హాంగ్‌కాంగ్‌లో రెండో ప్రపంచ యుద్ధం కాలం నాటి బాంబులు తరుచూ బయటపడుతూనే ఉన్నాయి. సెకండ్ వరల్డ్ వార్ సమయంలో హాంగ్ కాంగ్ సిటీని జపనీస్ దళాలు ఆక్రమించాయి. జపనీస్ మిలిటరీ, షిప్పింగ్ కోసం బేస్‌గా వాడుకున్నారు. జపనీస్ సైన్యాన్ని దెబ్బతీయాలన్న ఉద్దేశంతో అమెరికా, వాటి మిత్రదేశాలు హాంగ్‌కాంగ్‌పై బాంబులు జార విడిచాయి.

# ఢిల్లీ రోహిణిలో ఎన్‌కౌంటర్: ఇద్దరు హతం



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 20:** ఢిల్లీ పోలీసులకు, నోటోరియస్ గోగి గ్యాంగ్‌సభ్యులకు మధ్య శనివారంనాడు రోహిణిలోని బుద్ధ విహార్ ప్రాంతంలో ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. ముగ్గురు ముఠా సభ్యులను పోలీసులను అదుపులోకి తీసుకున్నారు. ముఠా సభ్యులు కారులో ఆయుధాలతో వెళ్తుండగా వారిని అడ్డుకోవడంతో పోలీసు వాహనాన్ని ఢీకొట్టి పారిపోయేందుకు ప్రయత్నించారు. కారును అక్కడే వదిలేసి పోలీసులపై కాల్పులు జరపడంతో పోలీస్ టీమ్ ఎదురుకాల్పులకు దిగింది. ఈ కాల్పుల్లో ఇద్దరు ముఠా సభ్యులు గాయపడ్డారు. పట్టుబడిన గోగి గ్యాంగ్ సభ్యులను లల్లూ, ఇర్ఫాన్‌గా గుర్తించారు. ప్రస్తుతం వీరిద్దరూ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, నితీష్ అనే మరో సభ్యుడు కూడా పట్టుబడ్డాడు. ఇద్దరు ముఠా సభ్యులు సమీప ప్రాంతంలోకి పారిపోగా ప్రస్తుతం వారి కోసం గాలిస్తున్నారు. పట్టుబడిన వారి నుంచి అధునాతన ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు.

# యూరప్ దేశాల విమానాశ్రయాలపై సైబర్ దాడులు

## విమానాల రాకపోకలకు తీవ్ర అంతరాయం



**హైదరాబాద్, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:** యూరోపియన్ యూనియన్‌లోని పలు దేశాలలో విమానాశ్రయాలపై సైబర్ నేరగాళ్లు విమానయాన సేవ లపై దాడులు చేయడంతో ఆయా దేశాల్లో విమానాల రాక పోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఇదే సమయంలో అనేక దేశాల్లో విమానాల రాక పోకలను రద్దు చేశారు. స్థానిక కాలమానం ప్రకారం శుక్రవారం రాత్రి (భారత కాలమానం ప్రకారం శనివారం ఉదయం) ఈ దాడులు జరిగినట్లు యూరోపి యన్ యూనియన్ దేశాల విమానయాన సంస్థలు చెబుతున్నాయి. ఈ దాడుల కారణంగా విమానాశ్రయాలలో చెక్ ఇన్, బోర్డింగ్ పాస్ సర్వీస్ ప్రొవైడర్లకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. దీంతో విమానాశ్రయాలలో కీలక విభాగాల్లో కీలక కంప్యూటర్లు మొరాయించాయి. విమానాశ్రయాలకు వచ్చిన ప్రయాణీకులు చెక్ ఇన్ ప్రాంతంలో గంటల తరబడి వేచి వుండాల్సిన పరిస్థితి ఏర్పడింది. సైబర్ దాడుల కారణంగా లండన్‌లోని హిత్రో విమానాశ్రయంతో పాటు బ్రస్సెల్స్ విమానాశ్రయం, బెర్లిన్‌లోని బ్రాండెన్‌బర్గ్ విమానాశ్రయం సహా పలు అంతర్జాతీయ విమానాశ్రయాలలో విమా నాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సైబర్ దాడుల కారణంగా విమానాశ్రయాలలో మాన్యువల్ పద్ధతిలో చెక్ ఇన్ చేయాల్సిన పరిస్థి తులు ఏర్పడ్డాయి. ఈ కారణంగా ప్రయాణీకులు గంటల తరబడి విమానాశ్రయాలలో వేచి వుండాల్సి వచ్చింది. దీంతో పాటు విమానాల రాకపోకల వివరాలను విమానాశ్రయంలోనే అడిగి తెలుసుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రయాణీకులను రెండు నుంచి నాలుగు గంటల ముందుగానే వి మానాశ్రయాలకు రావాలని అధికారులు ఆదేశించారు. దీంతో పాటు లండన్, బెర్లిన్ సహా పలు నగరాలలోని విమానాశ్రయాలలో అనేక విమానాల ను రద్దు చేశారు. కాగా ప్రపంచ వ్యాప్తంగా అనేక అనేక విమానయాన సంస్థలకు చెక్ ఇన్, బోర్డింగ్ పాస్ సర్వీస్ సేవలను అందించే కాలిన్స్ ఏరో స్పేస్ సంస్థ సైబర్ దాడుల విషయాన్ని ధృవీకరించింది. దీనివల్ల తమ సంస్థకు తీవ్ర నష్టం వాటిల్లిందని తెలిపింది. సైబర్ దాడుల వల్ల ఆగిపోయిన సేవలను కొంతమేర పునరుద్ధరించినా చాలా సేవలను పూర్తిస్థాయిలో తిరిగి అందించేందుకు ఒక రోజు సమయం పడుతుందని ఆ సంస్థ ప్రతినిధులు తెలిపారు.

# గల్ఫ్‌నాటోలో ఇతర అరబ్‌దేశాలు కూడా వస్తాయ్..

## పాక్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 20 :**పాకిస్థాన్, సౌదీ అరేబియా మధ్య కుదిరిన పరస్పర రక్షణ ఒప్పందంలో ఇతర అరబ్ దేశాలు కూడా చేరే అవకాశం లేకపోలేదని పాక్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ తెలిపారు. ఒక దేశంపై దాడి జరిగితే రెండు దేశాల మధ్య జరిగిన దాడిగా పరిగణించే పరస్పర రక్షణ ఒప్పందాన్ని పాకిస్థాన్, సౌదీ అరేబియాల మధ్య జరిగింది. ఒకరోజు పర్యటన నిమిత్తం బుధవారం సౌదీ అరేబియాను సందర్శించిన పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, సౌదీ యువరాజు మొహమ్మద్ బిన్ సల్మాన్ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఖతార్‌లో హమాస్ నాయకులపై ఇజ్రాయెల్ సైనిక దాడులు జరిపిన నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. పరస్పర రక్షణ ఒప్పందంలో మరిన్ని అరబ్ దేశాలు భాగస్వాములయ్యే అవకాశం ఉందని కచ్చితంగా చెప్పగలనని ఆసిఫ్ చెప్పారు. పాకిస్థాన్‌కు ముప్పు ఎక్కువగా ఉన్న కారణంగా ఇస్లామిక్ దేశాల మధ్య నాటో తరహా ఏర్పాటు ఉండాలని తాను మొదటినుంచి వాదిస్తున్నట్లు ఆసిఫ్ చెప్పారు. తమ ప్రాంతాన్ని, దేశాలను సమైక్యంగా పరిరక్షించుకోవలసిన ప్రాథమిక హక్కు ముస్లిం దేశాలకు, ముఖ్యంగా ముస్లిం ప్రజలకు ఉందని ఆయన తెలిపారు. ఇతర దేశాల ప్రవేశాన్ని అడ్డుకోవడం లేక మరే ఇతర దేశంతో పాకిస్థాన్ ఈ తరహా ఒప్పందం కుదుర్చుకోరాదన్న నిబంధన ఏదీ రెండు దేశాలు చేసుకున్న ఒప్పందంలో లేదని ఆయన స్పష్టం చేశారు. ఒప్పందం కింద పాకిస్థాన్ అణ్వస్త్రాలు కూడా సౌదీకి ఉపయోగపడతాయా అన్న ప్రశ్నకు తమకు ఉన్న సమస్త ఆయుధ సంపత్తి ఒప్పందం కింద సౌదీకి కూడా కచ్చితంగా అందుబాటులో ఉంటుందని ఆసిఫ్ వెల్లడించారు. తమ అణు స్థావరాలను తనిఖీ చేసుకోవచ్చని పాక్ మొదటి నుంచి ఆహ్వానిస్తోందని, తమ దేశం ఎన్నడూ ఏ తప్పు చేయలేదని ఆయన చెప్పారు. మీ రెండు దేశాలలో ఒక దేశంపై దాడి జరిగితే మరో దేశం స్పందిస్తుందా అన్న ప్రశ్నకు అందులో ఎటువంటి అనుమానం ఉండదని, తమలో ఎవరిపైన దాడి జరిగినా మరో దేశం స్పందిస్తుందని ఆయన స్పష్టం చేశారు.

# 2027లో బుల్లెట్ రైలు పరుగులు

## సూరత్-బిలిమొర సెక్షన్‌లో ప్రారంభం

### రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడి

**తముంబై, సెప్టెంబరు 20:** రైల్వే ప్రయాణికులకు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ శుభవార్త చెప్పారు. భారత్‌లో బుల్లెట్ రైలు 2027లో పరుగులు పెడుతుందని, తొలి దశలో సూరత్ -బిలిమొర సెక్షన్‌లో నడుపుతామని రైల్వే మంత్రి వెల్లడించారు. 2028నాటికి థాణె, 2029కి బాంద్రా కుర్లా సెక్షన్‌కు విస్తరిస్తామని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ముంబై -అహ్మదాబాద్ బుల్లెట్ ట్రెయిన్ ప్రాజెక్టు పనులను కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ శనివారం పరిశీలించారు. ఇందులో భాగంగా షిల్‌పట- ఘన్‌సోలి మధ్య 4.8 కి.మీ టన్నెల్ పనులను రైల్వే ఉన్నతాధికారులతో కలిసి కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ పరిశీలించారు. ముంబై సమీపంలోని ఘన్‌సోలి వద్ద మంత్రి మీడియాతో మాట్లాడుతూ భారతీయుల బుల్లెట్ రైలు కల త్వరలో తీరబోతున్నదన్నారు. మధ్యతరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకుని బుల్లెట్ రైళ్ల ప్రవేశపెడుతున్నట్లు అశ్వినీ వైష్ణవ్ వివరించారు. చార్జీలు సాధారణంగానే ఉంటా యని పేర్కొన్నారు. ప్రస్తుతం ముంబై- అహ్మ దాబాద్ మధ్య రైలు ప్రయాణం 9 గంటలు పడుతుండగా, బుల్లెట్ రైలు అందుబాటులోకి వస్తే 2.07 గం.లలో గమ్యస్థానం చేరుకోవచ్చని రైల్వే మంత్రి తెలిపారు. ముంబై- అహ్మదాబాద్ బుల్లెట్ ప్రాజెక్టు పనులు ముమ్మరంగా సాగు తున్నాయని, 2027నాటికి సూరత్- బిలిమొర సెక్షన్ల మధ్య తొలివిడతలో బుల్లెట్ రైలు నడుపుతామన్నారు. ఆ తర్వాత దశల వారీగా బుల్లెట్ రైలు ప్రాజెక్టును విస్తరిస్తామని అశ్వినీ వైష్ణవ్ వివరించారు. ఈ రైలుకు సంబంధించిన ప్రయాణికులకు రైలులోనే టికెట్ తీసుకునే సదుపాయం కల్పిస్తున్నామని రైల్వే మంత్రి చెప్పారు.

# సంక్షిప్తంగా..

## 60 రోజుల్లోగా సిరియన్లు వెళ్లాలి:అమెరికా



**వాషింగ్టన్, సెప్టెంబరు 20:**అక్రమ వలసదారులపై కఠినంగా వ్యవహరిస్తున్న అమెరికా సిరియన్లకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. సిరియా వలసదారులుకు కల్పిస్తున్న తాత్కాలిక రక్షణ హోదాను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. దీనికింద రక్షణ పొందుతున్న వారంతా 60 రోజుల్లోగా దేశం విడిచి వెళ్లిపోవాలని ఆదేశించింది. లేదంటే అరెస్టులు చేస్తామని హెచ్చరించింది. తాత్కాలిక రక్షణ హోదా (టిపిఎస్) కింద వేలాది సిరియన్లు అమెరికాలో నివసిస్తున్నారు. 2012 నుంచి దాదాపు 6 వేలకుపైగా సిరియా వలసదారులు ఈ రక్షణ పొందుతున్నట్లు అంచనా. ఈ క్రమంలో వారి బహిష్కరణపై అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. అక్కడ నెలకొన్న పరిస్థితులు వారిని తిరిగి స్వదేశానికి వెళ్లకుండా నిరోధించలేవని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ అధికార ప్రతినిధి ట్రిసియా మెక్లాఫ్లిన్ స్పష్టం చేశారు.

## జెకె ఎన్‌కౌంటర్..నలుగురిని గుర్తించిన బిఎస్‌ఎఫ్



**శ్రీనగర్, సెప్టెంబరు 20:** జమ్ముకశ్మీర్‌లో ఎదురు కాల్పులు కొనసాగుతున్నాయి. ఉధంపూర్‌లో జరుగుతోన్న ఎన్‌కౌంటర్‌లో నలుగురు ఉగ్రవాదులను భద్రతా బలగాలు చుట్టుముట్టినట్లు తెలుస్తోంది. ఈ ప్రాంతంలో ఉగ్రవాదుల కదలికలు ఉన్నట్లు నిఘా వర్గాల నుంచి సమాచారం రావడంతో ఆర్మీ, స్పెషల్ ఆపరేషన్ గ్రూప్, జమ్మూకశ్మీర్ పోలీసులు సంయుక్త ఆపరేషన్ చేపట్టాయి. ఉదంపూర్‌లోని దుడు బసంత్‌గఢ్ పర్వత ప్రాంతాల్లో భద్రతా బలగాలు గాలింపు చర్యలు చేపట్టగా అక్కడ ముగ్గురు, నలుగురు ఉగ్రవాదులు ఉన్నట్లు గుర్తించారు. వారిని చుట్టుముట్టి ఆపరేషన్ కొనసాగిస్తున్నారు. భద్రతా బలగాలను చూసిన ఉగ్రవాదులు కాల్పులు జరపగా ఓ ఆర్మీ జవాన్ గాయపడ్డారు. ఆయనను చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. ఉదంపూర్‌లో చిక్కిన ఉగ్రవాదులను జైషే మహ్మద్ ముఠాకు చెందినవారిగా భావిస్తున్నారు. ప్రస్తుతం ఇక్కడ ఆపరేషన్ కొనసాగుతోంది.

## దసరా సందర్భంగా మధ్యప్రదేశ్‌లో శూర్పణఖ దహనం



**ఇండోర్, సెప్టెంబరు 20:** దసరా పండుగను పురస్కరించుకుని దేశవ్యాప్తంగా రావణ దహనాలు నిర్వహించే సాంప్రదాయం అనుసరిస్తుంటే మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌కు చెందిన ఓ పురుష హక్కుల సంస్థ ఈసారి శూర్పణ దహన కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించింది. భర్తలను పొట్టనపెట్టుకున్న భార్యల తీరుకు నిరసనగా ఈ కార్యక్రమం ఏర్పాటుకు నిశ్చయించినట్టు పౌరుష్ అనే సంస్థ ప్రకటించింది. ఇటీవల హనీమూన్‌లో భర్తను హత్య చేసిన యువతి సోనమ్ రఘువంశీ, భర్తను చంపి డ్రమ్ములో పాతిపెట్టిన మీరట్ యువతి ముస్కాన్‌తో పాటు పలు మహిళా నిందితుల ఫొటోలను దిష్టిబొమ్మపై పెట్టి దహనం చేస్తామని సంస్థ అధ్యక్షుడు అశోక్ దశోరా పేర్కొన్నారు. దిష్టిబొమ్మ మధ్యలో సోనమ్ సూర్యవంశీ ఫొటో పెడతాం. ఆమె ఇండోర్‌కు చెడ్డ పేరు తెచ్చింది. ఆమెతోపాటు భర్తను పొట్టన పెట్టుకున్న ముస్కాన్, నికితా సింఘానియా వంటి మొత్తం 10 మంది మహిళల ఫొటోలు బొమ్మపై ఏర్పాటు చేస్తాం. ఈ సిగ్గుమాలిన చర్యలకు సంకేతాత్మక నిరసనగా దిష్టి బొమ్మ దహనానికి ప్లాన్ చేశామని ఆయన తెలిపారు.

## బేస్‌క్యాంప్‌లు మార్చివేస్తున్న పాక్ ఉగ్రసంస్థలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 20:** పాకిస్థాన్ ప్రేరేపిత జేషై మహమ్మద్, హిజ్‌బుల్ ముజాహిద్దిన్ ఉగ్రసంస్థలు తమ స్థావరాలను మార్చుకుంటున్నాయి. ఇన్నాళ్లూ పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉన్న ఆ సంస్థలు ఇప్పుడు తమ పర్మనెంట్ అడ్డాను ఖైబర్ ఫక్తున్‌క్వాకు మార్చుకుంటున్నట్లు తెలుస్తోంది. ఆపరేషన్ సింధూర్ అనంతరం ఈ పరిణామాలు చోటుచేసుకుంటున్నాయని భారతీయ రక్షణశాఖ వర్గాలు అనుమానిస్తున్నాయి. చాలా వ్యూహాత్మక రీతిలో ఈ ఉగ్రసంస్థలు తమ స్థావరాలను మార్చుకుంటున్నట్లు తెలుస్తోంది. భారతీయ దాడులకు పీవోకే అనువుగా ఉండడంతో ఆ సంస్థలు తమ స్థావరాలను మరో చోటుకు మారుస్తున్నాయి. ఖైబర్ ఫక్తునక్వా ప్రాంతం ఆఫ్ఘన్ బోర్డర్ సమీపంలో ఉన్న నేపథ్యంలో ఆ ప్రాంతాన్ని సురక్షితంగా భావిస్తున్నాయి.

# ఉద్యోగుల పిఎఫ్ బదలీ మరింత సులువు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 20:** ఎంప్లాయీ ప్రావిడెంట్‌ఫండ్‌కు సంబంధించి ఇపిఎఫ్ఒ నిబంధనల్ని సులభతరం చేస్తోంది. తాజాగా పీఎఫ్ బదిలీ ప్రక్రియను కూడా సులభతరంచేసింది. కొత్త మార్పులతో ఇప్పుడు పీఎఫ్ బదిలీపై ఉద్యోగులకు మరింత నియంత్రణ, పూర్తి పారదర్శకత లభిస్తుందని చెప్పొచ్చు. పీఎఫ్ ట్రాన్స్‌ఫర్‌కు అనెక్చర్ కె అత్యంత ముఖ్యమైన డాక్యుమెంట్. ఇప్పటి వరకు ఈ డాక్యుమెంట్ కోసం పీఎఫ్ కార్యాలయానికి వెళ్లాల్సి వచ్చేది. అదే కొత్త ఆఫీసుకు పంపించాల్సి వచ్చేది. ఉద్యోగులకు పెద్దగా దీని గురించి సమాచారం కూడా ఉండేది కాదు. అప్పుడు పీఎఫ్ బదిలీ ప్రక్రియలో ఆలస్యమైనా ఏమైనా సమస్యలు వచ్చినా తెలుసుకోవడం కూడా కష్టంగా మారేది. ఇప్పుడు ఇక్కడ భారీ ఊరట లభించింది. ఈ అనెక్జర్ అనే డాక్యుమెంట్ డిజిటల్ కాపీని ఉద్యోగుల పీఎఫ్ పోర్టల్‌లో డౌన్‌లోడ్ చేసుకునేందుకు అవకాశం కల్పించింది. దీంతో ఉద్యోగులు తమ పీఎఫ్ ట్రాన్స్‌ఫర్ స్టేటస్‌ను కూడా ఎప్పుడైనా ఎక్కడినుంచైనా ట్రాక్ చేసుకోవచ్చు. ఇక్కడ పూర్తి పారదర్శకత ఉంటుందని తెలుసుకోవచ్చు. అప్పుడు ప్రాసెస్‌లో ఎక్కడ ఆలస్యం అవుతుందో తెలుసుకోవచ్చు. మీరు డౌన్‌లోడ్ చేసుకున్న డాక్యుమెంట్‌లో పీఎఫ్ బ్యాలెన్స్, ఉద్యోగ కాలం, ఇతర ఉద్యోగ వివరాలు అన్నీ సరిగ్గా ఉన్నాయో లేదో చెక్ చేసుకోవచ్చు. ఈ పత్రాన్ని డిజిటల్ రూపంలో శాశ్వతంగా భద్రపర్చుకోవచ్చు. భవిష్యత్తులో మీకు ఈపీఎస్ బెనిఫిట్స్ లెక్కించేందుకు కూడా ఉపయోగపడుతుంది. తరచుగా ఉద్యోగాలు మారేవారికి ఈ మార్పు మేలు చేస్తుంది. పీఎఫ్ ట్రాన్స్‌ఫర్‌లో ఆలస్యం నేపథ్యంలో చాలా అకౌంట్లు ఇనాక్టివ్‌గా మారేవి. అప్పుడు డబ్బులు విత్‌డ్రా చేసుకోవడం కూడా కష్టంగా ఉండేది. ఇప్పుడు ఈ సమస్యలు అన్నింటికీ పరిష్కారం లభించిందని చెప్పొచ్చు.

# సిఎం అభ్యర్థిని ప్రకటించకుంటే ఎన్నికల బరిలోకి రాలేం

## ఆర్జేడి చీఫ్ తేజస్వి యాదవ్

**పాట్నా, సెప్టెంబరు 20:** బీహార్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ, ఇండియా కూటమిలో ముఖ్యమంత్రి అభ్యర్థిపై చర్చ మొదలైంది. సీఎం అభ్యర్థిని ప్రకటించకుండా ఎన్నికల బరిలోకి దిగే ప్రసక్తే లేదని ఆర్జేడీ నేత, మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి ముఖం లేకుండా కూటమి ఎన్నికల్లో ఎలా పోటీ చేస్తుంది మేమేమైనా ముఖాలు లేని బీజేపీ వాళ్లమా అని తేజస్వి ప్రశ్నించారు. ఒక స్పష్టమైన నాయకత్వం లేకుండా ప్రజల ముందుకు వెళ్లలేమని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ఆయన, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేపట్టిన ఓటర్ అధికార్ యాత్రను రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కొనసాగిస్తున్నారు.

# లాటరీ సొమ్ము రూ.కోటి వేదికపైనే విరాళం ఇచ్చిన మహిళ

**వర్జీనియా, సెప్టెంబరు 20:** అమెరికాలోని వర్జీనియాకు చెందిన ఓ మహిళను అదృష్టం వరించింది. లాటరీలో 1.5లక్షల డాలర్లు (రూ.1.3 కోట్లకు పైనే) గెలుచుకుంది. ఆ సొమ్ము అందుకున్న తర్వాత అదే వేదికపై ఆ మహిళ చేసిన పనికి అక్కడ ఉన్నవారంతా జేజేలు కొట్టారు. ఆమె దాతృత్వాన్ని మెచ్చుకున్నారు. లాటరీలో గెలుచుకున్న మొత్తాన్ని అక్కడికక్కడే విరాళంగా ఇచ్చేసింది. వివరాల్లోకి వెళితే వర్జీనియాకు చెందిన క్యారీ ఎడ్వర్డ్స్ కు ఇటీవల పవర్ బాల్ ప్రైజ్ తగిలింది. లక్షన్నర డాలర్లు గెలుచుకున్న ఎడ్వర్డ్స్ ఎంతో సంతోషించింది. అయితే, కేవలం అదృష్టం కలిసి వచ్చి చేతికందిన సొమ్మును తన స్వార్థం కోసం ఉపయోగించుకోవడం సబబు కాదని భావించింది. తను గెలుచుకున్న డబ్బు నలుగురికీ ఉపయోగపడాలని భావించినట్లు క్యారీ ఎడ్వర్డ్స్ తెలిపింది. దీంతో లాటరీ సొమ్ము మొత్తాన్ని మూడు ఎన్జీవోలకు సమానంగా పంచేసింది.

# దేవాదాయ శాఖ రాంబాబుకు షోకాజ్ నోటీసులు

**- విధి నిర్వహణలో అలసత్వంపై కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆగ్రహం**

**విజయవాడ,సెప్టెంబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** అత్యంత ప్రతిష్టాత్మక విజయవాడలోని శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో జరిగే దసరా మహోత్సవాల ఏర్పాట్ల పర్యవేక్షణలో విఫలమైనందుకు దేవాదాయ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాంబాబుపై జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆగ్రహం వ్యక్తం చేశారు. కలెక్టర్ వారి కార్యాలయం ద్వారా షోకాజ్ నోటీసులు జారీచేశారు. వీఎంసీకి సమీపంలోని కేశఖండన ప్రాంతంలో తెల్లని వస్త్రంతో సీలింగ్ వేయాలని.. అదేవిధంగా హోల్డింగ్ ఏరియా కంపార్ట్‌మెంట్ ఎత్తును ఆరు అడుగుల వరకు పెంచాలని గతంలో కలెక్టర్ జి.లక్ష్మీశ అధికారులకు ఆదేశాలిచ్చారు. అయితే మహోత్సవాలకు సంబంధించి నిరంతర పర్యవేక్షణలో భాగంగా కలెక్టర్ లక్ష్మీశ శుక్రవారం క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించిన సమయంలో గతంలో ఇచ్చిన స్పష్టమైన సూచనలు పాటించడంలో ఎండోమెంట్ విభాగం డౌన్ హిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాంబాబు విఫలమైనట్లు గుర్తించారు. ఇది జిల్లా పరిపాలనకు విఘాతం కలిగిస్తోందంటూ షోకాజ్‌నోటీసు జారీచేశారు. రెండు రోజుల్లోపు లిఖిత పూర్వక వివరణ సమర్పించాలని, విధి నిర్వహణలో అలసత్వానికి చర్యలు ఎందుకు తీసుకోకూడదో తెలియజేయాలని ఆదేశించారు. నిర్ణీత సమయంలోపు వివరణ అందకపోతే, అందుబాటులో ఉన్న రికార్డుల ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ జి.లక్ష్మీశ స్పష్టం చేశారు.

# త్వరలోనే వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల భర్తీకి ప్రణాళిక

**- మంత్రి అచ్చెన్నాయుడు**



**విజయవాడ సెప్టెంబర్ 20, ప్రభాతవార్తప్రతినిధి:** వైసీపీ పాలనలో ఐదు సంవత్సరాల పాటు పశుసంవర్ధక శాఖకు తాళాలు వేసి పశువైద్యుల నియామక భర్తీకి సంబంధించి ఒక్క పోస్టు కూడా భర్తీ చేయలేదని, పాడి రైతులు, పశువుల సంరక్షణ పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెనాన్నయుడు దుయ్యబట్టారు. సీఎం చంద్రబాబు చొరవతో పశువైద్యుల నియామక భర్తీకై నోటిఫికేషన్ ఇచ్చి 2017 సంవత్సరంలో 303, 2018లో మరొక నోటిఫికేషన్ ఇచ్చి 223 వెటర్నరీ డాక్టర్స్ పోస్టులు బర్తీ చేశామని తెలిపారు. 2024 ఎన్నికల అనంతరం రాష్ట్రంలో ఎన్ని పోస్టులు ఖాళీ ఉన్నాయి, ఎలా రిక్రూట్ చేయాలనేది ఆర్థిక శాఖకు నివేదిక అందచేశామని, ఆదేశాలు రాగానే ఖాళీగా ఉన్నటువంటి పశువైద్య డాక్టర్ల పోస్టులకు నోటీఫేకషన్ ఇచ్చి భర్తీ చేస్తామన్నారు. అప్పటివరకు రాష్ట్రంలో పశువైద్యానికి ఇబ్బందులు ఎదుర్కొకూడదని ప్రత్యాహ్నాయంగా గ్రామస్థాయిలో దాదాపుగా 6137 మంది వెటర్నరీ అసిస్టెంట్స్ చే వైద్యసేవలు అందచేస్తు న్నామని తెలిపారు. రాష్ట్రంలో పశువైద్యుడు లేడనే మాట రాకుండా, పశు వైద్యానికి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లను చేశామని, ప్రస్తుతానికైతే ఏ సమస్య లేకుండా చర్యలు చేపట్టామని తెలియజేశారు. పశు సంవర్ధక సహా యకులు గ్రామస్థాయిలో రైతు సేవా కేంద్రాల్లో చురుగ్గా పనిచేస్తున్నారని, అందుబాటులో ఉన్న పశువైద్యుల సాంకేతిక మద్దతుతో సేవలు అందిస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ ల 293 ఖాళీలు భర్తీ చేసేందుకు 258 పోస్టులను నిర్ధారించి ఆర్థిక శాఖకు ప్రతిపాదించడం జరిగిందని మంత్రి అచ్చెన్న తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని 24.84 కోట్లతో ప్రతిపాదనలు సత్వరమే చేపట్టాలని ఆర్థిక శాఖకు తెలియజేశామని, ఆదేశాలు రాగానే రిక్రూట్మెంట్ చేస్తామని అన్నారు. అదేవిధంగా తిరుపతిలోని వెంకటేశ్వర పశువైద్యశాలలో అండర్ గ్రాడ్యుయేషన్ , పీజీ, పిహెచ్డి విద్యార్థులకు అందచేసే స్టైఫండ్ చివరిసారిగా 2013 వ సంవత్సరంలో పెంచడం జరిగిందని, పది సంవత్సరాల తర్వాత కూటమి ప్రభుత్వంలోనే ఇటీవలే ఈ మూడు విద్యా ర్థులకు స్టైఫండ్ కూడా పెంచడం జరిగిం దన్నారు. ప్రస్తుతం యూజీ విద్యార్థులకు 7000 నుంచి 10,500 ,పీజీ వాళ్లకు 90 00 నుండి 13, 500, పీ హెచ్డీ వాళ్లకి 10, 000 నుండి 15,000 రూపాయలకు పెంచి వారి చదువుకి ఇబ్బంది లేకుండా చేశామని తెలిపారు.రాష్ట్రంలో కొన్ని పశువైద్యశాలలు మరమ్మత్తులకు గురయ్యాయని, కొన్ని చోట్ల ప్రైవేట్ బిల్డిం గులలో హాస్పిటల్స్ నిర్వహిస్తున్నా రన్న విషయం తన దృష్టికి వచ్చిందని మంత్రి అచ్చెన్న తెలిపారు. ఆధునీకరణ చేయాల్సిన పశు హాస్పిటల్స్ ఎన్నో గుర్తించి, 434 పశు హాస్పిటల్స్‌కి భవనాలు అవసరమని ఇందుకు ఆర్ ఐ డీఎఫ్ కింద, నాబార్డ్ కి ప్రతిపాదనలు పంపించామని, త్వరితగతిన అనుమతులు పొంది పనులు పూర్తిచేస్తామని తెలిపారు. కొవ్వూరు నియోజకవర్గంలోని తాళ్లపూడి మండ లంలో పశువులు వింత వ్యాధితో చనిపోతు న్నాయన్న సమాచారం తెలిసిన వెంటనే అప్ర మత్తమై అధికార యంత్రాంగంతో మాట్లాడామని, 7 పశువులు చనిపోయాయన్నారు.

# తిరుమల సమాచారం


## భక్తుల మధ్య భగవంతుని బ్రహ్మోత్సవాలు!

**- 23న అంకురార్పణ - 24నుండి అక్టోబర్ 2వరకు మాడవీధుల్లో వాహనసేవలు - తొలిరోజునే ముఖ్యమంత్రి పట్టువస్త్రాలు**



**తిరుమల,సెప్టెంబర్ 20ప్రభాత వార్తప్రతి నిధి:** కలియుగదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను భక్తుల మధ్య ఆలయ మాఢవీధుల్లో నిర్వహించేలా తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. మరో మూడురోజుల్లో సాలకట్ల ఉత్సవాల వాహనసేవలకు 23వతేదీ మంగళవారం సాయంత్రం అంకురార్పణతో శ్రీకారంపడనుంది. 24వతేదీ నుండి అక్టోబర్ 2వరకు మలయప్పస్వామి వాహనసేవలు రోజుకు రెండు వాహనాలు ఊరేగనున్నాయి.శనివారం కూడా తిరుమలలో అనేకచోట్ల బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు, అలంకరణలు, భక్తులకు సకల సౌకర్యాల కల్పన పనులు జోరుగా సాగుతున్నాయి. ఈ తొమ్మిదిరోజులు అశేషసంఖ్యలో భక్తులు కూడా తిరుమలలోనే వుండి వాహనసేవల్లో పాల్గొంటూ ముక్తికోసం తపిస్తుంటారు.తమిళభక్తులకు అత్యంత పవిత్రమైన పెరటాసి మాసం కావడం, దసరా సెలవులు కలసి రావడంతో పెద్దసంఖ్యలో భక్తులు విచ్చేసే అవకాశముంది. బ్రహ్మోత్సవాల సమయంలో ప్రత్యేక దర్శనాలు వృద్ధులు, దివ్యాంగులు,చంటిపిల్లల తల్లిదండ్రులకు దర్శనాలు రద్దుచేశారు. సామాన్యభక్తులకు ఎక్కువగా దర్శనసమయం కల్పించేందుకు ఆ తొమ్మిదిరోజులు బ్రేక్ దర్శనాలు రద్దుచేశారు. బ్రహ్మోత్సవాలు ఆరంభమయ్యే తొలిరోజు 24వతేదీ బుధవారం సాయంత్రం ధ్వజారోహణంరోజునే ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులు తిరుమలకు చేరుకుంటారు. ఆరోజు సాయంత్రం రాష్ట్రప్రభుత్వం తరపున వెంకన్నకు పట్టువస్త్రాలు సమర్పిస్తారు. రాత్రి పెద్దశేషవాహన సేవలో పాల్గొంటారు. బ్రహ్మోత్సవాల్లో పూర్తిగా రోజుకు 25వేల టైమ్‌స్లాట్ టోకెన్లు ఆఫ్‌లైన్‌లో జారీచేసేలా చూడటంతోబాటు సర్వదర్శనం మాత్రమే ఉంటుంది.

## వెంకన్నసేవలో విద్యాధీశతీర్థస్వామి



**తిరుమల,సెప్టెంబర్ 20ప్రభాత వార్తప్రతి నిధి:** ఉడిపి పాలిమర్‌మఠం పీఠాధిపతి విద్యాదీశతీర్థస్వామి శనివారం ఉదయం తిరుమలకు చేరుకుని శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఆలయం వద్దకు విచ్చేసిన స్వామికి శిష్యులకు ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పోటుపేష్కార్ శ్రీనివాసులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. తొలుత ధ్వజస్తంభానికి నమస్కరించిన విద్యాదీశతీర్థస్వామి ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. ఆశీస్సులందుకున్నారు. ఆలయ డిప్యూటీ ఇఒ తీర్థప్రసాదాలు అందజేశారు.

## టిటిడికి విద్యుత్ ద్విచక్రవాహనం విరాళం



**తిరుమల,సెప్టెంబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** దేవునిపై భక్తివిశ్వాసాలుతో ఓ దాత 1.10లక్షలు రూపాయలు విలువైన విద్యుత్ ద్విచక్రవాహనాన్ని విరాళంగా అందిఁచారు. హైదరాబాద్ బిగాస్ ఆటోప్రైవేట్ లిమిటెడ్ సంస్థ శనివారం ఉదయం ఈ విద్యుత్ ద్విచక్రవాహనాన్ని తిరుమలకు తీసుకువచ్చి ఆలయం ముందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద ఏఈఓ మోహన్‌రాజుకు సంస్థ ఆర్ఎం కె.రామారావు ద్విచక్రవా హనం తాళాలను, రికార్డులను అందజేశాడు.

## తిరుమల పవిత్రతకు అందరం కలసి పనిచేద్దాం

**- దేవుని సేవలు, కైంకర్యాలు, ప్రత్యేక కార్యక్రమాలు ప్రపంచానికి తెలియజేయడంలో మీడియా కీలక పాత్ర :టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి**



**తిరుమల,సెప్టెంబర్ 20ప్రభాత వార్తప్రతి నిధి:** హిందూ పుణ్యక్షేత్రం తిరుమల పవిత్రతను కాపాడటంలో,ప్రశాంతతను పరిరక్షించడంలో అందరూ కలసి పనిచేద్దామని టిటిడి అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి పిలుపునిచ్చారు. దేవుని సేవలు,కైంకర్యాలు, ప్రత్యేకకార్యక్రమాలను ప్రపంచానికి తెలియజేసే బాధ్యత మీడియాపై ఉందని, భక్తులకు సరైన సమాచారం అందించడంలో మీడియాపాత్ర మరింత కీలకమని ఆయన తెలిపారు. శ్రీవారి సాలకట్లవార్షిక బ్రహ్మోత్సవాల ముందు శనివారం ఉదయం అన్నమయ్యభవనంలో టిటిడి సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, పిఆర్ఒ నీలిమ, ఐటి జిఎం,డిఎఫ్ఒ ఫణికుమార్‌నాయుడు, విఎస్ఒలు ఎస్టీవిరామ్‌కుమార్, సురేంద్రతో కలసి మీడియా ప్రతినిధులతో ప్రస్తుత తరుణంలో మీడియాప్రతినిధుల పాత్ర,సహకారంపై ఇష్టాగోష్టి సమావేశం నిర్వహించారు. తిరుమల ఆలయం విషయాలు, భక్తులకు కల్పించే సౌకర్యాలు వంటి అంశాలపై మీడియాప్రతినిధుల నుండి ప్రయోజనకరమైన సూచనలను ఎల్లప్పుడూ స్వాగతిస్తామని చెప్పారు. తిరుమల పవిత్రతను కాపాడటం, టిటిడి కార్యక్రమాలను ప్రోత్సహించే విషయంలో మీడియాపై ఎంతో బాధ్యత ఉందని అభిప్రాయం వెలిబుచ్చారు. తిరుమలలో ఎన్నో ఏళ్ళుగా విధులు నిర్వహిస్తున్న మీడియా ప్రతినిధులకు తిరుమలలో జరుగుతున్న అభివృద్ధిపై, భక్తులకు అందిస్తున్న విశేషసేవలపై అవగాహన ఉంటుందన్నారు.

# మాజీ మంత్రి పేర్ని నానితో పాటు 400 మందిపై కేసు నమోదు

**విజయవాడ,సెప్టెంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి:** మచిలీపట్నం పట్టణంలో వైసీపీ అధ్వర్యంలో నిర్వహించిన 'ఛలో గవర్నమెంట్ మెడికల్ కాలేజీ ర్యాలీకి అనుమతి నిరాకరించినప్పటికీ, ఆ పార్టీకి చెందిన నేతలు,కార్యకర్తలు ర్యాలీ చేయడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. మెడికల్ కాలేజీలో పరీక్షలు జరుగుతున్నందున విద్యార్థులు,సామాన్య ప్రజలు పనులకు ఆటంకం కల్గుతుందని,శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందనే పోలీసులు ర్యాలీకి అనుమతి నిరాకరించారు.

కానీ,వైసిపి మాజీ మంత్రి పేర్ని నాని అధ్వర్యంలో భారీ ర్యాలీ తీయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఇక,వైసీపీ నేతలు పేర్ని నాని,పేర్ని కిట్టు,సింహాద్రి రమేష్‌బాబు,కైలే అనిల్‌కుమార్, ఉప్పాల రాము,దేవాబత్తుల చక్రవర్తి,దేవినేని అవినాష్‌తో పాటు సుమారు 400 మంది కార్యకర్తలపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. అలాగే,విధుల్లో ఉన్న పోలీసుల పనికి ఆటంకం కల్గించడంతో పాటు పోలీస్ సిబ్బంది పట్ల దురుసుగా ప్రవర్తించి, బెదిరింపులకు పాల్పడినట్లు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు.

# జిఎస్టీ తగ్గింపుపై ప్రభుత్వం స్పష్టతను ఇవ్వాలి: సిపిఎం రాష్ట్ర కమిటీ డిమాండ్



సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

**విజయవాడ,సెప్టెంబరు 20, ప్రభాతవార్తప్రతినిధి:** జీఎస్టీ తగ్గింపు ప్రభుత్వం స్పష్టతను ఇవ్వాలని సీపీఎం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఇదే రకంగా అన్ని నిత్యావసర సరుకులు ధరలు, మందుల ధరలు, విద్యా సంబంధమైన వస్తువుల ధరలు ప్రస్తుతం మార్కెట్లో ఎంత రేటు ఉన్నది తర్వాత ఎంత తగ్గనున్నది నిర్దిష్టంగా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఎం కోరింది.ఈ మేరకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఒక ప్రకటన విడుదల చేసారు. సంగం, విజయ డెయిరీ టెట్రా ప్యాక్ పాలు లీటరుకు ఐదు రూపాయలు తగ్గించగా, హెరిటేజ్ పాలు మూడు రూపాయలు మాత్రమే తగ్గించటం హేతుబద్ధంగా కనిపించడం లేదన్నారు. రిలయన్స్ సహా కొన్ని కంపెనీలు ధరల తగ్గింపును ప్రకటించాయి. కానీ తగ్గింపును ఎంఆర్‌పిపై చూపించాయి. పండుగ సందర్భంగా ఇచ్చే డిస్కౌంట్లను పన్ను తగ్గింపుగా ప్రచారం చేసి లాభాలు పొందాలని కార్పొరేట్ కంపెనీలు ప్రయత్నిస్తున్నాయి. ఈ మోసాన్ని అరికట్టాలి. కాబట్టి అన్ని కంపెనీలు తగ్గిన జీఎస్టీని పూర్తిగా ప్రజలకు చేరవేయాలని, రేట్లు తగ్గించని వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. రాష్ట్ర అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన ప్రజెంటేషన్‌లో ఏ వస్తువుపై ఎంత శాతం జీఎస్టీ తగ్గుతుందో చెప్పారే.. తప్ప ఏ సరుకు ధర ఎంత తగ్గుతుందో, ప్రస్తుతం మార్కెట్లో అమ్ముతున్న ధర ఈ నెల 22 తర్వాత తగ్గే ధర చెప్పలేదు. అలా చెప్పకపోతే పెద్దగా ఉపయోగం ఉండదు. ఎమ్మార్పీ రేట్ల పై తగ్గించినందువల్ల ప్రజలకు ఉపయోగం జరగదు. ఉదా: ఒక మెడిసిన్ ధర ఎంఆర్పి 100 రూపాయలు ఉంటే దానిపై 20 శాతం డిస్కౌంట్తో 80 రూపాయలకు అమ్ముతారు. జీఎస్టీ గతంలో 12 రూపాయలు ఉంటే ఇప్పుడు ఏడు రూపాయలు తగ్గుతుంది. ఆ ప్రకారం ప్రస్తుతం అదే మందు ధర 73 రూపాయిలు ఉండాలి. కానీ 100 మీద రూ.7 తగ్గిస్తే 93 రూపాయలకు ఆమ్మితే ధరలు పెరుగుతాయి. ప్రతి సరుకుపై ప్రస్తుత మార్కెట్ ధర ఆధారంగానే జిఎస్టి రేటు ఎంత తగ్గేది ప్రకటించాలనీ సిపిఎం డిమాండ్ చేస్తుంది.భూములు పొంది పరిశ్రమలు స్థాపించకుండా ఉన్న కంపెనీల పేర్లు ప్రకటించాలి.రాష్ట్ర ప్రభుత్వం నుండి భూములు పొంది పరిశ్రమలు పెట్టని యజమానులకు నోటీసులు ఇస్తామని నిన్న శాసనసభలో పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ ప్రకటించడం హర్షణీయం. అయితే ఏ కంపెనీలకు నోటీసులు ఇస్తుందో నిర్దిష్టంగా పేర్లు చెప్పలేదు. రాష్ట్రంలో అతి తక్కువ ప్రాంతాలలోనే గత పది సంవత్సరాలలో భూములు తీసుకున్న వారు పరిశ్రమలు పెట్టారు. అత్యధిక చోట్ల ఇప్పటికీ పనులు ప్రారంభం కాలేదు.




## హింసారహిత సమాజం - పర్యావరణ పరిరక్షణ కీలకంగా విజయవాడలో దసరా సాంస్కృతిక మహోత్సవాలు

**విజయవాడ,సెప్టెంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి:** వివిధ అభ్యుదయ సంఘాలు, సంస్థల ఆధ్వర్యాన విజయవాడలో నిర్వహిస్తున్న దసరా సాంస్కృతిక ఉత్సవాలు నూతన ఆలోచనా విధానాలకు అంకురంగా నిలిచాయి. రెండు రోజులపాటు జరిగిన ఈ ఉత్సవాల్లో ప్రదర్శించిన కళారూపాలు అందరినీ ఆకట్టుకున్నాయి. హింసారహిత సమాజం – పర్యావరణ పరిరక్షణ అనే ఉద్దేశంతో విభిన్న అంశాల్లో నిర్వహించిన పోటీల్లో విద్యార్థులు, యువతీయువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నిర్దేశిత ఉద్దేశ అంశానికి అనుగుణంగా మహిళా సమస్యలు, వివక్ష, సమానత్వం, హింస, అక్రమ రవాణా, ఫోర్నోగ్రఫీ, సామాజిక సమస్యలు, మాదక ద్రవ్యాలు, పర్యావరణం, మత సామరస్యం తదితర అంశాలపై కళారూపాలు ప్రదర్శితమయ్యాయి. సంప్రదాయక నృత్యరీతుల్లో నవీన ఆలోచనా దృక్పథంతో విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన రూపకాలు ఆకట్టుకున్నాయి. భవిష్యత్తు సమాజం కోసంలో వర్తమానంలో యువత అనుసరించాల్సిన విధానాలను దాదాపు ప్రతి నృత్యరూపకంలోను,లఘు నాటికల్లోను కీలకంగా ప్రదర్శించారు.

# 'భక్తుల ఇతోధిక సేవలకు శ్రీవారిసేవ మరింత విస్తరణ'



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** దేశవిదేశాల నుండి తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం విచ్చేసే అశేషమైన భక్తులకు విశేషమైన సేవలందించడానికి తిరుమల తిరుపతి దేవస్థానం "శ్రీవారిసేవ"బృహత్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. కంచి కామకోటిపీఠాధిపతి జయేంద్రసరస్వతిస్వామి చేతులమీదుగా ప్రారంభించారు. 25ఏళ్ల ప్రస్థానంలో తొలిసారిగా 200మందితో మొదలైన ఈ సేవ నేడు 17లక్షలమంది వరకు గత 25సంవత్సరాలలో శ్రీవారిసేవకులు తిరుమలలో అన్ని విభాగాల్లో స్వచ్ఛందంగా శ్రీవారిసేవలో పాల్గొన్నారు. ఇంతింతై వటుడింతై అనే చందంగా ఇప్పుడు స్వచ్ఛందసేవకులను మరింత సుశిక్షితుల్ని చేయాలనే తలంపుతో టిటిడి వినూత్నంగా నూతన సాఫ్ట్‌వేర్‌ను రూపొందించింది. దీనికోసం నిష్ణాతులు కూడా రంగంలోకి దిగుతున్నారు. తిరుమలలో శ్రీవారిసేవను మరింత విస్తృతం చేసే దిశగా అడుగులు వేస్తున్నారు. ఐటి రంగంతో బాటు విద్య వైద్యం రంగాల్లో కూడా స్వచ్ఛంద సేవలందించడానికి శ్రీవారిసేవా పోర్టల్‌లో మార్పులు చేస్తున్నారు. శ్రీవారిసేవకులను గ్రూప్ లీడర్లుగా తీర్చిదిద్దాలని నిర్ణయించారు. శ్రీవారిసేవకులకు శిక్షణనిచ్చి అత్యుత్తమ సేవ కులుగా తీర్చిదిద్దాలనేది ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు ఆదేశాలతో తిరుమల తిరుపతి దేవస్థానం అధికారుల ఆలోచన. మారుతున్న పరిస్థితులు, అవసరాలకు తగ్గట్లు శ్రీవారిసేవకుల నుండి సేవలందుకునేందుకు సిద్దమవుతున్నారు. పుట్టపర్తి ప్రశాంతినిలయం ప్రేరణతో 2000 నవంబర్‌లో 200మందితో శ్రీవారిసేవ స్వచ్ఛంద కార్యక్రమం మొదలుపెట్టారు.

తొలుత 3,7,10రోజులపాటు పదిమంది, 15మంది గ్రూప్‌గా వచ్చేవారికి క్యూలైన్లు క్రమబద్ధీకరించడం,కంపార్ట్మెంట్లలో యాత్రికులకు అన్నప్రసాదాలు, మంచినీరు.

# బందరు పోర్టుకు అనుసంధానంగా రోడ్లు నిర్మాణం 127 ఎకరాలు భూసేకరణ!

**విజయవాడ,సెప్టెంబరు 20,ప్రభాత వార్తప్రతినిధి:** మచిలీపట్నం- విజయవాడ (ఎన్‌హెచ్65), కత్తిపూడి ఒంగోలు (ఎన్‌హెచ్216) మచిలీ పట్నంలో కలిసే ప్రాంతాన్ని పోర్టు రోడ్డుకు అనుసంధానిస్తూ కూడలి (క్రాస్ క్లోవర్ లీఫ్) నిర్మించనున్నారు. మచిలీపట్నం బైపాస్ వంతెన దగ్గర నాలుగు రింగులతో ఈ కూడలిని నిర్మిస్తారు. దీంతో పోర్టుకు వచ్చే వాహనాలు రెండు రహదారుల్లో వాహనాలతో కలిగే రద్దీ ఊసే ఉండదు. మచిలీపట్నం పోర్టు నిర్మాణం వచ్చే ఏడాది అక్టోబరులో పూర్తయి ఓడల రాకపోకలు సైతం ఊపందుకోనున్నాయి. ఈ కూడలి త్వరగా అందుబాటులోకి వస్తే పోర్టు అభివృద్ధికి కీలక అడుగుపడినట్లవుతుంది. ఎన్‌హెచ్65, 216లను బందరు పోర్టు మార్గానికి అనుసంధానించే ప్రక్రియకు వడివడిగా అడుగులు పడుతున్నాయి. ఇందుకు 127 ఎకరాలు సేకరించేందుకు ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. నోటిఫికేషన్ విడుదల, భూసేకరణ ప్రక్రియ మొదలు పెట్టే అంశాలపై ఉన్నతాధికారులతో చర్చించేందుకు జిల్లా మోర్త్ అధికారులు ఇటీవల దిల్లీ వెళ్లారు. కూడలి నిర్మాణానికి గాను మూడు గ్రామాల పరిధిలో గల దాదాపు 127 ఎకరాలను సేకరించనున్నారు. ఎస్ఎన్ గొల్లపాలెంలో అత్యధికంగా 94 ఎకరాలను, అరిసేపల్లిలో 27 ఎకరాలను, మాచవరం పరిధిలో 5 ఎకరాల భూసేకరణ జరగనుంది. అందుకు అనుగుణంగా ఆయా ప్రాంతాల్లో రెవెన్యూ అధికారులు సర్వే నంబర్లను పరిశీలించి మినిస్ట్రీ ఆఫ్ రోడ్డు ట్రాన్స్‌పోర్టు అండ్ హైవేస్ (మోర్త్)కు నివేదించారు. దీనిపై మరో 15 రోజుల్లో భూసేకరణకు 3ఏ నోటిఫికేషన్ ఇచ్చే వీలుంది. ఈ ప్రక్రియకు గాను మొత్తం రూ.600 కోట్ల వ్యయం అవుతుందని అధికారులు ఇప్పటికే అంచనా వేశారు. 216 జాతీయ రహదారి విస్తరణ, కూడలిని నిర్మించినట్లయితే ప్రధానంగా తెలంగాణకు బందరు పోర్టు అనుసంధానం అవుతుంది. ఫలితంగా భద్రాచలం, ఖమ్మం, ఇతర ప్రాంతాల నుంచి గ్రానైట్ సులభంగా బందరు పోర్టుకు చేరుకుంటుంది. వీటితో పాటు అమరావతి ఓఆర్ఆర్‌కు సమీపం నుంచే వెళుతుండడంతో రాజధాని రాకపోకలకు సైతం అసౌకర్యం లేకుండా వీలుంటుంది.

# కెఆర్ఎంబి ప్రధాన కార్యాలయాన్ని అమరావతికి మార్చాలి

**సంస్థ ఛైర్మన్ బి.పి.పాండేకు ఎపి సాగునీటి వినియోగదారుల ప్రతినిధుల వినతి**

**హైదరాబాద్,సెప్టెంబరు20,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రానికి కృష్ణా నది జలాలు 904 టి.ఎం.సి.లు కేటాయించాలని కోరటం చాలా దారుణమని నీటి కేటాయింపుల్లో ఎలాంటి మార్పులు చేపట్టకుండా యథాతదంగా అమలు చేయాలని కృష్ణానదీ యాజమాన్య బోర్డు ఛైర్మన్ బి.పి. పాండేను ఆంధ్రప్రదేశ్ సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య ప్రతినిధులు కలిసి విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ లోని పులిచింతల ప్రాజెక్టును శనివారం ఉదయం కృష్ణానదీ యాజమాన్య బోర్డు ఛైర్మన్ బి.పి. పాండే సందర్శించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ నుంచి సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ కోట వీరబాబు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్లు చిట్టూరి సుభాష్, దేవినేని సత్యనారాయణ తదితరులు బి.పి.పాండె ను కలిసి ఆంధ్రప్రదేశ్ రైతులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను పూర్తి వివరాలతో వినతి పత్రం సమర్పించారు. ఆంధ్రప్రదేశ్ లోని అన్ని రకాల అనుమతులు ఉన్న శ్రీశైలం దిగువన ఎస్.ఆర్.బి.సి. 2 లక్షల ఎకరాలు, నాగార్జునసాగర్ ప్రాజెక్టు కింద 15 లక్షల ఎకరాలు, ప్రకాశం బ్యారేజ్ కింద 13 లక్షల ఎకరాలు కలిపి మొత్తం 30 లక్షల ఎకరాలకు సాగునీరు రాక బీడుబారి పోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణాజలాల్లో ఆంధ్రప్రదేశ్ కు 66 శాతం, తెలంగాణకు 34 శాతం వాటా యదాతథంగా కొనసాగించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014 ప్రకారం ప్రస్తుత ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాల ఉమ్మడి నిర్ణయం మేరకు కృష్ణానదీ యాజమాన్య బోర్డు ప్రధాన కార్యాలయాన్ని ఆంధ్రప్రదేశ్ లోని అమరావతిలో ఏర్పాటు చేయటానికి త్వరగా చర్యలు తీసుకోవాలని కోరారు.నాగార్జునసాగర్ ఎడమ కాలువ 3వ జోన్ కు సాగర్ డ్యామ్ వరద జలాలను త్రాగునీటి చెరువులు నింపుకోవటానికి ప్రస్తుతం నీటి సరఫరా సంతృప్తికరంగా జరుగుతోందని, ఈ నీటి విడుదల గడువును వచ్చే నెల 20 వరకు పెంచటానికి చర్యలు తీసుకోవాలని కె.ఆర్.ఎం.బి. ఛైర్మన్ కోరారు. బచావత్ ట్రిబ్యునల్ ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు కేటాయించిన 811 టి.ఎం.సి.ల కేటాయించారు.ప్రస్తుతం కృష్ణాజలాల్లో విభజిత ఆంధ్రప్రదేశ్ కు 512 టి.ఎం.సి.లు, తెలంగాణకు 299 టి.ఎం.సి.లు ఒప్పందం చేసుకుని బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ తుది తీర్పు వచ్చేవరకు ఆంధ్రప్రదేశ్ కు 66 శాతం, తెలంగాణకు 34 శాతం ప్రస్తుతం వాడుకుంటున్నామని తెలిపారు.

బ్రిజేష్ ట్రిబ్యునల్ వాదనల సందర్భంగా పైన ఉన్న తెలంగాణ ప్రభుత్వం క్యాచ్మెంట్ ప్రకారం కేటాయింపులు కోరడం తగదని నీటి కేటాయింపులు ప్రస్తుతం ఉన్న ప్రాజెక్టుల వారిగానే కేటాయింపులు జరుపాలని కోరారు. ఈ కార్యక్రమంలో కె.ఆర్.ఎం.బి. మెంబర్ కమలకుమార్ జనగిద్ధి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి. శ్రీనివాసరావు, పులిచింతల ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె.గుణకరరావు తదితరులు పాల్గొన్నారు. మొట్టమొదటిసారి పులిచింతల డ్యామ్ కు విచ్చేసిన నూతన కె.ఆర్.ఎం.బి. ఛైర్మన్ బి.పి.పాండేను సాగునీటి సంఘాల ప్రతినిధులు దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు.

# ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో 7,267 టీచర్ ఉద్యోగాలు!

**విజయవాడ,సెప్టెంబరు 20,ప్రభాతవార్తప్రతి నిధి:**ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ (ఇఎంఆర్ఎస్).. వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్‌టీచింగ్ ఉద్యోగాల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ కింద మొత్తం 7,267 టీచర్, నాన్ టీచర్ పోస్టులను భర్తీ చేయనుంది. అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు సెప్టెంబర్ 19వ తేదీ నుంచి ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తులు చేసుకోవచ్చు. మొత్తం ఖాళీల్లో ప్రిన్సిపల్ పోస్టుల సంఖ్య 225, పీజీటీ పోస్టుల సంఖ్య 1,460, హాస్టల్ వార్డెన్ (మేల్) పోస్టుల సంఖ్య346, జూనియర్ సెక్రటేరియట్ అసిస్టెంట్ (క్లర్క్) పోస్టుల సంఖ్య 228, అకౌంటెంట్ పోస్టుల సంఖ్య 61 స్టాఫ్ నర్స్ (ఫీమేల్) పోస్టుల సంఖ్య 550 టీజీటీ పోస్టుల సంఖ్య 3,962, హాస్టల్ వార్డెన్ (ఫీమేల్) పోస్టుల సంఖ్య 289, ల్యాబ్ అటెండెంట్ పోస్టుల సంఖ్య 146. ప్రిన్సిపల్ పోస్టులకు రూ.78,800 నుంచి రూ.2,09,200 వరకు.

# భారీ వర్షాల వల్ల చనిపోయిన వారి కుటుంబాలను మంత్రి మండిపల్లి పరామర్శ

**ప్రభుత్వం తరఫున మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చెక్కు పంపిణీ**



**కడప, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త బ్యూరో** భారీ వర్షాల వల్ల రాయచోటిలో చనిపోయిన వారి కుటుంబాలను శనివారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్‌లు పరామర్శించారు. రాయచోటిలో సెప్టెంబర్ 19న భారీ వర్షం కారణంగా గల్లంతైన బాలిక యామిని కుటుంబసభ్యులను మంత్రి పరామర్శించారు. అదే విధంగా ఎస్ఎన్ కాలనీలో మృత్యువాతపడిన ముగ్గురు కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి మాట్లాడుతూ బాధిత కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని మంత్రి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5 లక్షల చెక్కులను మంత్రి మరియు జిల్లా కలెక్టర్ అందించారు. దీనికి అదనంగా మండిపల్లి నాగిరెడ్డి ట్రస్ట్ ద్వారా రూ.1 లక్ష ఆర్థిక సహాయం అందజేశారు. భారీ వర్షం కారణంగా దెబ్బతిన్న ప్రాంతాలను రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జిల్లా ఎస్పీ ధీరజ్‌లు పరిశీలించారు. భారీ వర్షాలు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జిల్లా అధికారిక యంత్రాంగం తగిన చర్యలు చేపట్టాలని మంత్రి మండిపల్లి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్, రాయచోటి తహసీల్దార్ నరసింహాకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# దొంగలను పట్టే పోలీసే.. దొంగోడయ్యాడు



విక్రయించిన బైక్‌లను స్వాధీనం చేసుకున్న కోడుమూరు పోలీసులు

- సీజ్ చేసిన బైక్‌లను విక్రయించి పట్టుపడిన ఖాకీ
- నేరానికి పాల్పడిన కానిస్టేబుల్ సస్పెన్సన్
- విచారణ కొనసాగుతోంది: సి.ఐ తబ్రేజ్ వివరణ

**కోడుమూరు,సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:** దొంగలను పట్టుకోవాల్సిన పోలీస్సే దొంగోడయ్యాడన్న సంఘటన శనివారం కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలో పెను సంచలనం సృష్టించింది. ఈ సంఘటన సోషల్ మీడియాలో హల్‌చల్ కావడంతో తీవ్ర చర్చనీయాంశమైంది. ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించాల్సిన పోలీసులే నేరాలకు పాల్పడితే ఇక తమ ఆస్తులకు దిక్కెవరని స్థానికులు పోలీసుల నిర్వాహకంపై పెదవిరుస్తున్నారు. వివరాలోకి వెళితే ... స్థానిక పోలీసు స్టేషన్‌లో వివిధ కేసుల కింద పట్టుపడిన ద్విచక్ర వాహనాలకు ఇదే పోలీస్ స్టేషన్‌లోనే పనిచేసే జగదీష్ అనే కానిస్టేబుల్ తప్పుడు రికార్డులను చూపించి ఇతరులకు విక్రయించిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి రావడం గమనార్హం. ఈ విధంగా విక్రయించిన బైక్‌లు బయట తిరుగుతుండడంతో వాటిని చూసిన అసలు బైక్ యజమానులు కంగుతిన్నారు. దీంతో ఈ విషయంపై వెంటనే స్థానిక పోలీసు అధికారుల దృష్టికి తీసుకుపోవడంతో ఆ కానిస్టేబుల్ చేసిన నేరం బయటపడింది. ఆ తరువాత పోలీసు అధికారుల విచారణలో వాస్తవాలను



పోలీసు అధికారులు గుర్తించారు. ఇలాంటి నేరాలకు పాల్పడుతున్న ఆ ఖాకీ గతంలో కూడా పలు నేరాలకు పాల్పడినట్లు పోలీసు రికార్డుల్లో ఉన్నట్లు తెలిసింది. నిరంతరం ప్రజలకు రక్షణ కల్పించాల్సిన రక్షక భటుల విధి విధానాలు గాడితప్పుతున్నాయి. ఇలాంటి వాటిపై జిల్లా పోలీసు ఉన్నతాధికారుల పర్యవేక్షణలు కొరవడడం వల్లే ఇందుకు కారణమవుతున్నాయన్న విషయాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. ఇది ఇలా ఉండగా ప్రజల ఆస్తులకే శఠగోపం పెట్టి నేరానికి పాల్పడిన ఆ కానిస్టేబుల్ నేరస్థుల జాబితాలో ఎక్కిన అతినిపై చట్ట పరంగా తీసుకునే చర్యలు కూడా కఠినంగా ఉండాలని స్థానికులు కోరుతున్నారు. కోడుమూరు సి.ఐ తబ్రేజ్ వివరణ

కోడుమూరు పోలీస్ స్టేషన్‌లో పనిచేసే జగధీష్ బైక్ విక్రయాల నేరానికి పాల్పడిన అతనిని సస్పెన్సన్ చేసినట్లు కోడుమూరు సి.ఐ తబ్రేజ్ తెలిపారు. అంతేగాక అతనిపై విచారణ కొనసాగుతుందని వివరణ ఇచ్చారు.



బెంగుళూరులో జరిగిన ఫెడరేషన్ ఆఫ్ హోటల్, రెస్టారెంట్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా 55వ వార్షికోత్సవంలో మంత్రి దుర్గేష్, టూరిజం ఎండీ, ఏపీటీఏ సీఈవో ఆమ్రపాలి, నోడల్ ఆఫీసర్ సత్యప్రభ

## ఎపి పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టండి

### ఇన్వెస్టర్లకు మంత్రి కందుల దుర్గేష్ విజ్ఞప్తి

**విజయవాడ, సెప్టెంబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పర్యాటక, ఆతిథ్య రంగాలకు స్వర్గధామం అని, ఆయా రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఇదే సరైన సమయమని, హోటళ్లకు అన్ని విధాల తోడ్పాటు అందిస్తామని మంత్రి కందుల దుర్గేష్ ఇన్వెస్టర్లకు స్పష్టం చేశారు. బెంగళూరులోని హోటల్ కాన్రాడ్‌లో నిర్వహించిన ది ఫెడరేషన్ ఆఫ్ హోటల్, రెస్టారెంట్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా 55వ వార్షికోత్సవంలో మంత్రి కందుల దుర్గేష్, టూరిజం ఎండీ, ఏపీటీఏ సీఈవో ఆమ్రపాలి కాట, నోడల్ ఆఫీసర్(పెట్టుబడులు) సత్యప్రభలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో సుస్థిర పర్యాటక అభివృద్ధి కోసం తీసుకుంటున్న చర్యలు, నూతన పర్యాటక పాలసీ 202429, ఏపీ పర్యాటకానికి పారిశ్రామిక హోదా, పర్యాటక రంగంలో పెట్టుబడుల అవకాశాలను ఏపీ బృందం వివరించింది. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో 55వేల గదుల ఏర్పాటే లక్ష్యంగా అడుగులు వేస్తున్నామని, పెట్టుబడిదారులకు త్వరితగతిన అనుమతులు జారీ చేస్తున్నామని స్పష్టం చేశారు. విభిన్న పర్యాటక ప్రక్రియల్లో పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ అణువైన ప్రాంతమని పేర్కొన్నారు. కేంద్రం సహకారంతో సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నేతృత్వంలో ఏపీని పర్యాటకుల ప్రధాన గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. పర్యాటక, అతిథ్య రంగాల్లో పెట్టుబడులు పెట్టే ఇన్వెస్టర్లకి భరోసా ఇచ్చే బాధ్యత తమది అని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ హామీ ఇచ్చారు.



## కోనలో వైభవంగా పెనుశిల లక్ష్మీనృసింహుని కల్యాణోత్సవం

**రాపూరు (నెల్లూరు), సెప్టెంబరు 20 ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శనివారం శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున 4.30కి స్వామి వారి మూలమూర్తికి అభిషేకం గోపూజ, పూలాంగి సేవ నిర్వహించారు. ఉదయం 9.30కి స్వామి వారి ఆస్థాన మండపంలో స్వామి వారికి ఉభయ దేవేరులైన ఆదిలక్ష్మి, చెంచులక్ష్మి అమ్మవార్లతో వేదపండితులు, వేద మంత్రోచ్చారణలతో కల్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం స్వామి, అమ్మవార్లను తిరుచ్చిపై వుంచి తిరుచ్చి ఉత్సవం నిర్వహించారు. తదుపరి స్వామి అమ్మవార్లకు సహస్ర దీపాలంకరణ మండపంలో ఊంజల్ సేవ నిర్వహించారు. భక్తులకు భోజన, వసతి ఏర్పాట్లను ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో సినియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీనారాయణ, ఎఇ వినోద్, సిబ్బంది నరసింహా, వెంకటసుబ్బయ్య, తదితరులు పర్యవేక్షించారు. స్వామి వారి పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా ఆలయ ప్రధానార్చకులు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, అర్చక స్వాములు గుండ్లూరు శశి స్వామి, మధు స్వామి, వర్ధన్ స్వామి, వెంకట బాలజీ స్వామి, వినోద్ స్వామి, నాగరాజు స్వామి, సాయిస్వామి నిర్వహించారు.

### జువ్వలదిన్నె షిప్పింగ్ హార్బర్ నుండి

## త్వరలో ఎగుమతులు, దిగుమతులు

### తీరప్రాంతాల అభివృద్ధితో యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు

ఆర్ అండ్ బి స్పెషల్ చీఫ్ సెక్రటరీ కృష్ణబాబు



**బిట్రగుంట (నెల్లూరు), సెప్టెంబరు 20 ప్రభాతవార్త:** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా జువ్వలదిన్నె షిప్పింగ్ హార్బర్ నుండి ఎగుమతులు, దిగుమతులు త్వరలో ప్రారంభం కానున్నట్లు ఆర్ అండ్ బి స్పెషల్ చీఫ్ సెక్రటరీ కృష్ణబాబు చెప్పారు. బోగోలు మండలం జువ్వలదిన్నె షిప్పింగ్ హార్బర్‌లో ఆయన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన హార్బర్‌ను పరిశీలన చేయడంతోపాటు బోట్‌లో ప్రయాణం చేసి హార్బర్ ప్రాంతాన్ని పరిశీలన చేశారు. ఇక్కడ జరిగిన నిర్మాణపు పనులను పర్యవేక్షణ చేసి ఇప్పటివరకు జరిగిన పనులపైన అధికారులతో సమీక్షా చేసారు. త్వరితగతిన మౌలిక వసతులు సమకూర్చి ఎగుమతులు, దిగుమతులు జరిగేలా చూడాలని ఆదేశించారు.
అనంతరం ఏర్పాటు చేసిన వేదిక పైన నుండి మత్స కారుల సమస్యలపైన ఆరా తీశారు. తీరప్రాంతాలను అభివృద్ధి చేసి యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పని చేస్తున్నారన్నారు. హార్బర్‌లో ఎగుమతులు, దిగుమతులు ప్రారంభం కాగానే మత్స్యకారుల ఉపాధి కొరకు వలసలు వెళ్లాల్సిన అవసరం ఉండదని, ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయాన్నారు. అంతేకాకుండా మత్యకారులకు సబ్సిడీతో మరబోట్లు, వేట సామగ్రి అందిస్తామన్నారు.
మత్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలను శాసన సభ్యులు కృష్ణారెడ్డి, చీఫ్ సెక్రటరీ దృష్టికి తీసుకొచ్చారు. జిల్లాలో జువ్వలదిన్నె హార్బర్, రామాయపట్నం పోర్టు, దగదర్తి విమానాశ్రయం త్వరితగతిన ప్రారంభం అయితే నియోజకవర్గం ముఖచిత్రం పూర్తిగా మారిపోయి కావలి కనకపట్నంగా తయారు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ ఉన్నతాధికారులు, పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ బీద గిరిధర్, అబ్కా మాజీ చైర్మన్ పోలిశెట్టి, కావలి ఆర్‌డీవో వంశీ కృష్ణ, తహసీల్దార్ ఎస్. శ్రీనివాసులరెడ్డి, టీడీపీ నేతలు తదితరులు పాల్గొన్నారు.



## "స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర"లో మొక్కలు నాటిన కలెక్టర్

**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:** జిల్లా వ్యాప్తంగా శనివారం స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో భాగంగా సుమారు 5 లక్షల మంది పాల్గొంటున్నట్టు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల పేర్కొన్నారు. శనివారం బీవీ నగర్‌లోని పార్క్‌లో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని పార్కులో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత ఎనిమిది నెలల నుండి స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం విజయవంతంగా నెల్లూరులో నిర్వహిస్తున్నామన్నారు. ఈ వారం ప్రత్యేకంగా గ్రీన్ ఆంధ్ర ప్రదేశ్‌లో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు.



సెంట్రల్ సిల్క్ బోర్డు వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో ప్రసంగిస్తున్న అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మినారాయణ

### పట్టు పరిశ్రమ అభివృద్ధికి

## చేయూత ఇవ్వండి

### అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మినారాయణ

**అనంతపురం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త బ్యూరో:** సెంట్రల్ సిల్క్ బోర్డు 76వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు బెంగళూరులోని డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌లో ఘనంగా జరిగాయి. దేశం నలుమూలల నుండి సిల్క్ రైతులు, నేతన్నలు, సిల్క్ రీలర్లు, శాస్త్రజ్ఞులు, అధికారులు, నూతనంగా సెలెక్ట్ అయిన 120 మంది సైంటిస్ట్లు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ వేడుకలో ముఖ్య అతిథిగా అనంతపురం ఎంపీ జి.అంబికా లక్ష్మినారాయణ పాల్గొని సెరికల్చర్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించి బెస్ట్ ఇన్స్యూట్ అవార్డును ప్రదానం చేశారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ... భారత పట్టు ఎగుమతులు 3 లక్షల నుంచి 2365 కోట్లకు పెరగడం గర్వకారణమని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో రైతుల సంక్షేమం కోసం మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద సెరికల్చర్‌ను చేర్చాలని, కిలో పట్టుగుళ్లకు ఇచ్చిన రూ.50 ప్రోత్సాహకాన్ని మళ్ళీ ప్రారంభించాలని కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. అలాగే సిల్క్ సమగ్ర 2 పథకం కింద షెడ్ల నిర్మాణానికి ఆర్థిక సహాయాన్ని రూ.12 లక్షల పెంచి 50:25:25 శాతాల భాగస్వామ్యంతో రైతులకు మరింత మద్దతు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ డా.కె.సుధాకర్, టెక్స్‌టైల్స్ మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ (సిల్క్) పద్మిని సింగ్లా, సెంట్రల్ సిల్క్ బోర్డు మెంబర్ సెక్రటరీ శివకుమార్ ఉన్నతాధికారులు, దేశం నలుమూలల నుండి వచ్చిన శాస్త్రవేత్తలు, రైతులు, నేతన్నలు పాల్గొన్నారు.



## శింగనమల సమస్యలు పరిష్కరించండి

### ఉప ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ వినతి

**విజయవాడ, సెప్టెంబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** శింగనమల నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలను ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లినట్టు స్థానిక టీడీపీ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ వెల్లడించారు. గండికోట రిజర్వాయర్ నీటి ప్రాజెక్టులకు సంబంధించిన ప్రాజెక్టు సమగ్ర నివేదికను ఆర్.డబ్ల్యూ.యస్, మిగతా శాఖల అధికారులు ద్వారా పరిపాలన అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ పరిధిలోని తాగునీటి సమస్యలు ఎక్కువగా ఉన్నాయన్నారు. యల్లనూరు, పుట్లూరు మండలాల్లో నీటి సమస్య పరిష్కారానికి గండికోట నీటి ప్రాజెక్టు ఎంతో సౌలభ్యంగా ఉంటుంది. జల్ జీవన్ మిషన్ ద్వారా నీటి ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని కోరగా.. ఉప ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందిస్తూ, నిధుల మంజూరుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారని శ్రావణి శ్రీ వివరించారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్టు చేశారు. అధ్వానంగా మారిన రోడ్ల మరమ్మతులతో పాటు, కీలకమైన తాగునీటి ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ డిప్యూటీ సీఎంకు వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు.

## ఎంజేపీలో ప్రమోషన్ల సందడి

### - 30 మందికి పదోన్నతులు కల్పిస్తూ ఉత్తర్వులు

**విజయవాడ, సెప్టెంబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత జోక్యంతో ఎట్టకేలకు ఎంజేపీ గురుకులాల్లో పదోన్నతుల సందడి నెలకొంది. 30 మందికి పదోన్నతులు కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వుల జారీ చేసింది. గత కొన్నేళ్ల నుంచి ఎంజేపీలో పదోన్నతులు లేకపోవడంతో సిబ్బంది తీవ్ర నిరాశ నిస్పృహల్లో కూరుకుపోయారు. ఈ నేపథ్యంలో మంత్రి సవిత దృష్టికి ప్రమోషన్ల విషయమై అధికారులు తీసుకొచ్చారు. సాధ్యాసాధ్యాలను పరిగణలోకి తీసుకుని తక్షణమే పదోన్నతులకు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. దీంతో ఎన్నో ఏళ్ల నుంచి మరుగునపడిన పదోన్నతుల ఫైల్‌కు కదలిక వచ్చింది. టీజీటీగా పనిచేస్తున్న 16 మందికి పీజీటీలుగా ప్రమోషన్ కల్పించారు. పీజీటీలుగా పని చేస్తున్న 14 మందికి ప్రిన్సిపాళ్లుగా పదోన్నతులు కల్పించారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. దీంతో ఎంజేపీలో ప్రమోషన్ల సందడి నెలకొంది. ఎన్నో ఏళ్ల నుంచి ఎదురు చూస్తున్న పదోన్నతులు రావడంపై 30 మంది టీజీటీ, పీజీటీ ఉద్యోగుల్లో ఆనందం నెలకొంది. మంత్రి సవితకు, ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియజేశారు.

## కోనసీమ కొబ్బరి తోటలను స్వయంగా పరిశీలిస్తా!

**విజయవాడ, సెప్టెంబరు 21 ప్రభాతవార్త ప్రతినిధి:** కోనసీమలో సముద్రపు నీరు చేరి పాడైన కొబ్బరి తోటలను స్వయంగా పరిశీలిస్తానని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రకటించారు. ఈ మేరకు ఆయన కార్యాలయం నుంచి ఒక ప్రకటన శనివారం రాత్రి విడుదల చేసింది. "కోనసీమ ప్రాంతంలోని శంకరగుప్తం మేజర్ డ్రయిన్ వెంబడి ఉన్న గ్రామాల్లోని కొబ్బరి తోటల్లోకి సముద్రపు నీరు చేరడం మూలంగా కొబ్బరి చెట్లు తలలు వాల్చేసి వేల ఎకరాలు దెబ్బతిన్న విషయం నా దృష్టికి వచ్చింది. సముద్రపు పోటు సమయంలో ఉప్పునీరు వైనతేయ పాయ నుంచి శంకరగుప్తం డ్రయిన్‌లోకి చేరి అక్కడి నుంచి కొబ్బరి తోటల్లోకి పడుతోందనీ, ఫలితంగా చెట్లు తలలు వాల్చేసి దెబ్బతిన్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. కేశనపల్లి, కరవాక, గొల్లపాలెం, గోగన్నమఠం, శంకరగుప్తం... ఇలా 13 గ్రామాల రైతులు నష్టపోతున్నామని తెలిపారు. ఆ ప్రాంతాన్ని స్వయంగా పరిశీలించాలని నిర్ణయించుకున్నా. దసరా తరవాత అక్కడికి వెళ్ళి రైతాంగాన్ని కలిసి, తోటలు పరిశీలిస్తాను. రైతాంగంతోను, ఇరిగేషన్, వ్యవసాయ అధికారులు, కొబ్బరి పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలతో చర్చిస్తా" అని పవన్ తెలిపారు.

## రూ.1000కోట్లతో శబరిమల సమగ్రాభివృద్ధి



### కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ వెల్లడి

**తిరువనంతపురం, సెప్టెంబరు 20:** తిరుమల, మదురై వంటి ప్రఖ్యాత తీర్థ క్షేత్రాల తరహాలోనే శబరిమలలో అభివృద్ధి ప్రాజెక్టులుచేపడుతున్నారు. ఇందుకోసం రూ.1000 కోట్లకు పైగా నిధులతో శబరిమల అభివృద్ధి చేపట్టనున్నట్టు కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ప్రకటించారు. ప్రపంచవ్యాప్తంగా భక్తులను ఆకర్షించేందుకు సమగ్ర అభివృద్ధి చర్యలు చేపడతామని, సన్నిధానం ఆధ్యాత్మిక సంపదను కాపాడుతూ శబరిమల, పంబ, నిలక్కల్ ప్రాంతాలతోపాటు సంప్రదాయ యాత్రా మార్గానికి మాస్టర్ ప్లాన్ సిద్ధమైందని చెప్పారు. అంతర్జాతీయ అయ్యప్ప సమ్మేళనం వేదికగా సీఎం ఈ ప్రకటన చేశారు. ట్రావన్‌కోర్ దేవస్వం బోర్డు 75వ వార్షికోత్సవంలో భాగంగా ఈ సదస్సును నిర్వహించారు. సీఎం తన ప్రసంగంలో భగవద్గీత శ్లోకాలను ఉటంకించారు. నిజమైన భక్తులు రాగద్వేషాలకు అతీతమని, సుఖదు:ఖాలతో సమత్వం కలిగి ఉంటాడని అన్నారు. శబరిమల కుల, మతాలకు అతీతమని, అన్ని మత విశ్వాస వారు ఈ యాత్రను చేపడతుంటారని చెప్పారు. ఇది సెక్యులర్ స్వభావమని చెప్పారు. నాస్తికుడైన దేవరాజన్ మాస్టార్ హరివరాసనం రచన చేస్తే, క్రైస్తవుడైన యేసుదాస్ గానం చేశారని, భక్తులు వావర్ నదా మసీదు మీదుగా సన్నిధానం చేరుకుంటారని, ఈ విశ్వ సమానత్వాన్ని ప్రపంచానికి పరిచయం చేయడానికి మెరుగైన సదుపాయాలు అవసరమని అన్నారు.



దాతలకు దుర్గమ్మవారి చిత్రపటం అందిస్తున్న దృశ్యం

## దసరాకు సర్వం సిద్ధం

**- 24/7 సేవలో కమాండ్ కంట్రోల్ రూం - సాధారణ భక్తుల సౌకర్యార్థం రు.500 టికెట్లు రద్దు - 20లక్షల భక్తులొస్తారని అంచనా - 35 సెక్టార్లలో మూడు షిప్టుల్లో ప్రత్యేక బృందాల సేవలు - పకడ్డందీగా భద్రతా ఏర్పాట్లు - కృష్ణా జిల్లా కలెక్టర్ లక్ష్మీషా**

ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త: అమ్మల గన్న అమ్మ బెజవాడ దుర్గమ్మ వారి ఆలయంలో ఈ నెల 22 నుండి ప్రారంభమయ్యే దసరా ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని, సర్వం సిద్ధం అని జిల్లా కలెక్టర్ లక్ష్మీ షా తెలిపారు. సాధారణ భక్తుల సౌకర్యార్థం రు.500 టికట్లు రద్దు చేసినట్లు పేర్కొన్నారు. శనివారం ఆలయ మహామండపంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన సీపీ రాజశేఖర్‌బాబు, ఈవో, మున్సిపల్ కమీషనర్లతో కలిసి వివరాలు వెల్లడించారు. ఈ దసరా ఉత్సవాలకు 20 లక్షల మంది భక్తులొస్తారనే మేర అంచనాలతో సౌకర్యాల కల్పన చేశామన్నారు. ఎక్కువ మంది భక్తులొచ్చినా లోటు లేకుండా ఏర్పాట్లు చేయడానికి సిద్ధమన్నారు. 24/7 భక్తులకు సేవలందించడానికి కమాండ్ కంట్రోల్‌రూం సిద్ధం చేశామన్నారు. ఏఐ సాంకేతికతతో భక్తుల రద్దీ నియంత్రణ చేపడతామన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతా ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. 35 సెక్టార్లలో మూడు షిఫ్టుల్లో ప్రత్యేక బృందాలు భక్తులకు దసరా ఉత్సవాల్లో సేవలందిస్తారన్నారు. పూర్తి ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తులు శ్రీ అమ్మవారిని దర్శించుకునేలా ఏర్పాట్లు చేశామన్నారు. సాధారణ భక్తులకు ఇబ్బంది కలగకుండా ఉదయం ఏడు నుండి 9 వరకు, మధ్యాహ్నం మూడు నుండి 5 గంటల వరకు విఐపి దర్శనాలుంటాయన్నారు. వృద్ధులు, దివ్యాంగులకు సాయంత్రం 4 నుండి 5 వరకు ప్రత్యేకంగా దర్శన ఏర్పాట్లు చేశామన్నారు. టోల్‌గేట్ ద్వారా కొండపైకి వెళ్ళి అమ్మవారిని దర్శించుకునేందుకు సిద్ధం చేసిన క్యూలైన్లతో పాటు ఇతర క్యూలైన్లలో ప్రతి 100 మీటర్లకు క్యూఆర్‌కోడ్‌తో ఫీడ్‌బ్యాక్ తెలిపే ఏర్పాట్లుంటాయన్నారు. 90శాతం సంతృప్తస్థాయి ప్రధానం అన్నారు. ప్రతి 50 మీటర్లకు అత్యవసర ద్వారాలేర్పాటు చేశామన్నారు. మోడల్ గెస్ట్‌హౌస్ నుండి కమాండ్ కంట్రోల్ కేంద్రానికి 500 సిసి టివిలను అనుసంధానం చేశామన్నారు. ఏఐ సాంకేతికత నుపయోగించి క్యూలైన్ల పర్యవేక్షణ చేస్తామన్నారు. మూలా నక్షత్రం రోజున ముఖ్యమంత్రి శ్రీ అమ్మవారికి ప్రభుత్వం తరపున పట్టువస్త్రాల సమర్పణ చేస్తారన్నారు. మొత్తం 35 సెక్టార్లలో పోలీస్, రెవెన్యూ, విఎంసి సిబ్బంది సెక్టార్ల వారీగా తక్షణం ఆయా సమస్యలపై స్పందించి చర్యలు తీసుకుంటారన్నారు.

> **నిత్యాన్నదానానికి విరాళం**
>
> దుర్గమ్మవారిఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన ఎం.ధర్మేంద్ర తమ కుటుంబ సభ్యులతో కలిసి రు.1,00,116ల విరాళాన్ని శనివారం ఆలయాధికారులకు అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసిన అధికారులు అనంతరం దుర్గమ్మ వారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు.

**పటిష్ట భద్రత: సిపి...**

దసరా ఉత్సవాల్లో భక్తులకు సేవలందించేందుకు పోలీస్ బృందాలతో పకడ్బంది ఏర్పాట్లు చేసినట్లు సీపీ రాజశేఖర్‌బాబు తెలిపారు.

**ఉదయం 10 నుండి అన్నప్రసాదం: ఈవో**

దుర్గమ్మ దర్శనానికి దసరా ఉత్సవాల్లో వచ్చే భక్తులకు ఉదయం పది గంటల వరకు పులిహోర, కట్టుపొంగలి, దద్దోజనం, సాంబారన్నం అందిస్తామని, ఉదయం 10 నుండి సాయంత్రం 4 వరకు భోజన ప్రసాదం అందిస్తామని, సాయంత్రం 4 నుండి ఉచిత ప్రసాద వితరణ జరుగుతుందని ఇఓ తెలిపారు. వినాయకుడి గుడి వద్ద నుండి మొత్తం 3 క్యూలైన్లు ఓం టర్నింగ్ వరకు వుంటాయని, అక్కడ ఉచిత దర్శనం 1 లైను, విఐపిలకు 1 లైను కలిపి 5 లైన్లు ద్వారా భక్తులకు దుర్గమ్మ దర్శన ఏర్పాటుందన్నారు. దుర్గమ్మవారు 11 రోజుల దసరా ఉత్సవాల్లో 11 అవతారాలతో భక్తులను అనుగ్రహిస్తారని ఈవో తెలిపారు.



## ఐసర్‌లో ఎర్లీకేరియర్ రీసెర్చ్ సింపోజియం

### బయాలజీ డేటా సైన్స్ రంగాల అనుసంధానం ఎంతో అవసరం

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తికి సమీపంలోని కేంద్ర ప్రభుత్వ సంస్థ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్ సారధ్యంలో శనివారం 'ఎర్లీకేరియర్ రీసెర్చ్ సింపోజియంను నిర్వహించారు. ఐసర్, ఐఐటీ, జర్మని అకడెమిక్ ఎక్సేంచ్ సర్వీస్, బంగ్లాదేశ్, భూటాన్, భారత్, నేపాల్ శ్రీలంకలకు చెందిన డాడ్ రీసెర్చ్ అంబాసిడర్ల నెట్ వర్క్ సహకారంతో ఈ కార్యక్రమాలను నిర్వహించినట్లు రిజిస్ట్రార్ ఇందర్ ప్రీత్ సింగ్ కోహ్లి వివరించారు. ఇంటి గ్రేటివ్ బయోసైన్సెస్-డేటా డ్రివన్ డిస్కవరి అనే అంశంపై నిర్వహించిన సదస్సులో బయాలజీ, డేటా సైన్స్ రంగాల అనుసంధానంపై చర్చలు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యక్తిగత వైద్య పద్ధతులు, వ్యాధి అంచనాలు, శాస్త్రీయ ఆవిష్కరణల్లో డేటా సైన్స్ ప్రాధాన్యత గురించి వివిధ రూపాల్లో చర్చించారు. ఈ సందర్భంగా హైదరాబాదు ఐఐటీకి చెందిన డాక్టర్ నాగరాజ్ గణపతి హార్వర్డ్ యూనివర్శిటికి చెందిన డాక్టర్ శ్రీయా శ్రీనివాసన్‌లు తమ పరిశోధనలను బయోమెడికల్, ఇంజనీరింగ్ రంగాల్లో వివరించారు. తిరుపతి ఐసర్‌కు చెందిన డాక్టర్ అంబ్రిష్ సక్సేనా, డాక్టర్ రఘునాథ్, ఓ రామభద్రన్‌లు ఔషధ అవిష్కరణలు, ట్రాన్స్‌లేషనల్ సైన్స్, మేధో సంపత్తి హక్కులపై ముఖ్యమైన అంశాలకు సంబంధించి చర్చించారు. బెంగళూరుకు చెందిన ఐబీఏబీ డాక్టర్ ఎస్ వెంబర్ మాలక్యూలర్ బయాలజీ, డేటా మైనింగ్స్‌పై సమీక్షించారు. ఈ సదస్సుకు అపోలో, వెంకటేశ్వర, పద్మావతి మహిళా యూనివర్శిటి, తిరుపతి ఐఐటీ, తిరుపతి ఐసర్‌ల నుంచి 200 మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. జర్మనీలో లభించే పరిశోధన అవకాశాలను విద్యార్థులకు పరిచయం చేస్తూ వివరించారు. ఈ సమావేశంలో డాక్టర్ వసుధారాణి, దేవనాధన్, డాక్టర్ పంచచారం మారియప్పన్, రిజిస్ట్రార్ ఇందర్ ప్రీతి సింగ్ కోహ్లి, లెఫ్టినెంట్ కల్నల్ కే.హిమాంశు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# '600 మంది డాన్సర్లతో అదిరిపోయే మాస్ సాంగ్

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను, రామ్ ఆచంట, గోపీ ఆచంట,14 రీల్స్ ప్లస్, ఎం తేజస్విని ప్రజెంట్స్ 'అఖండ 2: తాండవం' భాను మాస్టర్



కొరియోగ్రఫీలో 600 మంది డాన్సర్లతో అదిరిపోయే మాస్ సాంగ్ షూటింగ్

'గాడ్ ఆఫ్ ది మాసెస్' నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ దర్శకుడు బోయపాటి శ్రీను డైనమిక్ అండ్ పవర్ ఫుల్ ఫోర్త్ కొలాబరేషన్ లో మోస్ట్ అవైటెడ్ హైఆక్టేన్ సీక్వెల్ 'అఖండ 2: తాండవం'తో రాబోతున్నారు. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ ప్రాజెక్ట్‌ను ఎం తేజస్విని నందమూరి సగర్వంగా సమర్పిస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో వేసిన భారీ సెట్‌లో అదిరిపోయే మాస్ డాన్స్ నంబర్‌ను షూట్ చేస్తున్నారు. 600 మంది డాన్సర్లతో ఈ పాటను చాలా గ్రాండ్‌గా తెరకెక్కిస్తున్నారు.అఖండలో జై బాలయ్య సాంగ్‌కు కొరియోగ్రఫీ చేసిన భాను మాస్టర్, ఇప్పుడు ఈ పాటకు కూడా కొరియోగ్రఫీ చేస్తున్నారు. తమన్ అద్భుతమైన మాస్ నెంబర్ కంపోజ్ చేశారు. బాలయ్య మాస్ డ్యాన్స్ మూమెంట్స్ తో అదరగొడుతున్నారు. ఈ పాట థియేటర్లలో అభిమానులు, ప్రేక్షకులను ఉర్రూతలూగించేలా ఉండబోతోంది. ఈ సినిమా టీజర్ ఇప్పటికే ఇంటర్నెట్‌లో సంచలనం సృష్టించింది. నందమూరి బాలకృష్ణను మునుపెన్నడూ లేని విధంగా ఫెరోషియస్ అవతారంలో కనిపిస్తూ అభిమానులని ప్రేక్షకులని కట్టిపడేశారు. ఈ భారీ ప్రాజెక్ట్‌లో టాలీవుడ్ లక్కీ చార్మ్ సంయుక్త ముఖ్యపాత్రలో నటిస్తున్నారు. ఆది పినిశెట్టి ఓ కీలక పాత్రలో నటిస్తున్నారు. హర్షాలి మల్హోత్రా ఈ సినిమాతో టాలీవుడ్‌లోకి అడుగుపెడుతున్నారు. ఆమె కూడా స్టోరీలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారు.ఈ సినిమా కోసం అద్భుతమైన టెక్నికల్ టీం పని చేస్తోంది. ఎస్. థమన్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందించగా, సి. రాంప్రసాద్ డీవోపీగా వర్క్ చేస్తున్నారు. ఎడిటింగ్‌ను తమ్మిరాజు నిర్వహిస్తుండగా, ఏఎస్. ప్రకాష్ ఆర్ట్ డైరెక్టర్. నటీనటులు: గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, సంయుక్త, ఆది పినిశెట్టి, హర్షాలి మల్హోత్రాసాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: బోయపాటి శ్రీను,నిర్మాతలు: రామ్ ఆచంట, గోపి ఆచంట బ్యానర్: 14 రీల్స్ ప్లస్ సమర్పణ: ఎం తేజస్విని నందమూరి,సంగీతం: థమన్ ఎస్‌డి రాంప్రసాద్.

ఆశికా రంగనాథ్



## 'ఓజీ' నుండి ఉహించని సర్ప్రైజ్

ప్రపంచవ్యాప్తంగా ఉన్న పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులందరికీ ఒక పెద్ద సర్ప్రైజ్ వచ్చేసింది. 'ఓజీ' సినిమాలో పవన్ కళ్యాణ్ స్వయంగా పాడిన 'వాషి యో వాషి' అనే ప్రత్యేక గీతాన్ని తాజాగా చిత్ర బృందం ఆవిష్కరించింది. ఈ సర్ప్రైజ్ తో పవన్ కళ్యాణ్ అభిమానుల్లో ఉత్సాహం రెట్టింపు అయింది. ఇప్పటికే 'వాషి యో వాషి' అంటూ సామజిక మాధ్యమాలు మారుమోగిపోతున్నాయి. విడుదలైన క్షణాల్లోనే శ్రోతల మన్ననలు పొందుతూ ఈ గీతం సంచలనాలు సృష్టిస్తోంది. అభిమానులు దీనిని 'మెగా విందు' అని అభివర్ణిస్తున్నారు. అలాగే, ఈ మరపురాని సర్ప్రైజ్ అందించిన 'ఓజీ' చిత్ర బృందాన్ని అభినందిస్తున్నారు సంగీత మాంత్రికుడు తమన్ స్వరకర్తగా వ్యవహరిస్తున్న 'ఓజీ' చిత్రం నుండి ఇప్పటివరకు విడుదలైన గీతాలన్నీ విశేషంగా ఆకట్టుకున్నాయి. తాజాగా విడుదలైన 'వాషి యో వాషి' గీతం వాటిని మించేలా, మరింత శక్తివంతంగా ఉంది. 'ఓజీ' లో పవన్ కళ్యాణ్ వింటేజ్ స్టైలిష్ ఆరాకు సరిగ్గా సరిపోయేలా ఈ గీతముంది. థమన్ అద్భుతమైన స్వరకల్పన, పవన్ కళ్యాణ్ అద్భుతమైన గాత్రం కలిసి 'వాషి యో వాషి'ని మరుపురాని గీతంగా మలిచాయి. ముఖ్యంగా పవన్ కళ్యాణ్ అభిమానులను ఇది విందు భోజనంలా ఉంది.ఈ పాటకు అద్భుతమైన స్పందన లభిస్తోంది. ప్రతి బీట్



అభిమానుల హార్ట్ బీట్ ని పెంచేలా ఉంది. సాహిత్యం కూడా ఆకట్టుకుంటోంది. నిజమైన బాక్సాఫీస్ 'ఓజీ' పవర్ స్టార్ పవన్ కళ్యాణ్‌ను వెండితెరపై చూసేందుకు అభిమానులు వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నారు. పవన్ కళ్యాణ్ ఓజాస్ గంభీరగా గర్జించనున్న 'ఓజీ' చిత్రంలో ఇమ్రాన్ హాష్మి, ప్రియాంక అరుళ్ మోహన్, ప్రకాష్ రాజ్, శ్రియా రెడ్డి వంటి అద్భుతమైన తారాగణం ఉంది. ఈ చిత్రం సెప్టెంబర్ 25, 2025న ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది.తనని 'ఓజీ' అని ఎందుకు పిలుస్తారో 'వాషి యో వాషి' గీతంతో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మరోసారి నిరూపించారు. మరి కొద్ది రోజుల్లో బాక్సాఫీస్ దగ్గర. 'ఓజీ'. రూపంలో పవర్ స్టార్ తుఫాను చూడబోతున్నాం.

## 'ఇట్లు మీ ఎదవ ' టైటిల్ గ్లింప్స్

బ్లాక్ బస్టర్ డైరెక్టర్ బుచ్చిబాబు సానా లాంచ్ చేసిన సంజీవని ప్రొడక్షన్స్ 'ఇట్లు మీ ఎదవ' యూత్‌ఫుల్ టైటిల్ గ్లింప్స్ త్రినాథ్ కఠారి హీరోగా ఆయన స్వీయ దర్శకత్వంలో సంజీవని ప్రొడక్షన్స్ బ్యానర్ పై నిర్మాత బళ్లారి శంకర్ ఓ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌ని నిర్మిస్తున్నారు. మన తెలుగు అమ్మాయి సాహితీ అవాంచ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈ చిత్రానికి 'ఇట్లు మీ ఎదవ' అనే ఆసక్తికరమైన టైటిల్ పెట్టారు. వెయ్యేళ్ళు ధర్మంగా వర్ధిల్లు అనేది ట్యాగ్ లైన్.బ్లాక్ బస్టర్ డైరెక్టర్ బుచ్చిబాబు సానా ఈ సినిమా టైటిల్ గ్లింప్స్‌ని లాంచ్ చేసి యూనిట్ కి ఆల్ ది బెస్ట్ చెప్పారు.ఈ సందర్భంగా డైరెక్టర్ బుచ్చిబాబు సానా మాట్లాడుతూ,ఇట్లు మీ ఎదవ గ్లింప్స్ చూశాను, చాలా బావుంది. చాలా ఫన్నీగా వుంది. ప్రతి అబ్బాయికి ఈ టైటిల్ చిన్నప్పటి నుంచి కెరీర్ లో సెటిల్ అయిన తర్వాత కూడా అలాగే వుంటుంది, అలాంటి టైటిల్ పెట్టారు అంటూ నవ్వుకున్నారు. ఇది మంచి యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్, చూడటానికి చాలా బావుంది. 'ఇట్లు మీ ఎదవ ' టీం అందరికీ ఈ సినిమా మంచి పేరు తీసుకురావలని కోరుకుంటున్నాను అంటూ ఆల్ ది వెరీ బెస్ట్ చెప్పారు.ఈ చిత్రంలో తనికెళ్ల భరణి, గోపరాజు రమణ, దేవీ ప్రసాద్, మధుమణి, సురభి ప్రభావతి, తాగుబోతు రమేష్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు.ఈ చిత్రానికి ప్రముఖ సంగీత దర్శకులు పట్నాయక్ మ్యూజిక్ అందించడం విశేషం. ఇటీవల నాలుగు ఇంటర్నేషనల్ అవార్డ్స్ సాధించిన జగదీష్ చీకటి డీవోపీగా పని చేస్తున్న ఈ చిత్రానికి ఉద్ధవ్, ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు.ఈ చిత్రం షూటింగ్ పూర్తయింది. త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.తారాగణం: త్రినాథ్ కఠారి, సాహితీ అవాంచ, తనికెళ్ల భరణి, గోపరాజు రమణ, దేవీ ప్రసాద్, నవీన్ నేని, సురభి ప్రభావతి, మధుమణి, తాగుబోతు రమేష్, చలాకీ చంటి, జబర్దస్త్ నూకరాజు, జెమినీ సురేష్, డీడీ శ్రీనివాస్,రామజగన్,టెక్నికల్ టీం, రచన, దర్శకత్వం: త్రినాథ్ కఠారి,నిర్మాత: బళ్లారి శంకర్, బ్యానర్: సంజీవని ప్రొడక్షన్స్,డీవోపీ:త జగదీష్ చీకటి.సంగీతం: ఆర్‌పి పట్నాయక్: ఎడిటర్: ఉద్ధవ్,ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: మల్లికార్జున్ లైన్ ప్రొడ్యూసర్: బృంధావన్ కేతిరెడ్డి, కాస్ట్యూమ్ డిజైనర్: బృందావర్ధని అవ్వారు,పీఆర్వో: తేజస్వి సజ్జా .



## 'డ్యూడ్' నుంచి సాంగ్ రిలీజ్



ప్రదీప్ రంగనాథన్, మమిత బైజు, సాయి అభ్యాంకర్, కీర్తిశ్వరన్, మైత్రి మూవీ మేకర్స్ పాన్ ఇండియా ఫిల్మ్ 'డ్యూడ్' నుంచి సెకండ్ గేర్ బాగుండు పో రిలీజ్

వరుస బ్లాక్‌బస్టర్ విజయాలతో దూసుకుపోతున్న యంగ్ సెన్సేషన్ ప్రదీప్ రంగనాథన్ పాన్ ఇండియా మూవీ డ్యూడ్‌తో అలరించడానికి రెడీ అవుతున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రంతో కీర్తిశ్వరన్ డైరెక్టర్ గా పరిచయం అవుతున్నారు. 'ప్రేమలు' అద్భుతమైన విజయం తర్వాత ప్రదీప్ సరసన మమిత బైజు నటించగా, శరత్ కుమార్ కీలక పాత్ర పోషించారు. రీసెంట్‌గా రిలీజైన ఫస్ట్ సింగిల్ బూమ్ బూమ్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది.ఇప్పుడు మేకర్స్ సెకండ్ గేర్ బాగుండు పో సాంగ్ ని రిలీజ్ చేశారు. ప్రదీప్ రంగనాథన్ తను ప్రేమించిన అమ్మాయి ఛాయిస్ ని రెస్పెక్ట్ చేస్తూ తన లవ్ ఫీలింగ్స్ ని ప్రజెంట్ చేసే ఈ సాంగ్ ని సాయి అభ్యాంకర్ హార్ట్ టచ్చింగ్ మెలోడీగా కంపోజ్ చేశారు. సంజిత్, సాయి అభ్యాంకర్ వోకల్స్ అద్భుతంగా వున్నాయి. సరస్వతీ పుత్ర రామజోగయ్య శాస్త్రి రాసిన సాహిత్యం మనసుని హత్తుకునేలా వుంది. వినగానే కనెక్ట్ అయ్యే ఈ సాంగ్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.ఈ చిత్రానికి నికేత్ బొమ్మి సినిమాటోగ్రాఫర్, లతా నాయుడు ప్రొడక్షన్ డిజైనర్. భరత్ విక్రమన్ ఎడిటర్.ఈ దీపావళికి డ్యూడ్ కలర్‌ఫుల్, మ్యూజిక్‌తో కూడిన రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌ను అందించడానికి సిద్ధంగా ఉంది. ఈ చిత్రం అక్టోబర్ 17న తెలుగు, తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషలలో విడుదల కానుంది. తారాగణం: ప్రదీప్ రంగనాథన్, శరత్ కుమార్, మమిత బైజు, రోహిణి మొల్లేటి, హృదు హరూన్, ద్రవిడ్ సెల్వం.సాంకేతిక సిబ్బంది:రచన, దర్శకత్వం: కీర్తిశ్వరన్నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై రవిశంకర్‌సిఇఒ: చెర్రీ,ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: అనిల్ యెర్నేనిసంగీతం: సాయి అభ్యంకర్, సినిమాటోగ్రాఫర్: నికేత్ బొమ్మి,ప్రొడక్షన్ డిజైనర్: లతా నాయుడు,కాస్ట్యూమ్ డిజైనర్: పూర్ణిమా రామస్వామి,ఎడిటర్: భరత్ విక్రమన్,తమిళ పిఆర్‌ఓ: సురేష్ చంద్ర, సతీష్ తెలుగు పిఆర్‌ఓ: వంశీశేఖర్ ,మార్కెటింగ్: ఫస్ట్ షో.


## క్రేజీ.. 'కాంతార 1' కోసం దేవా.. వరదరాజ మన్నార్

కన్నడ సినిమా నుంచి ఈ ఏడాది అత్యంత ప్రతిష్టాత్మకంగా వస్తున్న అవైటెడ్ చిత్రమే 'కాంతార 1'. దర్శకుడు, హీరో రిషబ్ శెట్టి హీరోగా తెరకెక్కించిన ఈ సెన్సేషనల్ ప్రాజెక్ట్ పాన్ ఇండియా లెవెల్లో గట్టి ఇంపాక్ట్ చూపిస్తుంది అని చాలా మంది నమ్ముతున్నారు. ఇలా ఇటీవల అనౌన్స్ చేసిన ట్రైలర్ కోసం అంతా ఓ రేంజ్ లో ఎదురు చూస్తుండగా మేకర్స్ కాంతార 1 ట్రైలర్ కోసం పాన్ ఇండియా బిగ్ స్టార్స్ ని తీసుకున్నారు. ఇలా హిందీ కోసం హృతిక్ రోషన్ తమిళ్ కోసం శివ కార్తికేయన్ లని తీసుకోగా ఇక మలయాళం, తెలుగు వెర్షన్స్ రిలీజ్ కోసం సలార్ నటులు దేవా ప్రభాస్‌ని వరదరాజ మన్నార్ పృథ్వీ రాజ్ సుకుమారన్ లు విడుదల చేస్తున్నట్టుగా క్రేజీ అనౌన్సమెంట్ చేశారు. దీనితో ఈ రెండు భాషలు ట్రైలర్స్ ని ఈ ఇద్దరు ప్రాణ స్నేహితులు విడుదల చేయనున్నారని చెప్పవచ్చు. ఇక ఈ అవైటెడ్ ప్రీక్వెల్ ఈ అక్టోబర్ 1న రిలీజ్ కాబోతుంది.




## 'సంగీత్' చిత్రం నుండి గ్లింప్స్ విడుదల

ప్రముఖ యూట్యూబర్ నిఖిల్ విజయేంద్ర సింహ పుట్టినరోజు సందర్భంగా 'సంగీత్' చిత్రం నుండి నేడు నిర్మాతలు ఓ ప్రత్యేక గ్లింప్స్‌ను విడుదల చేశారు. 45 సెకన్ల నిడివి ఉన్న ఈ గ్లింప్స్, ఆద్యంతం ఆకట్టుకునేలా ఉంది. 'సంగీత్' అనేది తెలుగు రొమాంటిక్ కామెడీ సినిమా. ఈ చిత్రానికి సాద్ ఖాన్ దర్శకత్వం వహిస్తున్నారు. గతంలో ఆయన 'హంబుల్ పొలిటీషియన్ నోగ్రాజ్' అనే కల్ట్ పొలిటికల్ సెటైర్‌ను రూపొందించారు. లహరి ఫిల్మ్స్, ఆర్.బి. స్టూడియోస్ పతకాలపై నవీన్ మనోహరన్, చంద్రు మనోహరన్, స్రవంతి నవీన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి సాద్‌ఖాన్ తో పాటు సిద్ధాంత్ సుందర్ రచయితగా వ్యవహరిస్తుండగా, కళ్యాణ్ నాయక్ సంగీతం సమకూరుస్తున్నారు.'సంగీత్' చిత్రం నుండి విడుదలైన పుట్టిన రోజు గ్లింప్స్, నటుడిగా నిఖిల్ విజయేంద్ర



సింహ యొక్క అనేక కోణాలను హైలైట్ చేస్తుంది. అలాగే, ప్రేక్షకులను'సంగీత్' ప్రపంచంలోకి తీసుకొని వెళ్తుంది. వైవిధ్యమైన కథాంశం, అద్భుతమైన విజువల్స్‌తో సినీ అభిమానులకు విశేషంగా ఆకట్టుకుంటున్న ఈ గ్లింప్స్ సామాజిక మాధ్యమాల్లోనూ సంచలనం సృష్టిస్తోంది. ఈ సినిమా షూటింగ్ తుది దశలో ఉంది. త్వరలో నిర్మాతలు విడుదల తేదీని అధికారికంగా ప్రకటించనున్నారు. 'సంగీత్' చిత్రం యువతతో పాటు, కుటుంబ ప్రేక్షకులను కూడా మెప్పించేలా ఉంటుందని నిర్మాతలు తెలిపారు. చిత్రం: సంగీత్ కథా నాయకుడు: నిఖిల్ విజయేంద్ర సింహ రచన: సాద్ ఖాన్, సిద్ధాంత్ సుందర్ దర్శకత్వం: సాద్ ఖాన్.

## బ్రాండ్ అంబాసిడర్‌గా గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్




భారత్‌లో తొలిసారి జరుగబోతున్న ఆర్చరీ ప్రీమియర్ లీగ్(ఏపీఎల్)కు గ్లోబ్ ఐకాన్ రామ్‌చరణ్‌ను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమిస్తున్నట్లు జాతీయ ఆర్చరీ అసోసియేషన్(ఏఏఐ) అధికారిక ప్రకటనలో పేర్కొంది. న్యూఢిల్లీలోని యుమున స్పోర్ట్స్ కాంప్లెక్స్ వేదికగా అక్టోబర్ 2నుంచి 12వ తేదీ వరకు అరంగేట్రం ఏపీఎల్ జరుగనుంది.ఫ్రాంచైజీ ఆధారిత లీగ్‌గా జరుగబోతున్న టోర్నీలో ఆతిథ్య భారత్‌లోని పురుష, మహిళా కాంపౌండ్, రికర్వ్ ఆర్చర్లతో పాటు వివిధ దేశాల ఆర్చర్లను ఒక చోటుకు చేర్చనుంది. దేశీయ ఆర్చరీకి అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడంతో పాటు భారత ఒలింపిక్ మూమెంట్‌ను మరింత ముందుకు తీసుకుపోయే ఉద్దేశంతో లీగ్ ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. లీగ్‌లో మొత్తం ఆరు ఫ్రాంచైజీల్లో 36 మంది భారత టాప్ ఆర్చర్లతో సహా 12 మంది అంతర్జాతీయ ఆర్చర్లు పోటీపడనున్నారు. లైట్ల వెలుతురులో గతంలో ఎన్నడూ లేని విధంగా డైనమిక్ ఫార్మాట్ ద్వారా ఆర్చర్లు రికర్వ్, కాంపౌండ్ విభాగాల్లో పోటీపడనున్నారు.ఈ సందర్భంగా రామ్ చరణ్ మాట్లాడుతూ, ఆర్చరీ అనే క్రీడ. క్రమశిక్షణ, ఫోకస్, స్థితిస్థాపకతను కల్గి ఉంటుందన్న కారణంతో బంధం ఏర్పరుచుకోవడం జరిగింది. ఆర్చరీ ప్రీమియర్ లీగ్‌లో కలిసి కొనసాగడం గర్వంగా ఉంది. భారత ఆర్చర్లకు అంతర్జాతీయ వేదిక కావడమే కాదు గ్లోబల్ స్పాట్‌లైట్‌లో మెరిసే అవకాశం కల్పిస్తుంది. భవిష్యత్ అథ్లెట్లకు స్ఫూర్తిగా నిలిచేందుకు సిద్ధంగా ఉన్నాను అని పేర్కొన్నాడు.జాతీయ ఆర్చరీ అసోసియేషన్ అధ్యక్షుడు అర్జున్ ముండా స్పందిస్తూ, దేశంలోని వివిధ గ్రామాల్లో ఉన్న ఆర్చర్లకు ప్రతిభ నిరూపించుకునేందుకు ఏపీఎల్ వేదికగా ఉపయోగపడనుంది. దీనికి తోడు ఆర్చరీని మరో స్థాయిని తీసుకెళ్లేందుకు ఈ లీగ్ దోహదం చేస్తుంది. రామ్‌చరణ్ బ్రాండ్ అంబాసీడర్‌గా దేశంలోని మరింత మంది యువత ఆర్చరీ పట్ల ఆకర్షితమయ్యేందుకు ఆస్కారం ఉంటుంది అని అన్నారు.ఏఏఐ ప్రధాన కార్యదర్శి వీరేంద్ర సచ్‌దేవా మాట్లాడుతూ,దేశంలోని మిగతా లీగ్‌ల నుంచి స్ఫూర్తి పొందుతూ ఆర్చరీ లీగ్‌ను ఏర్పాటు చేశాం. ఇందులో ప్రొఫెషనల్ స్థాయికి తగ్గట్లు లీగ్ నిర్వహిస్తాం. ఇది కేవలం లీగ్ కాదు, భారత ఒలింపిక్ స్వప్నాన్ని చేరుకునేందుకు ఒక మెట్టుగా మారనుంది. రామ్‌చరణ్ ఎంపిక ద్వారా లీగ్‌కు ప్రపంచ వ్యాప్తంగా మెరుగైన ఆదరణ లభిస్తుందన్న నమ్మకం ఉంది అని అన్నారు.

## 'శివ' రీరిలీజ్ డేట్ ని అనౌన్స్ చేసిన కింగ్ నాగార్జున

1989లో విడుదలైన శివ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్ లో నిర్మాతలు అక్కినేని వెంకట్ సురేంద్ర యార్లగడ్డ నిర్మించారు. ఇండియన్ సినిమాను 'బిఫోర్ శివ' 'ఆఫ్టర్ శివ' గా రీడిఫైన్ చేసిన శివ గ్రేటెస్ట్ ఇండియన్ సినిమాల్లో ఒకటిగా నిలిచింది. నాగార్జున మాట్లాడుతూ, నాన్న ఎప్పుడూ సినిమాకి తరాలకు మించి జీవించే శక్తి ఉందని నమ్మారు. శివ అలాంటి ఒక చిత్రం. నవంబర్ 14న 'శివ' పూర్తిగా కొత్త అవాతర్‌లో 4కే డాల్బీ అట్మాస్‌తో మళ్ళీ బిగ్ స్క్రీన్ పైకి తీసుకురావడం కథలను ఎప్పటికీ సజీవంగా ఉంచాలనే నాన్న కలకు నివాళి. రామ్ గోపాల్ వర్మ దర్శకత్వంలో వచ్చిన కల్ట్ క్లాసిక్ 'శివ' మళ్లీ బిగ్ స్క్రీన్ అదరగొట్టడానికి సిద్ధమైంది. ఈసారి అద్భుతమైన 4కే విజువల్స్ తో పాటు, ఇప్పటి వరకు ఏ రీ రిలీజ్ సినిమాకు లేని విధంగా, డాల్బీ ఆట్మాస్ సౌండ్‌తో ప్రేక్షకులను అలరించబోతోంది. మోనో మిక్స్‌లో ఉన్న శివ సౌండ్‌ను అత్యాధునిక .. టెక్నాలజీతో రీమాస్టర్ చేసి, అడ్వాన్స్ డాల్బీ ఆట్మాస్‌లోకి మార్చారు. శివ ప్రత్యేకత అప్పుడు తన టైమ్స్ లోని సాంప్రదాయాలను ధైర్యంగా చెరిపేసిన విధానం మాత్రమే కాదు, అప్పట్లోనే చేసిన అత్యాధునిక సౌండ్ డిజైన్ లోనూ ఉంది. ఇప్పుడు రీరిలీజ్‌లో తీసుకొచ్చిన టెక్నాలజీ అప్‌గ్రేడ్స్‌తో ఈ సినిమా మరో కొత్త అనుభవాన్ని అందించబోతోంది.దర్శకుడు రామ్ గోపాల్ వర్మ మాట్లాడుతూ,ఈ సారి ప్రేక్షకులు ఇంతకుముందు ఎప్పుడూ వినని విధంగా, పూర్తిగా కొత్త అనుభూతిని పొందుతారు. ఆ అనుభవాన్ని చూడటానికి ఎదురుచూస్తున్నాను.

శివ 4కే డాల్బీ ఆట్మాస్ నవంబర్ 14 నుండి థియేటర్లలో గ్రాండ్ గా రిలీజ్ కానుంది.



# మళ్లీ వచ్చిన పూల పండుగ



పిల్లలు, పెద్దలు, వయస్సుతో సంబంధం లేకుండా ఆత్మీయానుబంధాలతో కలిసిమెలిసి, ఆడిపాడుకునే పండుగ బతుకమ్మ. మహాలయ అమావాస్య మొదలు తొమ్మిది రోజులు భక్తితో గౌరమ్మకు మహిళలు పూజలు చేసుకునే పండుగ. అశ్వయుజమాసంలో ప్రకృతంతా పచ్చదనంతో పుడమిపై నిండుముత్తైదువులా కొలువై ఉంటుంది. రంగురంగుల పువ్వులతో భూమి ఇంద్రధనస్సు చీరను చుట్టుకొన్నట్లు ఉంటుంది. తెలంగాణ ప్రాంతంలో చెప్పుకోదగ్గ ఆటపాటల పండుగే బతుకమ్మ ప్రపంచంలోనే ఎక్కడాలేని కనీవినీ ఎరుగని విధంగా ప్రకృతిపూల బతుకమ్మ పండుగను తెలంగాణలోనే జరుపుకోవడం విశేషం. ఈ పండుగ అశ్వజ మహాలయ అమావాస్యతో 'ఎంగిలిపూలు'పేరుతో మొదలై 'దుర్గాష్టమి'సద్దులబతుకమ్మతో ముగుస్తుంది. ప్రకృతితో మమేకమై జరుపుకునే ఈ తొమ్మిదిరోజుల పండుగ ఎంతో ప్రాచుర్యం ఉంది. తొమ్మిది రోజులపాటు బతుకమ్మను ఒక్కొక్కరోజు ఒకే పేరుతో పూజిస్తారు. ఈ తొమ్మిదిరోజులలో ఒక్కోరోజు ఒక్కో ప్రసాదం కూడా విశేషమే. ఎందుకంటే ఆరోగ్య ప్రదాయినిలా ఈ ప్రసాదాలు విశిష్టతను సంతరించుకునేలా ఉండడం ఈ పండుగలోని ప్రత్యేకత.

మొదటిరోజు జరుపుకునే పండుగ ఎంగిలిపూల బతుకమ్మలో నువ్వులు, బియ్యం, పిండి నూకలతో చేసి ప్రసాదం పెడతారు. రెండువరోజు అడుకుల బతుకమ్మ కోసం బెల్లం అటుకులతో ప్రసాదం చేస్తారు. మూడవరోజు ముద్దపప్పు బతుకమ్మకు ముద్ద పప్పు, పాలు బెల్లంతో ప్రసాదం చేస్తారు.

నాలుగవరోజు నానుబియ్యం బతుకమ్మకు నానుబియ్యం, పాలు బెల్లం పెడతారు. అయిదవరోజు అట్ల బతుకమ్మ రోజున అట్లుపోసి నైవేద్యంగా చేస్తారు. ఆరవరోజు అలిగిన బతుకమ్మ రోజున బతుకమ్మ ఆడరు. ఏడవరోజు వేపకాయల బతుకమ్మ రోజు బియ్యం పిండి వేయించి చిన్న ఉండలుగా చేసి ప్రసాదంగా పెడతారు. ఎనిమిదవరోజు వెన్నముద్దల బతుకమ్మ, తొమ్మిదవ రోజు సద్దుల బతుకమ్మ రోజున మలీదముద్దలు ప్రత్యేక ప్రసాదంగా పెడ్తారు. ఈ పండుగ కేవలం ఆడవారి పండుగ మాత్రమే కాదు. కుటుంబ సభ్యులందరి పండుగ. గుమ్మడి, తంగేడు, టేకు, కలువ, గునుగు, అల్లిపూలు, కట్లపూలను ఉపయోగించి రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చుతారు. మొక్కజొన్న, జొన్న సజ్జలు మినుములు, శనగలు, పెసర్లు, పల్లీలు, నువ్వులు, గోధుమలు, బియ్యం, బెల్లం పాలతో నైవేధ్యాలను ప్రతిదినం ప్రసాదాలుగా సమర్పించే విశిష్టత కలిగిన పండుగ బతుకమ్మ. తొమ్మిదిరోజులు (నవరాత్రులుగా) జరుపుకునే పండుగలో ప్రకృతిలో మమేకం కావడం, పోషక విలువలున్న ప్రసాదాలను నైవేద్యంగా చేసుకోవడం ఇవన్నీకూడా ఆరోగ్యాన్ని ఆనందాన్ని రెట్టింపు చేసేవి కావడం ఈ పండుగలోని రహస్యం.

డా.ఓరుగంటి సరస్వతి

# ఆడపడుచుల ఆత్మగౌరవం బతుకమ్మ

తెలంగాణ అంటే పల్లెల గుండెలో పూసిన పూల సుగంధం, తల్లి చెంత జలజలలాడే జలపాతం, ఆడపడుచుల గుండెల్లో గౌరవం కలగలిపిన గంగాజలమనే చెప్పాలి. ఈ నేలలో పుట్టిన ప్రతి పండుగకీ ఒక ప్రత్యేకత ఉంటుంది. కానీ అందులో బతుకమ్మ పండుగకు ఉన్న ఆధ్యాత్మికత, సామాజికత, సాంస్కృతికత మిగతా ఏ పండుగలోనూ కనిపించని విశిష్టత. పూలతోనే పూజలు జరపడం, ప్రకృతికి కృతజ్ఞతలు చెప్పుకోవడం, స్త్రీలకు ఒక ఉత్సాహం కలగజేయడం – ఇవన్నీ కలిపిన పండుగే బతుకమ్మ. ప్రతి ఇంటి అంచు మీద ఆడపడుచులు పూలను ఏరి కూర్చడం ఒకవైపు దైవభక్తి కాగా, మరోవైపు పల్లెల్లో సహజ వనరులను సంరక్షించే భావన.

**తొమ్మిది రోజుల పూలపండుగ ...** బతుకమ్మ తొలిరోజు ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై చివరగా సద్దుల బతుకమ్మతో ముగుస్తుంది. ఈ తొమ్మిది రోజుల్లో పల్లెల్లో కొత్త ఉత్సాహం పుడుతుంది. పువ్వులు మాత్రమే కాదు, ఆ పూల వెనుక ఉన్న ఔషధ గుణాలు మన ఆరోగ్యాన్ని కాపాడతాయి. రోజుకో రోజు అమ్మవారికి వేరు వేరు నైవేద్యాలు సమర్పించడం వెనుక శాస్త్రీయత దాగి ఉంటుంది. నువ్వులు, పల్లీలు, పెసర, బెల్లం, బియ్యం వంటి పదార్థాలతో చేసిన నైవేద్యాలు శరీరానికి శక్తినిస్తాయి. అందుకే ఈ పండుగను "ఆరోగ్య పండుగ" అని కూడా చెప్పుకోవచ్చు.

**మహిళల ఏకత్వానికి ప్రతీక..** బతుకమ్మ పండుగలో ధనికపేద అనే తేడా ఉండదు. ఎవరి స్తోమత ఉన్నా, ఒకే వలయంలో కలిసి కూర్చొని "బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో" అంటూ ఆడపడుచులు చేతులు కలపడం సమానత్వానికి గొప్ప ఉదాహరణ. స్త్రీలే ప్రధానంగా ఈ పండుగను నిర్వహిస్తారు. ఒకవైపు గౌరీదేవికి పూజలు జరిపి దైవాన్ని స్మరించుకుంటే, మరోవైపు వాయినాల ద్వారా బంధాలను బలపరుస్తారు. ఇది కేవలం ఉత్సవం మాత్రమే కాదు, స్త్రీల సామాజిక ఐక్యతకు చిహ్నం.

**ప్రపంచవ్యాప్త బతుకమ్మ..** ఇక నేటి రోజుల్లో బతుకమ్మ తెలంగాణకే పరిమితం కాదు. అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, యూరప్ దేశాల్లోనూ తెలంగాణ వాసులు బతుకమ్మను ఘనంగా జరుపుతున్నారు. విదేశాల్లో నివసించే ఆడపడుచులు తమ జాతి సంస్కృతిని అక్కడి మైదానాల్లో నిలబెట్టడం ఒక గర్వకారణం. ఇది తెలంగాణ సంస్కృతి ఎంత బలంగా వేరులు వేసుకుందో చెప్పే సాక్ష్యం.

**బతుకమ్మలోని సామాజిక సందేశం..** బతుకమ్మ పూలతో పూసిన ఒక పండుగ మాత్రమే కాదు. జీవన విలువల పాఠం కూడా ప్రతి పువ్వులోనూ ప్రకృతిని ఆరాధించడం, ప్రతి నైవేద్యంలోనూ ఆరోగ్యాన్ని పరిరక్షించడం, ప్రతి ఆటలోనూ ఐక్యతను నాటడం ఇవన్నీ మన సమాజాన్ని నిలబెట్టే బలమైన శక్తులు అందుకే బతుకమ్మను తెలంగాణ ఆత్మగా, ఆడపడుచుల గౌరవ సమాజ ఐక్యతకు చిహ్నంగా పరిగణిస్తారు.

**బతుకమ్మ - ప్రకృతితో మన సంబంధం..** తెలంగాణ నేలలో పుట్టిన పండుగల్లో బతుకమ్మ ఒక పూలతోరణం. ఈ పండుగలో ప్రధానంగా పూలకే ప్రాధాన్యం ఉంటుంది. కానీ ఆ పూల వెనక దాగి ఉన్న గాథలు మన సమాజానికి చాలా లోతైన అర్థాలను తెలియజేస్తాయి. పువ్వు అనేది ఒక అందం మాత్రమే కాదు, ప్రకృతి మనకు ఇచ్చిన ఆరోగ్య మూలం. బతుకమ్మ పేర్చే ప్రతి పువ్వులోనూ ఒక ప్రత్యేకత ఉంటుంది. తంగేడు ఆకులు జ్వరానికి మందు, గునుగు పువ్వులు చర్మరోగాలకు ఉపశమనం, చామంతి పూలు కంటి దృష్టి కోసం మేలు చేస్తాయి. ఇంత అందాన్ని, ఇంత ఔషధాన్ని ఒకే చోట కలపడం అనేది మన పూర్వీకుల బుద్ధి, జ్ఞానం.

**పల్లెల్లో పండుగ వైభవం:** బతుకమ్మ పండుగ అంటే పల్లెల్లో ఒక కొత్త ఊపిరి పుడుతుంది. పగటి పూట పొలాల్లో పని చేసిన ఆడపడుచులు సాయంత్రం ఇంటి ముందు కూర్చొని పూలను ఏరిసి బతుకమ్మ పేర్చుతారు. చిన్నపిల్లలు, పెద్దలు, వృద్ధులు – అందరూ చేరి వలయం వేసి ఆడుకునే దృశ్యం ఒక కళల వేదికలా ఉంటుంది. ప్రతి ఇంటి ముందు వెలిగే దీపాలతో, పూల పరిమళాలతో పల్లె మొత్తం ఒక రంగుల కాంతుల వేడుకగా మారిపోతుంది.



**వలసలోనూ బతుకమ్మ వెలుగు..**
నేడు విదేశాల్లో నివసించే తెలంగాణ వాసులు బతుకమ్మ పండుగను మరింత ఉత్సాహంగా జరుపుతున్నారు. అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, మధ్యప్రాచ్యం, యూరప్ దేశాల్లో బతుకమ్మ జాతరలతో తెలంగాణ జ్ఞాపకాలు సజీవంగా మారుతున్నాయి. కొత్త తరం పిల్లలకు తమ సంస్కృతిని పరిచయం చేయడంలో ఈ పండుగ ఒక సేతువుగా నిలుస్తోంది. పూలతో చేసిన వలయం ఒక చిహ్నం మాత్రమే కాదు, ప్రపంచాన్ని ఒక తాడుతో కట్టినట్లుగా మన సంస్కృతిని గట్టిగా పట్టిపడేస్తుంది.



**పాటలలో సమాజం ప్రతిబింబం:** బతుకమ్మ పాటలు కేవలం వినోదం కాదు. అవి ఒక సమాజపు చరిత్ర. పల్లెల్లో జరిగిన సంఘటనలు, అనుభవాలు, ఆనందాలు, దుఃఖాలు – అన్నీ పాటల్లో వినిపిస్తాయి. ఒక వైపు భక్తి గీతాల్లా ఉంటే, మరోవైపు సామాజిక చరిత్రను చెబుతాయి. ఎవరో ఒకరి కష్టసుఖాల్ని పంచుకోవడమే కాకుండా, భవిష్యత్తుకు దారి చూపే పాఠాలను కూడా నేర్పుతాయి.

**ఆడపడుచుల గౌరవం:** బతుకమ్మ పండుగలో ఆడపడుచులే ప్రధాన పాత్రధారులు. ఇది మహిళల ఆత్మవిశ్వాసానికి ఒక పునాది. వారు బతుకమ్మ చుట్టూ వలయాకారంలో ఆడుకోవడం కేవలం ఆట కాదు, సమానత్వానికి చిహ్నం. కులం, ధనం, వర్గం అనే తేడా లేకుండా అందరూ ఒకే స్థాయిలో కూర్చోవడం సమాజానికి ఇచ్చే బలమైన సందేశం.

**బతుకమ్మలో సమానత్వం సందేశం** బతుకమ్మ పండుగలో ఎవరు ధనవంతులు, ఎవరు బీదవారు అన్న తేడా ఉండదు. ఒకే వలయంలో కూర్చుని పాటలు పాడుకోవడం, నైవేద్యాలను ఇచ్చిపుచ్చుకోవడం సమానత్వానికి గొప్ప ఉదాహరణ. ఈ పండుగ ఒక సామాజిక సమైక్యతా పాఠం.

**తెలంగాణ గర్వచిహ్నం..** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తరువాత బతుకమ్మ పండుగ ఒక సాంస్కృతిక చిహ్నంగా నిలిచింది. ప్రతి సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే అధికారిక బతుకమ్మ ఉత్సవాలు ప్రపంచానికి తెలంగాణ ఆత్మను చూపిస్తున్నాయి. ఇది కేవలం పండుగ కాదు, ఇది మన భాష, మన సంస్కృతి, మన గర్వానికి ప్రతీక.

**బతుకమ్మ - భవిష్యత్తు పాఠం ..** నేటి వేళల్లో ప్రకృతి విలువలు మరచిపోతున్న తరుణంలో బతుకమ్మ మనకు ఒక పాఠం చెబుతుంది "ప్రకృతిని కాపాడండి, పువ్వులను పరిరక్షించండి, నీరు మట్టి విలువ తెలుసుకోండి." బతుకమ్మ అంటే పూల పండుగ మాత్రమే కాదు, జీవన పండుగ.

డా. చిటికెన కిరణ్ కుమార్

# నూనె చిట్లి మీద పడకుండా..



**వంట చేసే క్రమంలో చేతులు కాలడం చాలామంది మహిళలకు అనుభవమే! ముఖ్యంగా పోపు వేసేటప్పుడు నూనె చిట్టి చేతులు, ఒంటిపై పడుతుంటుంది. దీనివల్ల కూడా ఆయా భాగాల్లో బొబ్బలెక్కడం, కాలిన మరకలు ఏర్పడడం.. వంటివి జరుగుతుంటాయి. మరోవైపు కిచెన్ టైల్స్ పైనా ఈ నూనె మరకలు పడి జిడ్డుగా మారుతుంటుంది. మరి, ఇలా జరగకుండా ఉండాలంటే ఈ చిన్న చిన్న చిట్కాలు పాటిస్తే సరిపోతుందంటున్నారు. నిపుణులు...**

◆ నూనెకు, నీటికి పడదు. ఈ క్రమంలో ఆకుకూరలు, కూరగాయలు మొదలైనవి ముందుగానే కడిగి, కట్ చేసి గిన్నెలో లేదా జాలీ లాంటి పాత్రల్లో వేసుకుంటే సులభంగా ఆరిపోతాయి...

◆ నూనె బాగా వేడెక్కినా.. అందులో పోపు దినుసులు, ఇతర పదార్థాలు వేశాక చిట్లుతుంటుం అలాగే అవి త్వరగా మాడిపోతాయి కూడా! కాబట్టి మరీ ఎక్కువగా వేడెక్కకుండా చూసుకోవాలి.

◆. ఫ్రిజ్‌లో నిల్వ ఉంచిన కాయగూరల ముక్కలు, ఇతర పదార్థాల్లో తేమ నిలిచి ఉంటుంది. కాబట్టి వాటిని వెనువెంటనే నూనెలో వేసినా చిట్లే ప్రమాదం ఎక్కువ. కాబట్టి ముందుగానే వాటిని ఫ్రిజ్‌లో నుంచి తీసి గది ఉష్ణోగ్రత వద్ద ఉంచాలి. వాటిలోని చల్లదనం తగ్గాక.. వాడితే సమస్య ఉండదు. ◆ ఒక్కోసారి తొందరలో తడిగా ఉన్న పాత్రలోనే నూనె పోస్తుంటాం. దీనివల్ల కూడా నూనె చిట్లుతుంటుంది. కాబట్టి పాత్ర కాస్త వేడెక్కాక నూనె పోయడం మంచిది.

◆. చాలామంది వంట త్వరగా పూర్తి కావాలన్న ఉద్దేశంతో మంట పెంచేస్తుంటారు. దీనివల్ల నూనె బాగా వేడెక్కి చిట్లడంతో పాటు కూర కూడా మాడిపోతుంది. అందుకే తక్కువ మంటపై వండితేనే అటు రుచి, ఇటు సురక్షితం.

◆ అలాగే కిచెన్ ప్లాట్‌పామ్, స్టౌ బర్నర్స్, స్టౌ వెనుక వైపున్న టైల్స్, ర్యాక్స్ పై నూనె మరకలు పడకుండా ఉండేందుకు బేకింగ్ షీట్స్ అతికించవచ్చు.

◆ నూనె చిట్లి మీద పడకుండా, కిచెన్ ప్లాట్‌ఫామ్ జిడ్డుగా మారకుండా.. ఇప్పుడు వివిధ రకాల గ్యాడ్జెట్స్ మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి. ఇలాంటి వాటిని కూడా వినియోగించ్చు.

# షాంపూలో ఇవీ కలపొచ్చట !

**షాంపూను నేరుగా కాకుండా కొన్ని నీళ్లలో కలుపుకొని తలస్నానం చేయడం మనకు తెలిసిందే. అయితే కేవలం నీటిలోనే కాకుండా కొన్ని పదార్థాలనూ షాంపూలో కలుపుకొని తలస్నానం చేయచ్చంటున్నారు నిపుణులు. ఫలితంగా జుట్టు ఆరోగ్యం మెరుగుపడు తుందంటున్నారు.**



◆.రోజ్‌వాటర్‌లో షాంపూను కలిపి తలస్నానం చేస్తే కుదుళ్లలో దురద, అలర్జీ, ఇన్ఫెక్షన్.. వంటివి దూరమవుతాయి. అంతేకాదు.. జుట్టు మెత్తగా, పట్టుకుచ్చులా మెరుస్తుంది. ◆

షాంపూలో కాస్త ఎసెన్షియల్ ఆయిల్ కలిపి చూడండి. ఇలా చేయడం వల్ల జుట్టు రాలడం తగ్గి మరింత ఒత్తుగా పెరుగుతుంది. ◆ జుట్టు నిర్జీవంగా కనిపిస్తుంటే.. షాంపూలో నిమ్మరసం కలిపి చూడండి. వెంట్రుకలు నిగనిగలాడుతూ పట్టుకుచ్చులా మెరుస్తాయి.

◆. షాంపూ ్లలో కాస్త తేనె కలిపితే జుట్టు పొడిబారకుండా తేమను సంతరించుకుంటుంది. తేనె కుదుళ్లను ఆరోగ్యంగా మారుస్తుంది.



# ఆమెకు 'యంగ్ నేచురలిస్ట్' పురస్కారం

**తండ్రి రాజు. ఆయనకు వారసురాలిగా రాణి అయ్యిందామె. రోజూ ఉదయాన్నే తన సైన్యాన్ని వెంటబెట్టుకుని బయల్దేరుతుందామె. ఇంతకీ ఇది ఏ రాజ్యం సంగతో కాదు. అడవిని కాపాడు తున్న మున్‌మునీ పాయెంగ్ కథ!**

గడ్డిలో పరిగెడుతూ తూనీగలతో ఆడటం... వరదల దాటికి చెట్లన్నీ కొట్టుకుపోతే అడవి జంతువులొస్తాయని ప్రాణభయంతో బతకడం... రెండూ మున్‌మునీకి పరిచయమే. అప్పుడు నాన్న చెప్పిన ప్రతి చెట్టూ ఓ రక్షణ కవచమే, మనకు బంధువే అన్నమాట ఆమె మనసులో నాటుకుపోయింది. అందుకే వాటిని బంధువుల్లా భావిస్తుంది. వాటిని రక్షించాలని కంకణం కట్టుకుంది మున్‌మునీ పాయెంగ్. ఈమెది అసోంలోని మజులీ. తండ్రి జాదవ్ పాయెంగ్‌కి 'ఫారెస్ట్ మ్యాన్ ఆఫ్ ఇండియా' అని పేరు. పద్మశ్రీ అవార్డు గ్రహీత కూడా. 1300 ఎకరాల బీడుభూమిని అడవిగా మార్చిన ఘనత ఆయనది. ఆయన్ని చూస్తూ పెరిగిన మునమునీ తండ్రి బాటలోనే నడుస్తోంది.'సెయుజ్ డోరోనీ' (పచ్చని భూమి అనర్థం) పేరుతో ఓ సంస్థని స్థాపించి ఓ బృందాన్ని నడిపిస్తోంది.



మహిళలు, పిల్లలు, యువత అందరూ దీనిలో భాగమే. రోజూ ఉదయాన్నే మొక్కలు, భోజనం సంచుల్లో సర్దుకుని ఓ చిన్ని పడవలో బయల్దేరుతుంది మున మునీ. కారణంగా కొట్టుకుపోయిన మొక్కల స్థానంలో వాటిని నాటుతుంది, నాటిస్తోంది. ఆమె లక్ష్య రోజుకు మూడు వేల మొక్కలు. 2022లో ప్రారంభమైన ఈ ప్రయాణం నిర్విఘ్నంగా కొనసాగిస్తోంది. 25ఏళ్ల మున్‌మునీ. అలాగని ఏవి పడితే అవి నాటదు. స్థానిక రకాలనే ఎంచుకుంటుంది. నర్సరీల్లోవాటిని పెంచి, ఆపై నాటడానికి తీసుకెళ్తుంది. రెండేళ్లలోనే పది లక్షలకు పైగా మొక్కలు నాటించింది. స్థానికులు ఆమెను ప్రేమగా 'ఫారెస్ట్ క్వీన్' అని పిలుచుకుంటారు. 'ఈ భూమిని పచ్చదనంతో నింపాలి. అందరికీ ప్రాణవాయువు అందించాలననది నాన్న కోరిక. ఆయన వారసురాలిగా దాన్ని కొనసాగిస్తున్నా. వరదలొచ్చి భూమి కొట్టుకుపోవడం, దాంతో ఏనుగులు ఊళ్లల్లోకి రావడం, జనాలపై దాడి చేయడం వంటివి ఎన్నోసార్లు చూశా. ఎవరో వచ్చి పరిస్థితిని బాగుచేస్తారని కూర్చుంటే ఎలా? అందుకే మొక్కలు పెంచే బాధ్యత తీసుకున్నా. చిన్నపిల్లల్నీ భాగస్వాములను చేస్తున్నా. దీంతో తరవాతి తరాలకు విత్తనాలు సేకరించడం, మొక్కలు నాటడం వంటివి తెలుస్తాయి. వాళ్లూ అడవులను సృష్టించాలని కాదు, కనీసం చుట్టుపక్కల ప్రాంతా న్నైనా పచ్చదనంతో నింపుతారనే ఆశ అంటోన్న మున్‌మునీ 'యంగ్ నేచురలిస్ట్' పురస్కారాన్నీ అందుకుంది.

**చెలి చిట్కా**

ఓ రాత్రంతా కమలా, బత్తాయి పళ్ళతొక్కలు నీటిలో నాన వేసి ఆ నీటితో స్నానం చేస్తే ఘుమఘుమ లాడుతూ ఒళ్ళు మిల మిలా మెరుస్తుంది.

# గ్యాప్ వచ్చిందా !

ఎంత చదువుకున్నా... ఏ స్థాయి ఉద్యోగం చేస్తున్నా... పిల్లలు, కుటుంబ బాధ్యతల కోసం ఉద్యోగానికి విరామం ఇవ్వాలనుకునే మహిళలు చాలామందే. కొన్నాళ్లయ్యాక తిరిగి కెరియర్ నిలబెట్టుకోవాలన్న ఆలోచనలు వస్తున్నా... కొత్త కొలువుని తిరిగి సంపాదించుకోగలమా అన్న భయం... మారిన పరిస్థితుల్లో నెట్టుకురాగలమా అన్న అపోహ మనసుని తొలిచేస్తుంటాయి. ఇలాంటప్పుడు ఈ సూత్రాల్ని పాటిస్తే వీటన్నింటినీ అధిగమించేయొచ్చు.



తిరిగి ఉద్యోగ ప్రయత్నాలు చేసేటప్పుడు తప్పకుండా మీరు విరామం తీసుకున్న కాలంలో వచ్చిన మార్పుల్ని అర్థం చేసుకోవాలి. సాంకేతికత, కొత్త మార్కెట్... వంటివాటిపై అవగాహన తెచ్చుకోవాలి. అవసరమైతే వాటిల్లో తగిన నైపుణ్యం కోసం శిక్షణ తీసుకోవాలి. గతంలో చాలా ఇంటర్వ్యూలకు హాజరైనా... విరామం తర్వాత ముఖాముఖికి హాజరవ్వాలంటే కొంత జంకు ఉంటుంది. అదనపు అర్హతల పై దృష్టిపెట్టండి. అప్పుడేట్గా ఉండండి. గతం గురించి ఆలోచించొద్దు. ఇదే మీ మొదటి ఇంటర్వ్యూ అనుకోండి. ఇందుకోసం మిమ్మల్ని మీరు కొత్తగా మార్చుకోండి. అద్దం ముందు నిలబడి సాధన చేయండి. అవసరమైతే నిపుణుల సాయంతో కొంత శిక్షణ తీసుకోండి. సీనియర్ల సలహాలూ స్వీకరించండి..

ఉద్యోగ సభతలలో పోటీ సహజం మరి అందరిలోనూ మీరు మేటిగా నిలబడాలంటే మీ ప్రత్యేకతలు ఇంటర్వ్యూ చేసేవారికి తెలియాలిగా. అందుకోసమే కొత్తగా రెజ్యూమెను తయారుచేయండి. అది ఎవరినో కాపీ కొట్టినట్లుగా కాకుండా నిజాయితీగా, క్లుప్తంగా, క్రియేటివ్‌గా ఉండాలి. అప్పుడు ఏ జంకూ లేకుండా కొత్త ఉద్యోగానికి ప్రయత్నించొచ్చు.

కొంత విరామం తర్వాత ఉద్యోగం కోసం ప్రయత్నించేటప్పుడు ఆందోళన ఉండటం సహజమే. అలాగని ప్రయత్నించకుండా భయపడటం అనవసరం. మీరు గతంలో సాధించిన విజయాలను గుర్తు పెట్టుకోండి. భవిష్యత్తులో బిడ్డ ఆలనా పాలనా చూసుకుంటూనే ఉద్యోగం చేయాల్సి రావొచ్చు. అందుకు మీరేవిధంగా సన్నద్ధమయ్యారో, సమన్వయం చేసుకోగలరో కూడా చెప్పాల్సి రావొచ్చు. కాబట్టి వాటన్నింటికీ సూటిగా, స్పష్టంగా సమాధానాలు చెప్పగలిగితే మీరనుకున్నది సాధించొచ్చు.

# చినుకుల్లో రసం రుచిగా..

**వర్షాలు పడుతూ కాస్త చల్లగా ఉన్నప్పుడు నోటికి ఘాటుగా వేడి వేడి అన్నంలో కమ్మగా కలిసిపోయే రసం ఎంత బాగుంటుందో! మరి సింపుల్‌గా ఇలాంటి పాత, కొత్త రసాలను చేసేయండి.**

## మిరియాలు - వాము

గోరువెచ్చని నీటిలో చిటికెడు ఉప్పు వేసి చింతపండు నానబెట్టాలి. కడాయి వేడయ్యాక చెంచా ధనియాలు, రెండు చెంచాల మిరియాలు, రెండు ఎండుమిర్చి, చిటికెడు జీలకర్ర, రెండు వెల్లుల్లిరెబ్బలు, కాసింత కరివేపాకు వేసి సన్నని మంటపై కొద్దిసేపు వేయించాలి. చల్లారాక ఆ చంచుకుని పక్కన పెట్టాలి.



తర్వాత అదే కడాయిలో రెండు స్పూన్ల నూనె పోసి, జీలకర్ర, శనగపప్పు, మినపప్పు, ఎండుమిర్చి, కరివేపాకు, ఇంగువ వేసి చిటపటలాడనివ్వాలి. టమాట ముక్కలు చేసి వేసుకుని మగ్గనిచ్చి.. దంచిన మిశ్రమం, కొద్దిగా అల్లం తరుగు, పసుపు, వేసి సన్నని మంటపై మరగనిచ్చి దించేసుకోవాలి. ఇదే పద్ధతిలో మిరియాల బదుల వాము వేస్తే వాముురసం సిద్ధమైపోతుంది. వామాకులతోనూ ఈ రసాన్ని కాచుకోవచ్చు.

## క్యారెట్ - బీట్‌రూట్‌తో...

మూడు క్యారెట్లను తురిమి పక్కకు పెట్టుకోవాలి. రెండు ఉల్లిపాయలు, మూడు పచ్చిమిర్చి, రెండు ఎండుమిర్చి, ఐదు వెల్లుల్లి రెబ్బలు, కొద్దిగా జీలకర్ర, రెండు రెబ్బలు కరివేపాకు, కొద్దిగా పుదీనా, ఉప్పు కారం కచ్చాపచ్చాగా దంచుకోవాలి. తర్వాత కడాయిలో రెండు స్పూన్ల నూనె పోసి వేడయ్యాక చిటికెడు జీలకర్ర, చెంచా మినపప్పు, ఒక రెబ్బ కరివేపాకు, తురిమిపెట్టుకున్న క్యారెట్ వేసి సన్నని మంటపై ఉడకనివ్వాలి. ఆపైన దంచుకున్న మిశ్రమాన్ని వేసి మొత్తం కలిసేలా కలిపి చిటికెడు పసుపు వేసి కాసేపయ్యాక చింతపండు రసం పోసి, రుచికి సరిపడా ఉప్పుకారం వేసి మరగనివ్వాలి. కాసేపు మరిగాక కొత్తిమీర వేసి దించేసుకోవాలి. ఇదే పద్ధతిలో బీట్‌రూట్ తురుముతోనూ చేయవచ్చు.



## టొమాటో రసం

4 పండిన నాటు టొమాటోలు, చిన్న కట్ట కొత్తిమీరకాడలు, నల్లమిరియాలు, వెల్లుల్లి, కరివేపాకు, చింతపండు, పచ్చిమిర్చి చీలికలు, పసుపు, రాళ్ళరావు. టొమాటో ముక్కల్లో కొత్తిమీర కాడలు వేసి గట్టిగా పిండుతూ రసాన్ని తీయండి. తరువాత మిగిలిన పిప్పి తీసేసి రసంలో నీళ్ళుపోసి ఉంచుకోండి. జీలకర్ర, మిరియాలు, వెల్లుల్లి, కరివేపాకు వేసి కచ్చపచ్చగా దంచుకోండి. గిన్నెలో టొమాటో రసం పోసి ఇందులో పచ్చిమిర్చి చీలికలు వేసి మూతపెట్టి పచ్చిమిర్చి మెత్తబడే దాకా మరిగించాలి. పచ్చిమిర్చి మగ్గగానే జీలకర్ర మిరియాలు ముద్దా, పసుపు, ఉప్పు వేసి మీడియం ఫ్లేమ్ మీద ఒక పొంగు ఒక పొంగు రానిచ్చి స్టవ్ ఆపేయాలి.






### శాఫ్ ఫుట్‌బాల్ టోర్నీలో

# సెమీఫైనల్‌కు భారత్

## భూటాన్‌పై 1-0తో గెలుపు

**న్యూఢిల్లీ:** భూటాన్‌పై విజయంతో భారత్ శాఫ్ అండర్ 17 ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో సెమీఫైనల్‌కు చేరుకుంది. కొలంబోలోని రేస్‌కోర్స్ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరిగిన తమ రెండవ గ్రూప్ బి మ్యాచ్‌లో భూటాన్‌ను 1-0 తేడాతో ఓడించింది. ఈ విజయంతో, రెండు మ్యాచ్‌ల్లో ఆరు పాయింట్లతో ఉన్న భారత్ పురుషుల జట్టు ఛాంపియన్‌షిప్-2025 సెమీ ఫైనల్లో తన స్థానాన్ని పదిలం చేసుకుంది. రెండవ అర్ధభాగంలో సూపర్‌సబ్ రహాన్ అహ్మద్, 57వ నిమిషంలో మ్యాచ్ యొక్క ఏకైక గోల్ చేసి, భారత్‌కు విజయాన్ని అందించడంలో కీలకంగా వ్యవహరించాడు. అంచనాల కంటే మించి భూటాన్ దృఢంగా ఉండటంతో ఊహించిన దానికంటే బ్లూ కోల్ట్స్ గట్టి సవాలును ఎదుర్కొంది. తొలి అర్ధభాగంలో భారత్ తన ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. కానీ భూటాన్



జట్టు ధీటుగా ఎదుర్కొంది. 27వ నిమిషంలో కామ్గోహావో డౌంగెల్ అద్భుతమైన వాంగ్ఖైరక్పామ్ గున్లీబా క్రాస్ నుండి హెడర్ ద్వారా గోల్ యత్నం చేసినా అది సాధ్యం కాలేదు. కెప్టెన్ డెన్నీ సింగ్ వాంగ్‌ఖేమ్ 37వ నిమిషంలో శక్తివంతమైన క్రాస్‌ను తిప్పాడు. చివరికి 58వ నిమిషంలో ఆట మలుపు తిరిగింది. రహాన్ అహ్మద్ అప్రమత్తంగా వ్యవహరించి భారత్‌కు ఆధిక్యాన్ని అందించాడు. అంతేకాకుండా రహాన్ భూటాన్‌కు నిరంతరం ముప్పుగా నిలిచి భూటన్‌ను కట్టడి చేయడంతో భారత్ విజయం సాధించింది. తదుపరి మ్యాచ్‌లో భారత్ ఈ నెల 22, సోమవారం పాకిస్తాన్‌తో తలపడనుంది. ఈ ఆటలో గెలిచిన జట్టు గ్రూప్ బి లో అగ్రస్థానంలో ఉంటుంది.

### వరల్డ్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో

# ఖాళీ చేతులతో అథ్లెట్లు

## పతకం లేకుండా ముగిసిన భారత్ ప్రచారం

**న్యూఢిల్లీ:** ప్రపంచ అథ్లెటిక్స్ కప్ షిప్-2025లో భారత్ అథ్లెట్లు నిరాశపరిచారు. ఒక్క పతకం కూడా సాధించలేక ఖాళీ చేతులతో తిరిగి వచ్చారు. టోక్యోలో చివరి రోజు శనివారం జరిగిన పురుషుల 20 కి.మీ రేస్‌వాక్‌లో సెర్విన్ సెబాస్టియన్ 31వ స్థానంలో నిలిచాడు. దీంతో ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భారతదేశం ప్రచారం




శనివారం ముగిసింది. గ్లోబల్ ఈవెంట్‌లో పోటీలో ఉన్న చివరి భారతీయుడు సెర్విన్, రేసును 1:23.03 సెకన్లలో ముగించాడు. ఈ ఏడాది మే లో అతని వ్యక్తిగత మరియు సీజన్ అత్యుత్తమ సమయం 1:21.14 సెకన్ల కంటే ఇది దాదాపు రెండు సెకన్లు తక్కువ. కాగా మూడు ఎడిషన్లలో భారత ట్రాక్ మరియు ఫీల్డ్ స్టార్లు ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌ల నుండి ఖాళీ చేతులతో తిరిగి రావడం ఇదే మొదటిసారి. ఈ ఛాంపియన్‌షిప్‌లో భారత్ తరపున పతకం సాధిస్తాడని ఆశించిన నీరజ్ చోప్రా పురుషుల జావెలిన్ త్రో ఫైనల్‌లో నిరాశపరిచి 8వ స్థానంలో నిలిచాడు. అలాగే ప్రస్తుత ఒలింపిక్ ఛాంపియన్ అర్షద్ నదీమ్ పోడియం వెలుపలే నిష్క్రమించాడు. సచిన్ యాదవ్ జావెలిన్ త్రో ఫైనల్‌లో 86.27 మీటర్ల వ్యక్తిగత అత్యుత్తమ దూరంతో నాల్గవ స్థానంలో నిలిచాడు. పురుషుల హైజంప్‌లో సర్వేష్ కుషారే 6వ స్థానంలో నిలిచాడు. ఫైనల్‌లో అతను 2.28 మీటర్ల ఎత్తుతో వ్యక్తిగత ఉత్తమ ప్రదర్శనను కూడా నమోదు చేశాడు. మహిళల 800 మీటర్ల పరుగులో పూజా కూడా 2:01.03 సెకన్లలో పూర్తి చేయడంతో భారత్ తరపున ఒక్క పతకాన్ని కూడా సాధించలేకపోయారు.

### నేడు రెండో

# పోరు

## రిఫరీగా మళ్లీ పైక్రాఫ్ట్

### భారత్, పాక్ మధ్య హై ఓల్టేజ్ మ్యాచ్

**న్యూఢిల్లీ:** 2025 ఆసియా కప్‌లో భారత్ వర్సెస్ పాకిస్తాన్ ఈ నెల 21న మరోసారి తలపడనున్నాయి. గ్రూప్ ఎ నుంచి సూపర్ 4 దశకు అర్హత సాధించిన భారత్, పాకిస్తాన్ హై ఓల్టేజ్ మ్యాచ్‌లో మరోసారి ఢీ కొట్టనున్నాయి. గ్రూప్ దశలో ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ భారత్ విజయం సాధించగా, పాకిస్తాన్ ఆడిన మూడు మ్యాచ్‌ల్లో రెండింటిలో గెలిచి, గ్రూప్ దశలో ఆడిన ఒక మ్యాచ్‌లో భారత్‌తో ఓడిపోయింది. దీంతో ఈ మ్యాచ్‌లో పుంజుకోవాలని పాక్ చూస్తుండగా, మరో విజయంతో ఫైనల్ వైపు తన స్థానాన్ని బలోపేతం చేసుకోవాలని భారత్ చూస్తోంది. ఈ నేపథ్యంలో భారత్, పాక్ మధ్య జరిగే ఈ సూపర్ ఫోర్ మ్యాచ్ ఫస్ట్ మ్యాచ్ కంటే మరింత ఉత్కంఠంగా ఉండనుంది. కాగా ఈసారి పాక్‌కు భారీ పంచ్ పడింది. ఈ టోర్నీలో భారత్ తో గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌లో చోటు చేసుకున్న షేక్ హ్యాండ్ వివాదంలో పాక్ క్రికెట్ బోర్డు (పిసిబి) మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్‌ను టార్గెట్ చేసిన విషయం తెలిసిందే. టాస్ సమయంలోను, మ్యాచ్ అయిపోయాక భారత్ ఆటగాళ్లు పాక్ ప్లేయర్లకు షేక్ హాండ్ ఇవ్వలేదు. దీన్ని అవమానంగా భావించిన పిసిబి భారత్ ఆటగాళ్లను ఏమీ చేయలేక, మ్యాచ్ రిఫరీ పైక్రాఫ్ట్‌పై పడింది. భారత్ ఆటగాళ్ల పట్ల పక్షపాతంగా రిఫరీ వ్యవహరించి, క్రీడా స్ఫూర్తికి విరుద్ధంగా ప్రవర్తించాడని ఆరోపించింది. ఈ విషయాన్ని హైలెట్ చేస్తూ రిఫరీ పైక్రాఫ్ట్‌ను ఆసియా కప్ నుండి తొలగించాలని డిమాండ్ చేసింది. లేకుంటే యూఏఈతో మ్యాచ్ ఆడబోమని, టోర్నీని బాయ్‌కాట్ చేస్తామని బెదిరిస్తూ ఐసీసీకి లేఖ రాసింది. దీంతో ఆసియా కప్ టోర్నీని బాయ్‌కాట్ చేయాలనుకుంటే భారీ మొత్తంలో ఫెనాల్టీగా నగదు చెల్లించాలని వార్నింగ్ పాక్‌కువార్నింగ్ ఇచ్చింది. అంతేకాకుండా భారత్, పాక్ మధ్య జరిగే మ్యాచ్‌కు మళ్లీ పైక్రాఫ్ట్‌నే రిఫరీగా నియమిస్తూ ఐసీసీ న్ణియం తీసుకుని పాక్‌కు గట్టి షాక్ ఇచ్చింది.

### ఒమన్‌పై గెలిచినా బౌలింగ్‌లో

# టీమిండియా ఫెయిల్

## ఆసియా కప్‌లో ముగిసిన గ్రూప్ దశ

**న్యూఢిల్లీ:** ఆసియా కప్ 2025లో టీమిండియా గ్రూప్ దశను విజయంతో ముగించింది. ఒమన్‌తో జరిగిన చివరి నామమాత్రపు మ్యాచ్‌లో టీమిండియా 21 పరుగుల తేడాతో గెలిచింది. దీంతో భారత్, పాకిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్ సూపర్ 4 దశకు చేరుకున్నాయి. ఒమన్ పై విజయంతో గ్రూప్ ఎ లో మొదటి స్థానంలో భారత్, పాకిస్తాన్ రెండవ స్థానంలో నిలిచింది. ఇక ఈ మ్యాచ్‌లో టీమిండియా గెలిచింది కానీ, ఇది టీమిండియా స్థాయి విజయం కాదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ముఖ్యంగా బౌలింగ్‌లో టీమిండియా దారుణంగా విఫలం అయిందనే అపవాదు క్రికెట్ వర్గాల నుంచి వస్తున్నాయి. అందుకు కారణం టీమిండియా బౌలింగ్ ఎటాక్‌ను పసికూన ఒమన్ టీమిండియాను ఎంతో సమర్థవంతంగా ఎదుర్కొని కేవలం 4 వికెట్లు మాత్రమే కోల్పోయి 167 పరుగులు చేసింది. ఈ మ్యాచ్‌లో టీమిండియా స్టార్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రాతో పాటు వరుణ్ చక్రవర్తికి రెస్ట్ ఇచ్చారు. అయినా కూడా హార్ధిక్ పాండ్యా, అర్షదీప్ సింగ్, హర్షిత్ రాణా, కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్, శివమ్ దూబేతో కూడిన మంచి బౌలింగ్ లైనప్ ఉందని అంతా అనుకున్నారు. కానీ 188 పరుగుల టార్గెట్‌ను ఒమన్ ముందు ఉంచిన టీమిండియా ప్లేయర్లు పవర్ ప్లేలో ఒక్క వికెట్ కూడా తీయ్యలేకపోవడం వారి ప్రదర్శనకు అద్దం పడుతోంది. మొత్తం 20 ఓవర్లలో కేవలం 4 వికెట్లు మాత్రమే పడగొట్టగలిగారు. ఒమన్ టాపార్డర్ బ్యాటర్లు చాలా అద్భుతంగా ఆడారు. అందులో ఎలాంటి డౌట్ లేదు. కానీ, టీ20లో వరల్డ్ ఛాంపియన్‌గా ఉన్న జట్టు ఓ ఇద్దరు బౌలర్లు బుమ్రా, వరుణ్ చక్రవర్తికి రెస్ట్ ఇస్తే బౌలింగ్ ఇంత వీక్‌గా మారుతుందా అనే డౌట్ ఇప్పుడు పెద్ద చర్చనీయాంశంగా మారింది. మొత్తంగా 8 మంది బౌలర్లను కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ప్రయోగించాడు. కానీ, వారిలో కేవలం టాప్ 4 మాత్రమే ఒక్కో వికెట్ తీసుకున్నారు. ఆరుగురు




బౌలర్లు 8కి పైగా ఎకానమీ నమోదు చేశారు. ఇది ఒక ఛాంపియన్ టీమ్ బౌలింగ్ ఎటాక్ లాగా అయితే అనిపించలేదని ప్రతి భారతీయ క్రికెట్ అభిమానే కాకుండా భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు సభ్యులు సైతం ఫీల్ అవుతున్నాడు. ఒమన్ లాంటి టీమ్ మనపై 4 వికెట్ల నష్టానికి 167 పరుగులు చేస్తే, పెద్ద టీమ్స్ ఎలా ఆడతాయంటూ ప్రశ్నలు వస్తున్నాయి.

### చైనా మాస్టర్స్ ఫైనల్‌కు

# సాత్విక్-చిరాగ్ జోడీ



**న్యూఢిల్లీ:** చైనా మాస్టర్స్-2025లో భారత్ పురుషుల డబుల్స్ జోడీ రాంకిరెడ్డి సాత్విక్ సాయిరాజ్-శెట్టి చిరాగ్ ఫైనల్‌కు చేరుకున్నారు. శనివారం జరిగిన మ్యాచ్‌లో సాత్విక్-చిరాగ్ జోడీ 21-17, 21-14 తేడాతో ఆరోన్ చియా-సోహ్ వూయ్ యిక్‌లను ఓడించింది. కాగా హాంకాంగ్ ఓపెన్‌లో ఫైనల్‌కు చేరుకున్న తర్వాత, ఈ భారత్ జోడీ 41 నిమిషాల సెమీఫైనల్ పోరులో మలేషియా ద్వయాన్ని ఓడించి బిడబ్ల్యూఎఫ్ టూర్‌లో వరుసగా ఫైనల్‌కు చేరుకుంది. రాంకిరెడ్డి మరియు శెట్టి చివరిసారిగా ఈ టూర్‌లో వరుసగా ఫైనల్స్‌కు చేరారు. జనవరి 2024లో ఈ షట్లర్లు మలేషియా ఓపెన్, ఇండియా ఓపెన్‌లలో రన్నరప్‌గా నిలిచారు. మలేషియన్లను 21-12, 21-19 తేడాతో ఓడించి ప్రపంచ ఛాంపియన్‌షిప్ సెమీఫైనల్స్‌లోకి ప్రవేశించిన తర్వాత, చియాసోహ్‌పై భారత జట్టుకు ఇది ఒక నెల వ్యవధిలో రెండో విజయం. భారత జట్టు తమ రెండవ కాంస్య పతకంతో వరల్డ్స్‌లో తమ ప్రచారాన్ని ముగించింది.

### గోల్డ్‌కార్డు వీసాల జారీకి

# ట్రంప్ ఉత్తర్వులు

## పదిలక్షల డాలర్లు చెల్లిస్తే వీసా మంజూరు




**న్యూయార్క్, సెప్టెంబరు 20:** గోల్డ్ కార్డు వీసాలకు చెందిన ఎగ్జిక్యూటివ్ ఆదేశాలపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సంకతం చేశారు. సంపన్న విదేశీయులు అమెరికాలోకి ప్రవేశించేందుకు గోల్డ్ కార్డు స్కీమ్ బాగా పనిచేసే అవకాశాలు ఉన్నాయి. ఇదొకరకంగా అమెరికాకు కలిసి రానున్నది. గోల్డ్ కార్డు ప్రోగ్రామ్ కింద అమెరికా వీసా కోరుకునే వ్యక్తి సుమారు పది లక్షల డాలర్లు చెల్లించాల్సి ఉంటుంది, లేదా ఏదైనా సంస్థ నుంచి రావానుకుంటే 20 లక్షల డాలర్లు రుసుం చెల్లించాల్సి ఉంటుంది. గోల్డ్ కార్డు కోసం డబ్బులు చెల్లిస్తే, ఆ కస్టమర్ల వీసా వేగంగా యాక్సిస్‌కు వస్తుంది. దేశంలో గ్రీన్‌కార్డు పొందేందుకు కూడా మార్గం సుగమం అవుతుంది. గోల్డ్ కార్డు అద్భుతమైందని ట్రంప్ అన్నారు. గిఫ్ట్ డబ్బును తీసుకుని, పన్నులను తగ్గించనున్నట్లు చెప్పారు. దీంతో రుణభారం కూడా తగ్గుతుందన్నారు. గోల్డ్ కార్డు ద్వారా వందల బిలియన్ల డాలర్ల సొమ్ము వస్తుందని, దీని వల్ల కొన్ని కంపెనీలు తమ ఉద్యోగులను సురక్షితంగా ఉంచుకుంటుందన్నారు. ఈ కార్డు కింద దరఖాస్తు చేయాలనుకునే అభ్యర్థి నాన్‌రిఫండబుల్ ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. దరఖాస్తుదారుడి ప్రాసెసింగ్ ఫీజు అందిన తర్వాత వీసా జారి గురించి పనులు ప్రారంభిస్తారు. వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకున్న తర్వాత ఒకవేళ ఆ అభ్యర్థికి అప్రూవ్ అయితే, ఆ వ్యక్తి పది లక్షల డాలర్లు గిఫ్ట్ ఇవ్వాల్సి ఉంటుంది. గోల్డ్ కార్డు కోసం వచ్చే నిధులన్నీ ట్రెజరీలో జమా చేయాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. ఆ డబ్బును అమెరికా వాణిజ్య పరిశ్రమ అభివృద్ధికి వినియోగించనున్నారు. అమెరికా సమాజానికి ఉపయోగపడే హై వాల్యూ కస్టమర్స్‌కు గోల్డ్ కార్డు అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నది. రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టగానే, గోల్డ్ కార్డుల గురించి ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. సంపన్న ఇన్వెస్టర్లు, వ్యాపారవేత్తలను ఆకర్షించేందుకు ఈ స్కీమ్‌ను రూపొందించినట్లు వైట్‌హౌజ్ తెలిపింది. గోల్డ్ కార్డులతో వచ్చే ఆదాయంతో ఇమ్మిగ్రెంట్లకు అవసరమైనఏర్పాట్లు చేయనున్నారు.

### ట్రంప్ వీసా రుసుం పెంపుతో

# ఉద్యోగులంతా వెనక్కి!

## దిగ్గజ కంపెనీల నుంచి మెయిల్స్ జారీ




**న్యూయార్క్, సెప్టెంబరు 20:** హెచ్1బీ వీసా విషయంలో ట్రంప్ తాజా నిర్ణయంతో టెక్ కంపెనీలు అప్రమత్తమయ్యాయి. మైక్రోసాఫ్ట్ , మెటా వంటి ప్రధాన ఐటీ సంస్థలు తమ ఉద్యోగులకు కీలక అడ్వైజరీ జారీ చేశాయి. హెచ్1బి వీసాదారులందరూ కనీసం 14 రోజుల పాటూ అమెరికాను విడిచి వెళ్లొద్దని సూచించాయి. ప్రస్తుతం అమెరికా వెలుపల ఉన్న ఉద్యోగులు 24 గంటల్లోపు తిరిగి యూఎస్‌కు రావాలని ఆదేశించాయి. అమెరికాలో తమ భవిష్యత్తు కోసం విదేశీ ఉద్యోగులు ఈ ఆదేశాలను పాటించాలని కోరాయి. ఈ మేరకు ఉద్యోగులకు ఆయా సంస్థలు అంతర్గత మెయిల్స్ పంపినట్లు తెలిసింది. హెచ్1బీ, హెచ్4 వీసాదారులు 24 గంటల్లోపు అంటే ఈనెల 21 లోపు ఆలస్యం చేయకుండా అమెరికాకు తిరిగి వచ్చేయాలని మెటా, మైక్రోసాఫ్ట్ సంస్థలు ఆదేశించాయి. అమెరికాలో ఉద్యోగం చేయాలనుకునే వారికి డొనాల్డ్ ట్రంప్ భారీ షాక్ ఇచ్చిన విషయం తెలిసిందే. విదేశీ నిపుణుల నియామకానికి జారీ చేసే హెచ్1బీ వీసా దరఖాస్తులపై వార్షిక రుసుంను లక్ష డాలర్లకు పెంచుతూ కార్యనిర్వాహక ఉత్తర్వులపై సంతకం చేశారు. ఈ నిర్ణయంతో అమెరికా వేదికగా పనిచేస్తున్న కంపెనీలు విదేశీ నిపుణులను నియమించుకునేందుకు జారీ చేసే ఒక్కొక్క వీసాపై ఇకపై ఏడాదికి లక్ష డాలర్లు చెల్లించాల్సి ఉంటుంది. చెల్లింపులకు కంపెనీలు సిద్ధంగా లేనట్లయితే వర్క్ వీసాపై వెళ్లేవారు ఇంటి ముఖం పట్టాల్సిందే. దీని ప్రభావం భారతీయ వృత్తి నిపుణులు, నైపుణ్యం కలిగిన చైనా కార్మికులపై ఆధారపడే టెక్ రంగంపై అధికంగా ఉండనుంది. అగ్రరాజ్యంలో మాస్టర్స్ ప్రోగ్రామ్ చేయాలనుకునే భారతీయుల ఆశలు ఆవిరయ్యే ప్రమాదం ఉన్నది. అమెరికాలో కార్యకలాపాలు సాగిస్తున్న పలు టెక్ కంపెనీలకు ట్రంప్ నిర్ణయం పెద్ద దెబ్బే అని చెప్పాలి. ఎందుకంటే భారత్‌కు చెందిన పలు దిగ్గజ సంస్థలు ఎక్కువగా హెచ్1బీ వీసాలతోనే అమెరికాలో తమ వ్యాపార కార్యకలాపాలు సాగిస్తున్నాయి. ఈ వీసాలతోనే భారతీయుల్ని నియమించుకుంటున్నాయి. ఇందులో అమెజాన్ సంస్థ టాప్‌లో ఉంది. ఆ తర్వాత టాటా కన్సల్టెన్సీ రెండోస్థానంలో నిలిచింది. యూఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ డేటా ప్రకారం2024-25 ఆర్థిక సంవత్సరం జూన్ నాటికి అమెజాన్ దాదాపు 10,044 హెచ్1బీ వీసాలను ఉపయోగించింది. ఆ తర్వాత టీసీఎస్ 5,505, మైక్రోసాఫ్ట్ (5,189), మెటా (5,123), యాపిల్ (4,202), గూగుల్ (4,181), డెలాయిట్ (2,353), ఇన్ఫోసిస్ (2,004), విప్రో (1,523), టెక్ మహీంద్రా అమెరికాస్ (951), ఒరాకిల్ (2,092), అమెజాన్ వెబ్ సర్వీసెస్ (2,347), కాగ్నిజెంట్ టెక్నాలజీ సొల్యూషన్స్ (2,493), వాల్‌మార్ట్ అసోసియేట్స్ (2,390) హెచ్1బీ వీసాలను దక్కించుకున్నాయి. ఇవే కాకుండా అమెరికాకు చెందిన పలు కంపెనీలు కూడా హెచ్1బీ వీసాలతో ఎక్కువమంది భారతీయులను నియమించుకుంటున్నాయి. ఇపుడు ఈ కంపెనీలపైనా ఈ ప్రభావం ఎక్కువ ఉంటుందని అంచనావేస్తున్నాయి.

### వాణిజ్యం




### బ్రేక్ తీసుకున్న మహిళలకు

# 'రీస్టార్ట్ విత్ ఇన్ఫోసిస్'

## రెండో ఐటి సేవల సంస్థ బంపర్ ఆఫర్

**బెంగళూరు, సెప్టెంబరు 20:** దిగ్గజ ఐటీ సంస్థ ఇన్ఫోసిస్ మహిళా టెక్కీలకు బంపర్ ఆఫర్‌ప్రకటించింది. కుటుంబం, ఇతర బాధ్యతల కోసం కెరీర్‌కు బ్రేక్ ఇచ్చి మళ్లీ ఉద్యోగంలో చేరాలనుకునే వారికి ఆఫర్ ఇస్తోంది. ' రీస్టార్ట్ విత్ ఇన్ఫోసిస్' అనే కొత్త నియామక ప్రక్రియ ప్రారంభించింది. ఇక్కడ కనీసం 6 నెలలు ఉద్యోగ జీవితానికి బ్రేక్ తీసుకున్న మహిళలను తమ కంపెనీలోకి తీసుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రోగ్రామ్ గురించి ఇన్ఫీ ఉద్యోగులకు మెయిల్ చేసింది. అలాంటి మహిళా ఉద్యోగుల్ని రిఫర్ చేస్తేవారికి రివార్డులు అందిస్తామని ప్రకటించింది. రివార్డు గరిష్టంగా రూ. 50 వేల వరకు ఉంటుంది. ఇది ఉద్యోగుల్లో సరికొత్త జోష్ నింపింది. జేఎల్3 కి రిఫర్ చేస్తే రూ. 10 వేలు ప్రోత్సాహకం ఉంటుంది. జేఎల్4 కు రూ. 25 వేలు, జేఎల్5కి రూ. 35 వేలు, జేఎల్6 కు రూ. 50 వేల చొప్పున ప్రోత్సాహకాలు అందించనుంది. అర్హతల విషయానికి వస్తే.. ముందుగా కనీసం 2 సంవత్సరాలు పని చేసి ఉండాలి. వరుసగా 6 నెలల పాటు ఉద్యోగం నుంచి బ్రేక్ తీస్కొని ఉండాలి. టెక్ లీడ్, డెవలపర్, మేనేజర్ స్థాయిల్లో .నెట్, జావా, ఒరాకిల్, పైథాన్, సేల్స్‌ఫోర్స్ ఇలాంటి టెక్నాలజీలకు సంబంధించిన ఉద్యోగాల్ని భర్తీ చేయాలని చూస్తోంది. ఇన్ఫోసిస్ తన ఇఎస్‌జి(ఎన్విరాన్‌మెంటల్, సోషల్ అండ్ గైడెన్స్) విజన్ 2030లో భాగంగా ఉద్యోగుల్లో మహిళల ప్రాతినిథ్యాన్ని పెంచాలని, 45 శాతానికి చేర్చాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం ఇన్ఫీ ఉద్యోగుల్లో మహిళల వాటా 39 శాతంగా ఉంది. ఇక్కడ కేవలం ఉద్యోగం ఇవ్వడం మాత్రమే కాదు బ్రేక్ తర్వాత తిరిగి వస్తున్న మహిళలకు నైపుణ్యాభివృద్ధి, మెంటార్‌షిప్ ట్రైనింగ్ కూడా ఇవ్వనుంది. గత ఆర్థిక సంవత్సరంలో దాదాపు 900 మంది మహిళల్ని తిరిగి ఉద్యోగాల్లో చేర్చుకుంది.



### భారత్ రుణ రేటింగ్‌ను 'ట్రిపుల్ బి ప్లస్'కు పెంచిన జపాన్ రేటింగ్ సంస్థ!

**న్యూఢిల్లీ,** సెప్టెంబరు 20: భారత దీర్ఘకాలిక సావరిన్ రుణ రేటింగ్‌ను జపాన్ రేటింగ్ సంస్థ అప్‌గ్రేడ్‌చేసింది. ట్రిపుల్ బి నుంచి తాజాగా ట్రిపుల్‌బి ప్లస్‌కు పెంచుతున్నట్లు జపాన్‌కు చెందిన రేటింగ్ ఇన్వెస్ట్‌మెంట్ ఇన్‌ఫర్మేషన్ (జెఆర్‌అండ్‌ఐఐ)వెల్లడించింది. దేశ ఆర్థికవ్యవస్థ భవిష్యత్ అంచనాను స్థిరంగా కొనసాగించింది. ఈ ఏడాదిలో భార త్ రేటింగ్‌ను పెంచిన మూడో రుణరేటింగ్ సంస్థగా జపాన్‌సంస్థ నిలిచింది. 2025 మే నెలలో మన రేటింగ్‌ను ట్రిపుల్‌బి మైనస్ నుంచి ట్రిపుల్‌బిగా అతిపెద్ద క్రెడిట్‌రేటింగ్ ఏజెన్సీ మార్నింగ్‌స్టార్ డిబిఆర్ మార్చింది. అమెరికాకు చెందిన ఎస్‌అండ్‌పి గత ఆగస్టులో భారత్‌రేటింగ్‌ను బిబిబిమైనస్‌నుం చి ట్రిపుల్‌బికి మార్చింది. అత్యంతశరవేగంగా అభివృద్ధిచెందుతున్న పెద్ద ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటి అని రేటింగ్ పెంపులో బౌగో ళిక సానుకూలతలు, బలమైన దేశీయ గిరా కీ, అనుకూల ప్రభుత్వ విధానాలు వంటివి కలిసి వస్తున్నట్లు జపాన్‌సంస్థ వెల్లడిం చింది. పన్నురాబడుల్లో పెరుగుదల, రాయి తీల హేతుబద్ధీకరణ, జీఎస్టీ హేతుబద్ధీకరణ, నిర్వహణ సామర్థ్యం ఉన్న స్థాయిలో రుణాలు వంటివి రేటింగ్‌కు మూలం అని పేర్కొంది. ప్రభుత్వ ద్రవ్య స్థిరీకరణ పురోగతి అత్యంత మెరుగ్గా ఉందని ఆర్ఐ రేటింగ్ సంస్థ భారత్ ఆర్థిక వ్యవస్థనుప్రశంసించింది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.